RNI Reg-No. 69176/96

# నేటి మనదేశం

తెలుగు దినపత్రిక

Published from Hyderabad and Medchal Malkajgiri

CIRCULATED THROUGHOUT TELANGANA STATE

సంపుటి: 31 సంచిక : 216 హైదరాబాద్ సంపాదకులు : కె.ఎస్. రంగశాయి మంగళవారం 10-03-2026 పేజీలు : 12 వెల : 1-00

## కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకుపోవాలి

హైదరాబాద్ : ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ గెలిచిన తీరును ఆదర్శంగా తీసుకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామ్ చందర్ రావు అన్నారు. కష్ట పడి పని చేస్తే తెలంగాణలో అధికారంలోకి వస్తాం. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు తెలిసినా కార్యకర్తలు ప్రజలకు చెప్పడం లేదని అన్నారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన ప్రశిక్షణ సమావేశంలో అయన పార్టీ నాయకులకు దిశా నిర్దేశం చేసారు. రామచంద్రరావు మాట్లాడుతూ కొంత మంది కార్యకర్తలకు అసలు కేంద్ర పథకాలు తెలియవు. గతంలో కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఎక్కడా బీజేపీ అధికారంలో లేదు. బీజేపీ కార్యకర్తలు చేసిన త్యాగ ఫలితమే కేంద్ర, రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది. సిక్కిం, మణిపూర్ తో ఏడు ఈశాన్య రాష్ట్రాల్లో ఏబీవీపీ విద్యార్థులను కిడ్నాప్ చేసి చంపేసేవారు. ఇప్పుడు ఆ ఏడూ రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలో ఉంది. బుద్ధిష్ట్, కమ్యునిస్ట్, క్రిస్టియన్ రాష్ట్రాల్లో ఈరోజు బీజేపీ అధికారంలో ఉంది. ఏడు రాష్ట్రాలను ఆదర్శంగా తీసుకోవాలి.

# స్పీకర్ ఓం బిర్లాపై అవిశ్వాసం

న్యూఢిల్లీ, మార్చి 9 : దేశంలో ఎండలు ముదురుతున్నట్లే.. పార్లమెంట్ రెండో విడత బడ్జెట్ సమావేశాలు అధికార విపక్షాల మధ్య రాజకీయ వేడిని మరింత పెంచనున్నాయి. ఏప్రిల్ 2 వరకు జరిగే పార్లమెంట్ సమావేశాల్లో స్పీకర్ ఓం బిర్లా పై అవిశ్వాస తీర్మానం,బడ్జెట్ చర్చలు, డిమాండ్స్ ఫర్ గ్రాంట్స్, ఫైనాన్స్ బిల్లు సహా ఇతర బిల్లులపై చర్చలు జరగనున్నాయి. మొదటి విడతలో ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం, 2026-27 వార్షిక బడ్జెట్ ప్రవేశ పెట్టడం,రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ, బడ్జెట్ ఆమోదం జరిగింది. తొలిసారి లోక్ సభలో రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మా.. ప్రధాని ప్రసంగం లేకుండానే ఆమోదం పొందింది. భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం,మాజీ ఆర్మీ చీఫ్ నారావణే ఫోర్ స్టార్స్ ఆఫ్ డెస్టినీ పుస్తక వివాదం, ప్రతిపక్ష నేతను మాట్లాడనీయకుండా స్పీకర్ అడ్డుకోవడం,లోక్ సభ నుంచి 8 మంది ఎంపీల సస్పెన్షన్, ప్రధాని మోదీ పై విపక్ష మహిళా ఎంపీల దాడి ఆరోపణలు, స్పీకర్ పై విపక్ష ఎంపీల అవిశ్వాస తీర్మానం తో తొలి విడత బడ్జెట్ సమావేశాలు ముగిశాయి. విపక్ష సభ్యులు ఇచ్చిన నోటీసు ప్రకారం.. కాంగ్రెస్ ఎంపీలు ముహమ్మద్ జావేద్, కె.సురేశ్, మల్లు రవి ముగ్గురు ఈ అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టనున్నారు. స్పీకర్ ఓం బిర్లా పక్షపాత ధోరణి చూపుతున్నారని, నిష్పక్షపాతంగా వ్యవహరించడం లేదని విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర విపక్ష నాయకులకు మాట్లాడే అవకాశం ఇవ్వడం లేదనీ, మహిళా విపక్ష ఎంపీలపై అనుచిత ఆరోపణలు చేశారనీ ప్రజా సమస్యలు లేవనెత్తినందుకు 8 మంది విపక్ష ఎంపీలను పూర్తి సమావేశానికి సస్పెండ్ చేశారనీ విపక్షాలు



ఆరోపిస్తున్నాయి. అయితే అధికార పార్టీ బీజేపీ,ఎన్‌డీఏ సభ్యులు మాజీ ప్రధాన మంత్రులపై అనుచిత వ్యాఖ్యలు చేసినా ఎలాంటి చర్య తీసుకోలేదని వివాదాస్పద విషయాల్లో బహిరంగంగా అధికార పార్టీకి మద్దతిచ్చారని విపక్షాలు మండిపడుతున్నాయి. స్పీకర్ రాజ్యాంగబద్ధంగా వ్యవహరించడం లేదని 118 మంది విపక్ష ఎంపీలు లోక్ సభ సెక్రటరీ జనరల్‌కి ఫిబ్రవరి 10 తేదీన అవిశ్వాస తీర్మానం ఇచ్చారు. తీర్మానంలో స్పీకర్ ఇకపై సభలో అన్ని పార్టీల నమ్మకాన్ని కోల్పోయారనీ స్పీకర్ పక్షపాత వైఖరి సభ్యుల హక్కులను దెబ్బతీస్తోందనీ సభ సాఫీగా నడవకుండా చేస్తోందనీ ఆరోపించారు..రాజ్యాంగం ఆర్టికల్ 94 సి ప్రకారం.. తీర్మానం ప్రవేశపెట్టడానికి కనీసం 50 మంది సభ్యులు నిలబడి మద్దతు తెలపాలి. దీనికి అనుగుణంగా అవిశ్వాస తీర్మానంపై చర్చ, ఓటింగ్ జరుగుతుంది. స్పీకర్ చర్చలో పాల్గొని ఓటు వేయవచ్చు కానీ అధ్యక్షత వహించలేరు. ఆయన అధికార పార్టీ సభ్యుల మధ్య కూర్చోవచ్చు. కానీ ఓం బిర్లా ఈ అవిశ్వాస తీర్మాన ప్రక్రియకు దూరంగా ఉంటున్నట్లు ప్రకటించారు.

# రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నిక






హైదరాబాద్, మార్చి 09: తెలంగాణ నుంచి నామినేషన్ దాఖలు చేసిన ఇద్దరు అభ్యర్థులు రాజ్యసభకు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీ తరపున వేం నరేంద్ర రెడ్డి, అభిషేక్ మను సింఘ్వీలు రాజ్యసభకు ఎన్నికైనట్టు ఆయన వివరించారు. అందుకు సంబంధించిన పత్రాలను కాసేపట్లో వీరికి అందజేయనున్నట్లు తెలిపారు. ఇప్పటికే ఈ పత్రాలను అందుకోవడానికి అభిషేక్ మను సింఘ్వీ తరఫున అడ్వకేట్ సుందర్ చౌహాన్ తెలంగాణ అసెంబ్లీలోని ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయానికి చేరుకున్నారు. అలాగే మరికాసేపట్లో వేం నరేందర్ రెడ్డి అసెంబ్లీ కార్యాలయానికి రానున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొననున్నారు. రాజ్యసభలో పలువురి సభ్యుల పదవి కాలం ఏప్రిల్‌లో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. గురువారంతో నామినేషన్ల ప్రక్రియ ముగిసిన సంగతి తెలిసిందే. కాంగ్రెస్ తరఫున తెలంగాణ నుంచి అభిషేక్ మను సింఘ్వీ, వేం నరేందర్ రెడ్డి నామినేషన్లు దాఖలు చేశారు. తెలంగాణ అసెంబ్లీలో ఏర్పాటు చేసిన రాజ్యసభ ఎన్నికల కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి ఉపేందర్ రెడ్డికి వీరు తమ నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్‌తోపాటు పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ఇక.. సాయి అనే వ్యక్తి సైతం ఈ రాజ్యసభ ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ వేశారు. అతడి అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదిస్తూ 10 మంది ఎమ్మెల్యేల సంతకాలు లేకపోవడంతో.. శుక్రవారం ఆ నామినేషన్‌ను తిరస్కరించారు. అలాగే ఇతరులు ఎవ్వరూ నామినేషన్లు దాఖలు చేయలేదు. దీంతో కాంగ్రెస్ నుంచి నామినేషన్లు దాఖలు చేసిన అభిషేక్, వేం నరేందర్ రెడ్డి ఎన్నిక ఏకగ్రీవమైంది.

# క్రూడ్ ఆయిల్ పరిస్థితిపై భారత ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది

న్యూఢిల్లీ, మార్చి 9: పశ్చిమాసియా దేశాల్లో పరిస్థితులపై కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్ సోమవారం రాజ్యసభలో కీలక ప్రకటన చేశారు. పశ్చిమాసియా దేశాల్లో పరిస్థితులను భారత ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తోందని అన్నారు. గల్ఫ్ దేశాల్లోని భారతీయుల భద్రతకు కేంద్రం కట్టుబడి ఉందని తెల్పి చెప్పారు. ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోదీ పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. పశ్చిమాసియా దేశాల్లో ఉన్న భారతీయులను భారత ప్రభుత్వం ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తోంది. గల్ఫ్ దేశాలు భారత్‌కి ముఖ్యమైన వాణిజ్య భాగస్వాములుగా ఉన్నాయి'. 'గల్ఫ్ దేశాల్లో ఉన్న భారత రాయబార కార్యాలయాలు భారతీయుల కోసం ఎప్పటికప్పుడు అడ్వైజరీలు జారీ చేస్తున్నాయి. క్రూడ్ ఆయిల్ పరిస్థితిపై భారత ప్రభుత్వం అప్రమత్తంగా ఉంది. భారతీయుల కోసం హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేశాం. టెహ్రాన్‌లో ఉన్న భారత రాయబార కార్యాలయం పూర్తి స్థాయిలో పనిచేస్తుంది. గల్ఫ్ దేశాల ప్రభుత్వాలతో భారత ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. భారత విమానయాన సంస్థలు భారత ప్రజలను వెనక్కి తీసుకువస్తున్నాయి. భారత్ రావాలనుకునేవారికి విమాన సర్వీసులు అందుబాటులో ఉన్నాయి. దోహా, జోర్డాన్‌లో ఉన్నవారికి సాయం అందజేస్తున్నాం ఇరాన్‌లో పరిస్థితులపై ఇరాన్ విదేశాంగ శాఖ మంత్రితో మాట్లాడాను' అని అన్నారు. క్రూడ్ ఆయిల్ విషయంలో జరుగుతున్న ప్రచారానికి కేంద్ర మంత్రి జై శంకర్ చెక్ పెట్టారు. క్రూడ్ ఆయిల్ కోసం దేశ, ప్రజల ప్రయోజనాలను తాకట్టు పెట్టబోమని స్పష్టం చేశారు. 'భారతీయుల ప్రయోజనాలకే అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. దేశ ప్రయోజనాలే ఎల్లప్పుడూ సర్వోన్నతంగా ఉంటాయి' అని అన్నారు. దేశంలోని చమురు నిల్వలపై ఆయన ధీమా వ్యక్తం చేశారు. గతంలో జై శంకర్ మాట్లాడుతూ.. విశాఖపట్నం, మంగళూరు, పదూర్ మొదలైన వ్యూహాత్మక కేంద్రాలతో పాటు పైప్‌లైన్లు, ట్యాంకులు, సముద్ర నౌకల్లో దాదాపు 4 వేల కోట్ల లీటర్ల చమురు నిల్వలున్నాయని వెల్లడించారు.



# హై టెన్షన్.. కవిత అరెస్ట్..




ఖమ్మం జిల్లా, మార్చి 9 : ఖమ్మం జిల్లాలోని జడ్పీ సెంటర్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. వెలుగుమట్ల భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి ఆందోళనకు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత దిగారు. ఈ క్రమంలో పోలీసులు ఆమెను అదుపులోకి తీసుకున్నారు. కవితతో పాటు బీసీ, ఎస్సీ, ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్, పలువురు ఆందోళనకారులను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. ఖమ్మం నగరంలో వెలుగుమట్ల ప్రాంతానికి చెందిన భూదాన్ యజ్ఞ బోర్డు భూముల నిర్వాసితులతో కలిసి కవిత ఈరోజు(సోమవారం) ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ అంబేద్కర్ సెంటర్ వరకు కొనసాగింది. అక్కడికి చేరుకున్న అనంతరం కవిత అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పించారు. ఈ ర్యాలీ అనంతరం నిర్వాసితులు ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద ఆందోళనకు దిగారు. తమ సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ వారు నిరసన వ్యక్తం చేశారు. ఆందోళనలో భాగంగా కొంతమంది నిర్వాసితులు రాస్తారోకో నిర్వహించి వాహనాలను అడ్డుకున్నారు. దీంతో జడ్పీ సెంటర్ పరిసరాల్లో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు భారీగా మోహరించారు. ఉద్రిక్త పరిస్థితులు తలెత్తడంతో పోలీసులు ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్నారు. తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ చైర్మన్ విశారదన్‌తో పాటు పలువురు నిర్వాసితులను పోలీసులు అరెస్ట్ చేశారు. అనంతరం కవితను నేలకొండపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

# 'యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ'ని సిద్ధం చేయాలి




హైదరాబాద్, మార్చి 09: ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు చేయూతను ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచనలు చేశారు. ఈ మేరకు క్రీడాశాఖపై సమీక్ష నిర్వహించారు.అంతర్జాతీయ ప్రమాణాలతో యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీలో సౌకర్యాలు కల్పన, అన్ని రకాల క్రీడలకు మైదానాల ఏర్పాటుపై చర్చించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు వీలుగా రాష్ట్రంలో అన్ని సౌకర్యాలతో పాటు స్పోర్ట్స్ యూనివర్సిటీ నిర్మాణాలు ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. క్రీడాశాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులకు చేయూతను ఇవ్వాలని అధికారులకు సూచనలు చేశారు. గచ్చిబౌలి ఔట్ డోర్ స్టేడియంను పునరుద్ధరించడంతోపాటు, స్టేడియం ఆవరణలో ఇండోర్ స్టేడియం, యూనివర్సిటీ కాంప్లెక్స్, హాస్టల్ భవనాలు, అన్ని రకాల క్రీడా మైదానాలు, శిక్షణకు అవసరమైన ఇతర సౌకర్యాలు ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి పలు సూచనలు చేశారు. ఈ మేరకు నిర్మాణాలకు సంబంధించి పలు డిజైన్లను అధికారులతో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించారు. డిజైన్లకు సంబంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. అంతేకాక ఒలంపిక్స్, కామన్ వెల్త్ క్రీడలకు తెలంగాణ ఆతిథ్యం ఇచ్చేలా, ఒలంపిక్స్ లో తెలంగాణ క్రీడాకారుల సత్తా చాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచనలు చేశారు. మరిన్ని కనుగొనండి సైన్స్ డ టెక్నాలజీ సేవలు ఎన్నారై సేవలు వాతావరణ సమాచార సేవలు టీవీ గిజ్‌బాట్ సేవలు అలాగే నగరంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియం, ఎల్బీ స్టేడియం, సరూర్ నగర్ స్టేడియంలను భవిష్యత్ అవసరాలు, శిక్షణ, పోటీలకు అనుగుణంగా ఆధునీకరించాలని అధికారులను సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఈ సమీక్ష సమావేశానికి మంత్రులు వాకిటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, క్రీడా చైర్మన్ శివసేనా రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు తదితర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# చమురు ధరలు భరించాల్సిందే-తేల్చేసిన ట్రంప్..!



ఇరాన్ పై ఏకపక్షంగా యుద్ధం ప్రకటించి తాము ఇబ్బందుల్లో పడింది కాక ప్రపంచదేశాల్ని సైతం ఇబ్బందుల్లోకి నెడుతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇప్పుడు ఈ వార్ కారణంగా ఎదురవుతున్న పరిణామాల్ని భరించాల్సిందేనని సంకేతాలు ఇస్తున్నారు. ముఖ్యంగా ఇరాన్ వార్ కారణంగా చమురు ధరల మంట తప్పదన్న సంకేతాల నేపథ్యంలో ట్రంప్ తాజా వ్యాఖ్యలు ప్రపంచ దేశాల్ని తీవ్ర ఆందోళనలోకి నెట్టేలా ఉన్నాయి. ఇరాన్ వార్ నేపథ్యంలో మధ్య ప్రాచ్యంలో చమురు సరఫరా అంతరాయాలు పెరగవచ్చనే ఆందోళనతో పలు దేశాల్లో ఆయిల్ ధరలు పెరుగుతున్నాయి. అంతర్జాతీయంగా నాలుగేళ్లలో గరిష్ఠంగా ముడి చమురు ధర బ్యారెల్ కు 100 డాలర్లకు చేరుకుంది. దీనిపై స్పందించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్.. ఈ పెరుగుదలను ఇరాన్ అణు ముప్పును తొలగించడానికి చెల్లించాల్సిన చిన్న ధర అని వ్యాఖ్యానించారు. అలాగే చమురు ధరల పెరుగుదల తాత్కాలికమేనని చెప్పుకొచ్చారు. ఇరాన్ అణు ముప్పు నాశనం ముగిసినప్పుడు వేగంగా తగ్గే స్వల్పకాలిక చమురు ధరలు, అమెరికా, ప్రపంచం, భద్రత, శాంతికి చెల్లించాల్సిన చాలా చిన్న ధర అని తన ట్రూత్ సోషల్ మీడియాలో ట్రంప్ చెప్పుకొచ్చారు. మూర్ఖులు మాత్రమే భిన్నంగా ఆలోచిస్తారంటూ మరో కొత్త వాదన కూడా తెరపైకి తెచ్చారు. దీంతో చమురు ధరల పెరుగుదల భయమని, దీనిపై మాట్లాడే వాళ్లంతా మూర్ఖులే అనేలా ట్రంప్ వ్యాఖ్యలు ఉన్నాయన్న చర్చ జరుగుతోంది. వాస్తవానికి ఫిబ్రవరి 28న ఇరాన్ యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి హార్ముజ్ జలసంధిలో సముద్ర రవాణా దాదాపు ఆగిపోయింది. దీని ద్వారానే ప్రపంచ ముడి చమురు, గ్యాస్‌లో 20 శాతం ప్రయాణిస్తుంది. అలాగే గల్ఫ్ చుట్టూ ఉన్న చమురు , గ్యాస్ ఉత్పత్తిదారులు ఉత్పత్తిని తగ్గించడం ప్రారంభించారు. టెహ్రాన్‌లోని ఇంధన డిపోలపై ఇజ్రాయెల్ దాడులు పొరుగు దేశాల మౌలిక సదుపాయాలపై ప్రతీకార దాడుల భయాలను పెంచాయి.

# కాంట్రాక్టర్లకు దూరం: వేం నరేందర్ రెడ్డి



హైదరాబాద్, మార్చి 09: తాను కాంట్రాక్టర్లకు దూరమని రాజ్యసభకు కొత్తగా ఎన్నికైన వేం నరేందర్ రెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం తెలంగాణ అసెంబ్లీ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి నుంచి వేం నరేందర్ రెడ్డి రాజ్యసభకు ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రాన్ని అందుకున్నారు. అనంతరం అసెంబ్లీలోని మీడియా పాయింట్ వద్ద వేం నరేందర్ రెడ్డి మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పార్టీ ఇంట్రెస్ట్ తన ఇంట్రెస్ట్ అని తెలిపారు. తెలంగాణ రాష్ట్రానికి తన వంతుగా చేయగలిగింది చేస్తానని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌తో తనకు స్నేహం ఉందని చెప్పారు. అయితే సోషల్ మీడియాలో ఏం జరుగుతుందో తనకు తెలియదన్నారు. తనకు కొత్త విషయాలు నేర్చుకోవడమంటే ఇష్టమని పేర్కొన్నారు. ఇన్ని రోజులు తన పని.. పద్ధతి ఒకలా ఉండేదని.. ఇకపై మరోలా ఉంటుందన్నారు. రాజ్యసభకు అవకాశం కల్పించిన పెద్దలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. రాజ్యసభకు ఎన్నికైనట్లుగా తాను ధృవీకరణ పత్రాన్ని తీసుకున్నానని చెప్పారు. 2004 నుంచి 2009 వరకు తాను ఎమ్మెల్యేగా పనిచేశానని గుర్తు చేసుకున్నారు. ఇప్పటి నుంచి పార్లమెంట్ వేదికగా పని చేయబోతున్నానని తెలిపారు.

నేటి మనదేశమ్
తెలుగు దినపత్రిక
మంగళవారం, మార్చి 10, 2026

# ఉచితాల వరదలో విజయ్...

తమిళనాడు రాజకీయాల్లో దళపతి విజయ్ తన తమిళగ వెట్రి కళగం పార్టీ ద్వారా ప్రకటిస్తున్న ఉచితాల వరద ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా పెను చర్చకు దారితీస్తోంది. ముఖ్యంగా ముఖ్యమంత్రి స్టాలిన్ అమలు చేస్తున్న పథకాలకు రెట్టింపు ప్రయోజనాలు కల్పిస్తామన్న ఆయన హామీలు అటు ఆకర్షణీయంగా కనిపిస్తున్నా, ఇటు విమర్శలకు పదును పెడుతున్నాయి. విజయ్ అనుసరిస్తున్న ఈ వ్యూహం రెండు వైపులా పదునున్న కత్తి లాంటిది. ఒకవైపు ప్రజలను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నా, మరోవైపు ఆయన రాజకీయ పరిణతిని ఇది ప్రశ్నార్థకం చేస్తోంది.కనీసం వార్డు మెంబర్‌గా కూడా అనుభవం లేని విజయ్, నేరుగా ముఖ్యమంత్రి పీఠంపై కన్నేసి ఇలాంటి భారీ హామీలు ఇవ్వడంపై మేధావి వర్గాల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. పరిపాలనా అనుభవం సున్నా అయిన వ్యక్తి, రాష్ట్ర ఖజానాపై పడే వేల కోట్ల భారాన్ని ఎలా మేనేజ్ చేస్తారనేది ప్రధాన ప్రశ్న. స్టాలిన్ ప్రభుత్వం ఇప్పటికే అప్పుల ఊబిలో ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దేందుకు కష్టపడుతుంటే, విజయ్ అంతకు రెట్టింపు ఇస్తాననడం అసాధ్యమైన హామీ గా ప్రజలు భావించే ప్రమాదం ఉంది. ఇది ఆయనను ఒక 'సీరియస్ పొలిటీషియన్ గా కాకుండా, కేవలం ఓట్ల కోసం ఆశ చూపే సినిమా గ్లామర్ నేతగా ముద్ర వేసే అవకాశం ఉంది.విజయ్ పార్టీపై యువతలో ఉన్న ప్రధాన ఆశ మార్పు . దశాబ్దాలుగా ద్రవిడ పార్టీల మధ్య నలిగిపోతున్న తమిళనాట ఒక కొత్త రాజకీయ సంస్కృతి వస్తుందని ఆశించిన వారికి, ఈ ఉచితాల ప్రకటనలు తీవ్ర నిరాశను కలిగిస్తున్నాయి. ఇతర రాజకీయ నాయకులలాగే విజయ్ కూడా ఉచితాలనే నమ్ముకోవడం వల్ల, ఆయన ప్రత్యేకత ఏముందనే ప్రశ్న తలెత్తుతోంది. మార్పు కోరుకునే ఓటర్లు కేవలం డబ్బు లేదా వస్తువుల కోసం ఓటు వేయరు. వారు వ్యవస్థాగత మార్పును కోరుకుంటారు. ఈ క్రమంలో విజయ్ తనకున్న యూత్ ఐకాన్ ఇమేజ్‌ను కోల్పోయి, పాతతరం రాజకీయాలనే పునరావృతం చేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.అధికారమే పరమావధిగా ఆయన దేనికైనా తెగిస్తున్నారనే సంకేతాలు వెళ్తున్నాయి. కేవలం గెలవడమే లక్ష్యంగా ఇలాంటి హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చాక నిధులు లేవు అనే సాకుతో చేతులెత్తేస్తారేమో అన్న భయం సామాన్యుల్లో కలగడం సహజం. డీఎంకే, ఏఐఏడీఎంకే వంటి బలమైన క్యాడర్ ఉన్న పార్టీలను ఢీకొట్టాలంటే ఈ మాత్రం షో ఉండాలని విజయ్ వర్గం వాదిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ప్రజలు ఆయన మాటల్లోని నిజాయితీని ఎంతవరకు నమ్ముతారన్నదే ఇక్కడ అసలు పాయింట్. తమిళ రాజకీయాల్లో ఉచితాలు అనేవి గెలుపు గుర్రాలుగా మారిన చరిత్ర ఉంది. అందుకే ఏ చిన్న అవకాశాన్ని వదిలిపెట్టకూడదనే పట్టుదలతో ఆయన పథకాల వరద పారిస్తున్నారు. అయితే, సినిమా స్క్రిప్ట్ లాగా హామీలు ఇవ్వడం సులభం కానీ, బడ్జెట్ అంకెలను సరితూచడం కష్టమనే నిజాన్ని ఆయన త్వరలోనే గ్రహించాల్సి ఉంటుంది.తమిళనాడు రాజకీయాల్లో అధికారంలో వాటా ఇస్తామంటూ సరికొత్త ప్రకటనతో సంచలనం సృష్టించిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) అధినేత విజయ్ ప్రస్తుతం క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొంటున్నారు. డీఎంకే వంటి బలమైన పార్టీని ఎదుర్కోవడానికి ఇతర పార్టీలతో కూటమి కట్టాలని ఆయన చేసిన ప్రయత్నాలు ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. తన మొదటి బహిరంగ సభలోనే మిత్రపక్షాలకు రెడ్ కార్పెట్ పరిచిన విజయ్ ఆఫర్‌పై తొలత కాంగ్రెస్, వీసీకే వంటి పార్టీలు ఆసక్తి చూపినప్పటికీ అవేవీ డీఎంకే కూటమిని వీడలేదు. ముఖ్యమంత్రి స్టాలిన్ వ్యూహాత్మకంగా వ్యవహరించి తన మిత్రపక్షాలకు సీట్ల సర్దుబాటులో కొంత వెసులుబాటు కల్పించి వారు బయటకు వెళ్లకుండా కట్టడి చేయడంలో విజయం సాధించారు. దీంతో ప్రస్తుతం విజయ్ రాజకీయ క్షేత్రంలో ఒంటరి పోరాటం చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది.రాష్ట్రంలోని ప్రధాన పార్టీలన్నీ డీఎంకే లేదా అన్నాడీఎంకే కూటముల్లో స్థిరపడటంతో టీవీకే భవిష్యత్తుపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కేవలం పన్రుట్టి రామచంద్రన్ వంటి కొద్దిమంది మద్దతు తప్ప విజయ్‌కు బలమైన రాజకీయ అండ లభించలేదు. యువత , తొలిసారి ఓటు వేసే వారిపైనే ఆయన కొండంత ఆశలు పెట్టుకున్నారు. మరోవైపు విజయ్ వ్యక్తిగత జీవితం చుట్టూ ముసురుతున్న వివాదాలు కూడా ఆయన రాజకీయ ప్రతిష్టను దెబ్బతీసేలా కనిపిస్తున్నాయి. ఆయన భార్య సంగీత విడాకుల పిటిషన్ దాఖలు చేయడం , అందులో పేర్కొన్న అంశాలను ప్రత్యర్థి పార్టీలు ఇప్పటికే అస్త్రాలుగా మలుచుకుంటున్నాయి. ఎన్నికల సమయంలో ఈ వ్యక్తిగత ఆరోపణలు ఓటర్లపై ఎలాంటి ప్రభావం చూపుతాయో అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది

# మహిళాశక్తితో అద్దె బస్సులు



కరీంనగర్ : రాష్ట్రంలోని కోటి మంది మహిళలను సంఘటిత శక్తిగా మార్చి వారందరిని కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించింది. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఈ పథకాన్ని ఏడాది క్రితం మార్చి 8న ప్రారంభించింది. మహిళా సంఘాల్లో సభ్యులుగా ఉండే వారికి ఆర్థిక తోడ్పాటునందిస్తూ ఉపాధికల్పన, బీమా లాంటి సౌకర్యాలను కల్పిస్తున్నది. ఈ మహిళా సంఘాల ద్వారా పలు స్వయం ఉపాధి కార్యక్రమాలను అమలు చేస్తున్న ప్రభుత్వం మరో అడుగు ముందుకేసి ఆర్టీసీకి అద్దె బస్సులు సమకూర్చే సంస్థలుగా వీటిని తీర్చిదిద్దాలని భావించింది. సెర్ప్, మహిళా సమాఖ్యల ఆర్థిక తోడ్పాటుతో మహిళా సంఘాలు బస్సులను కొనుగోలు చేసి వాటిని ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా నెలనెలా ఆదాయాన్ని పొందే విధంగా పథకాన్ని రూపొందించారు. ఆ ఆదాయంపై వచ్చే కొంత భాగాన్ని వడ్డీకి చెల్లించి మిగిలిన మొత్తాన్ని తిరిగి మహిళలకు ఫైనాన్స్ చేయడం ద్వారా వారందరిని ఆర్థికంగా మరింత ఎదిగేందుకు దోహదపడేందుకు దీనితో వీలుకలుగుతుంది. ఆర్టీసీ కరీంనగర్ రీజియన పరిధిలో 47 బస్సులను నడిపేందుకు మహిళా సంఘాలకు అవకాశం కల్పించారు. కరీంనగర్ జిల్లాలో కరీంనగర్-1 డిపో ద్వారా 3 బస్సులు, హుజూరాబాద్ డిపో ద్వారా 6, హుస్నాబాద్ డిపో ద్వారా 6 బస్సులను మొత్తం 15 బస్సులను మహిళా సంఘాలు కొనుగోలుచేసి ఆర్టీసీకి అద్దెకిచ్చేందుకు అవకాశం కల్పించారు. జిల్లాలోని చిగురుమామిడికి చెందిన ఉదయలక్ష్మి, చొప్పదండికి చెందిన నవభారతి, ఇల్లందకుంటకు చెందిన శ్రీసీతారామ, గంగాధరకు చెందిన ప్రగతి, గన్నేరువరం మండలానికి చెందిన శ్రీలక్ష్మినర్సింహస్వామి, హుజూరాబాద్‌కు చెందిన శ్రీసౌమ్య, జమ్మికుంటకు చెందిన అరుణోదయ, కరీంనగర్ రూరల్‌కు చెందిన నవభారతి, కొత్తపల్లికి చెందిన మానేరు, మానకొండూరుకు చెందిన రుద్రమ ఝాన్సీ లక్ష్మి, రామడుగుకు చెందిన శ్రీరామ, సైదాపూర్‌కు చెందిన శాంతి సమత, శంకరపట్నంకు చెందిన వెలుగుబాట, తిమ్మాపూర్‌కు చెందిన వసుంధర, వీణవంకకు చెందిన జీవనజ్యోతి మండల సమాఖ్యలకు ఈ బస్సులు కేటాయించారు. మండల సమాఖ్యలకు ప్రభుత్వం సెర్ప్ నుంచి 30 లక్షల రూపాయలను బస్సు కొనుగోలు కోసం ఆర్థిక సహాయంగా అందిస్తున్నది. మండల సమాఖ్య ఈ బస్సు కోసం తనవంతు వాటాగా ఆరు లక్షల రూపాయలను చెల్లిస్తుంది. 36 లక్షలతో బస్సును కొనుగోలు చేసి ఆర్టీసీ సంస్థకు అద్దెకు ఇస్తారు. ఆర్టీసీ ఏడు సంవత్సరాలపాటు ఈ బస్సులను నిర్వహించి వివిధ రూట్లలో తిప్పుకునేందుకు మండల సమాఖ్యలతో అగ్రిమెంట్ కుదుర్చుకుంటుంది. ఏడేళ్లపాటు ప్రతి నెలా ఒక్కో బస్సుకు 69,468 రూపాయల అద్దెను చెల్లిస్తుంది. సమాఖ్యలు ఇందులోని 50 వేల రూపాయలను తమ పరిధిలోని మహిళా సంఘాల్లోని మహిళలకు అంతర్గతంగా రుణాలుగా సమకూర్చి వారిని ఆర్థికంగా ఎదిగేందుకు చేయూతనందిస్తాయి. ఈ డబ్బు ఇలా లావాదేవీలు జరుపడం ద్వారా సమాఖ్యకు అదనపు ఆదాయం సమకూరుతుంది. మిగిలిన 19,468 రూపాయలతో వడ్డీ చెల్లించి, సమాఖ్య నిర్వహణ అవసరమయ్యే ఇతర ఖర్చులకు వాడుకుంటారు. జిల్లా పరిధిలోని 15 మహిళా సమాఖ్యలు బస్సులను కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా నెలనెలా 10,42,020 అద్దెను ఏడాదికి 1,25,04,240 రూపాయల ఆదాయాన్ని పొందుతున్నాయి. ఇందులో నెలకు 7.5 లక్షల చొప్పున ఏడాదికి 90 లక్షల రూపాయలను మహిళలకు అప్పుగా ఇచ్చి వాటి ద్వారా వడ్డీని పొందుతూ ఆర్థికంగా ఎదుగుతున్నాయి. కరీంనగర్ ఆర్టీసీ రీజియన పరిధిలోని పెద్దపల్లి, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల జిల్లాల పరిధిలో 32 బస్సులను మహిళా సమాఖ్యలు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు తిప్పుతున్నాయి. వీటి ద్వారా ప్రతి నెలా ఆ మూడు జిల్లాలో 32 మహిళా సమాఖ్యలకు 22,22,976 రూపాయలు, ఏడాదికి 2,66,75,712 రూపాయల ఆదాయం సమకూరుతున్నది. కరీంనగర్ రీజియన పరిధిలో 47 మండల మహిళా సమాఖ్యలకు 47 బస్సుల ద్వారా నెలనెలా 32,64,996, ఏడాదికి రూ.3,91,79,952 రూపాయల ఆదాయం సమకూరుతున్నది. ఏడేళ్ళపాటు ఆర్టీసీ ద్వారా ఈ సమాఖ్యలు ఇదే ఆదాయాన్ని పొందుతాయి. బస్సుల నిర్వహణ, డ్రైవర్, కండక్టర్లను సమకూర్చుకొని జీతాలు ఇవ్వడం, డీజిల్, ఆయిల్ ఇతరత్రా నిర్వహణను ఆర్టీసీ చూసుకుంటుంది. మహిళా సంఘాలకు ఈ ఆర్టీసీ బస్సుల నిర్వహణ మంచి లాభసాటి వ్యవహారంగా మారడంతో ఆయా సంఘాల్లో సభ్యులు ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. బస్సు కొనుగోలు చేసి ఆర్టీసీకి అద్దెకు ఇవ్వడం ద్వారా మండల సమాఖ్యకు మంచి ఆదాయం వస్తోంది. ఆర్టీసీ నెలనెలా 69,468 రూపాయల అద్దె చెల్లిస్తున్నది. ఈ మొత్తం నుంచి వడ్డీ చెల్లించి, మిగతా 50 వేల రూపాలయను సమాఖ్యలోని 21 వీవో సంఘాలతోపాటు, చిరువ్యాపారులకు రుణాలు అందిస్తున్నాము. వడ్డీ ద్వారా మంచి ఆదాయం వస్తోంది.

# సైబర్ వలలో రిటైర్డ్ జడ్జి

## డిజిటల్ అరెస్ట్ పేరుతో రూ. 1.6కోట్లు వసూలు

హైదరాబాద్, మార్చి9 : దేశవ్యాప్తంగా ఇటీవల డిజిటల్ అరెస్ట్ కేసులు పెరిగిపోతున్నాయి. ఈ కొత్త తరహా మోసం ప్రజలను మరింత ఆందోళనను కలిగిస్తోంది. తాజాగా ఓ రిటైర్డ్ జడ్జిని లక్ష్యంగా చేసుకుని సైబర్ నేరగాళ్లు భారీ మోసానికి పాల్పడిన ఘటన హైదరాబాద్‌లో వెలుగులోకి వచ్చింది. తమను సీబీఐ అధికారులమని చెప్పి వీడియో కాల్ ద్వారా భయపెట్టారు. విచారణ పేరుతో ఇంటి నుంచి ఆయనను బయటకు రావద్దని హెచ్చరించారు. చివరకు రూ.1.66 కోట్లు దోచుకున్నారు. ఈ ఘటన చర్చనీయాంశంగా మారింది. సైబర్ నేరగాళ్లు ప్రజలను భయపెట్టి డిజిటల్ అరెస్ట్ పేరుతో డబ్బులు దోచుకుంటున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. పోలీస్ అధికారులు, సీబీఐ, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్, కేంద్ర సంస్థల అధికారులమని చెప్పి సైబర్ క్రిమినల్స్ వీడియో కాల్ చేస్తారు. బాధితులపై తీవ్రమైన కేసులు నమోదయ్యాయని చెప్పి వారిని మానసికంగా భయభ్రాంతులకు గురిచేస్తారు. రిటైర్డ్ జడ్జి కేసులో కూడా ఇదే తరహా పద్ధతిని సైబర్ కేటుగాళ్లు అనుసరించారు. రిటైర్డ్ జడ్జికి ఫోన్ చేసి తాము సీబీఐ అధికారులని చెప్పి వీడియో కాల్ ద్వారా మాట్లాడారు. ఆయన ఆధార్‌కు లింక్ అయి ఉన్న రెండు మొబైల్ నంబర్ల ద్వారా మహిళలకు అభ్యంతరకర కాల్స్ చేస్తున్నారని ఆరోపించారు. రిటైర్డ్ జడ్జిని పూర్తిగా భయపెట్టే ప్రయత్నం చేశారు. సైబర్ నేరగాళ్లు ఈ మోసాన్ని మరింతగా నమ్మించేలా పెద్ద పెద్ద కేసుల పేర్లు చెప్పారు. బెంగళూరులోని ఇందిరానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మీ(రిటైర్డ్ జడ్జి)పై మల్టీ మనీ లాండరింగ్ కేసు నమోదైందని చెప్పారు. అంతేకాకుండా మానవ అక్రమ రవాణా కేసులో కూడా మీ పేరు ఉందని పేర్కొన్నారు. ఇంతటితో ఆగకుండా సుప్రీంకోర్టు నుంచి నాన్ బెయిలబుల్ వారెంట్ కూడా జారీ అయిందని చెప్పి మరింతగా భయపెట్టారు. ఈ సమాచారం విన్న రిటైర్డ్ జడ్జి తీవ్ర ఆందోళనకు గురయ్యారు. తన ప్రతిష్ట దెబ్బతింటుందనే భయంతో ఆయన నేరగాళ్ల మాటలను నమ్మడం ప్రారంభించారు. నేరగాళ్లు బాధితుడిని పూర్తిగా నియంత్రణలోకి తీసుకునేందుకు వీడియో కాల్ చేశారు. వీడియో కాల్‌లో అధికారుల్లా కనిపించే వ్యక్తులు మాట్లాడారు. బ్యాక్‌గ్రౌండ్‌లో పోలీస్ స్టేషన్ వాతావరణం కనిపించేలా సెట్టింగ్స్ కూడా ఏర్పాటు చేశారు. మీరు ప్రస్తుతం 'డిజిటల్ అరెస్ట్'లో ఉన్నారని చెప్పారు. అందువల్ల మీరు ఇంటి నుంచి బయటకు రావద్దని, ఎవరితోనూ మాట్లాడవద్దని ఆదేశించారు. ఫోన్ కాల్, వీడియో కాల్ ఎప్పుడైనా చేయాల్సి వస్తుందని చెప్పి ఆయనను నిరంతరం భయభ్రాంతులకు గురిచేశారు. సైబర్ నేరగాళ్లు బాధితుడిని పూర్తిగా ఒంటరిగా ఉంచే ప్రయత్నం చేశారు. ఈ కేసు చాలా సున్నితమైనదని తెలిపారు. ఈ విషయం ఎవరితోనూ చెప్పొద్దని హెచ్చరించారు.

# కల్వకుంట్ల కవిత నైతిక విజయం



భారత రాష్ట్ర సమితి రాజకీయ ప్రస్థానంలో ఇటీవల కాలంలో అత్యంత ప్రకంపనలు రేపిన సంఘటనలలో ఒకటి కల్వకుంట్ల కవిత పేరును ఢిల్లీ మద్యం విధాన వ్యవహారంతో అనుసంధానిస్తూ వచ్చిన ఆరోపణలు; ఆ తరువాత ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు సముదాయం పరిధిలోని ప్రత్యేక న్యాయస్థానం ఇచ్చిన ఉపశమనం. ఇది కేవలం ఒక వ్యక్తిగత న్యాయపరమైన పరిణామం మాత్రమే కాదు; తెలంగాణ రాజకీయాల అంతర్మథనాన్ని, పార్టీ అంతర్గత శక్తి సమీకరణాలను, కేంద్ర-రాష్ట్ర సంబంధాల రాజకీయ వాస్తవాలను, దర్యాప్తు సంస్థల పాత్రపై దేశవ్యాప్త చర్చను ఒకేసారి ప్రతిబింబించిన ఘట్టంగా నిలిచింది. ఢిల్లీ ప్రభుత్వ మద్యం విధాన మార్పులు దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన వేళ, విధాన రూపకల్పనలో అవకతవకలు జరిగాయనే ఆరోపణలు ముందుకు వచ్చాయి. ప్రభుత్వ ఆదాయం పెంపు, రిటైల్ విక్రయాల్లో మార్పులు, ప్రైవేట్ భాగస్వామ్యానికి ప్రాధాన్యం?ఇవన్నీ కలిపి ఆ విధానాన్ని ప్రత్యేకంగా నిలబెట్టినా, అదే అంశాలు తరువాత వివాదాలకు కారణమయ్యాయి. వ్యాపార వర్గాలకు అనుకూలంగా నిబంధనలు సడలించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఈ నేపథ్యంలో కేంద్ర దర్యాప్తు సంస్థలు రంగంలోకి దిగాయి. ముఖ్యంగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ మరియు సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ విచారణలు ప్రారంభించడంతో కేసు జాతీయ ప్రాధాన్యం సంతరించుకుంది. ఆర్థిక లావాదేవీలు, అనుమానాస్పద నిధుల మార్పిడి, విధాన మార్పుల్లో రాజకీయ ప్రమేయం వంటి అంశాలు పరిశీలనకు వచ్చాయి. ఈ క్రమంలో పలువురు ప్రముఖులు విచారణకు హాజరయ్యారు.

ఈ దశలోనే తెలంగాణ రాజకీయాల్లో కొత్త ఉద్రిక్తత మొదలైంది. కల్వకుంట్ల కవిత పేరు విచారణ పరిధిలోకి రావడంతో భారాస శ్రేణుల్లో ఆందోళన నెలకొంది. ఒకవైపు రాజకీయ ప్రత్యర్థులు తీవ్ర విమర్శలు గుప్పిస్తుండగా, మరోవైపు పార్టీ కార్యకర్తలు దీనిని రాజకీయ ప్రతీకారంగా అభివర్ణించారు. ఆరోపణలు వెలుగులోకి వచ్చిన వెంటనే కేటీఆర్ సామాజిక మాధ్యమ వేదికగా స్పందిస్తూ, ఇది రాజకీయ కక్షసాధింపు చర్యల భాగమని పేర్కొన్నారు. న్యాయ వ్యవస్థపై పూర్తి విశ్వాసం ఉందని, నిజం బయటపడుతుందని వ్యాఖ్యానించారు. పార్టీ శ్రేణులకు ధైర్యం చెప్పే ప్రయత్నం స్పష్టంగా కనిపించింది. అయితే ఇదే సమయంలో కొందరు సీనియర్ నేతలు నైతిక బాధ్యత అంశాన్ని ప్రస్తావించారు. ప్రజా జీవితంలో ఉన్నవారు విచారణ ఎదుర్కొంటున్నప్పుడు మరింత పారదర్శకత పాటించాలని, ప్రజాభిప్రాయాన్ని గౌరవించాలని సూచించారు. ఈ స్వరాలు పార్టీ అంతర్గతంగా చర్చకు దారి తీశాయి. ఒక వర్గం కవితకు బహిరంగ మద్దతు ప్రకటించగా, మరొక వర్గం పరిస్థితి స్పష్టమయ్యే వరకు జాగ్రత్తగా వ్యవహరించాలనే అభిప్రాయం వ్యక్తం చేసింది. ఈ అంతర్మథనం భారాసలో అంతర్గత కలకలాన్ని పెంచింది.

ఇక్కడ ప్రత్యేకంగా ప్రస్తావించ దగినది కేసీఆర్ మౌనం. సాధారణంగా విమర్శలకు బహిరంగంగా స్పందించే ఆయన, ఈ సందర్భంలో పరిమిత వ్యాఖ్యలకే పరిమితమయ్యారు. బహిరంగ సభల్లోనూ, మీడియా వేదికలపైనా ప్రత్యక్ష ప్రతిస్పందన లేకపోవడం వ్యూహాత్మక నిర్ణయంగా విశ్లేషించ బడింది. న్యాయ ప్రక్రియ పూర్తయ్యే వరకు వేచి చూడాలనే దృక్పథం ఆయనలో కనిపించింది. పార్టీ అధ్యక్షుడిగా సమతుల్యత పాటించడం, న్యాయ వ్యవస్థపై విశ్వాసం వ్యక్తం చేయడం?ఇవి ఆయన రాజకీయ పరిపక్వతకు సూచికలుగా భావించ బడ్డాయి. దీర్ఘ విచారణల అనంతరం రౌస్ అవెన్యూ కోర్టు సముదాయం పరిధిలోని ప్రత్యేక కోర్టు సమర్పించబడిన సాక్ష్యాలను పరిశీలించి ప్రత్యక్ష ప్రమేయాన్ని నిరూపించే తగిన ఆధారాలు లేవని పేర్కొంటూ ఉపశమనం కల్పించింది. న్యాయ వ్యవస్థలో "సందేహానికి అతీతమైన సాక్ష్యం" అనే మౌలిక సూత్రం ఎంత ప్రధానమో ఈ తీర్పు మళ్లీ గుర్తుచేసింది. ఆరోపణలు తీవ్రంగా వినిపించినా, అవి న్యాయపరమైన ప్రమాణాలను తీరనప్పుడు ఉపశమనం లభించడం సహజం. ఈ తీర్పు వెలువడిన వెంటనే భారాస శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. పార్టీ నాయకులు దీన్ని సత్యం సాధించిన విజయంగా అభివర్ణించారు. కేటీఆర్ మరోసారి స్పందిస్తూ, తమ నమ్మకం న్యాయవ్యవస్థపైనే అని అన్నారు.అయితే రాజకీయాల్లో కోర్టు తీర్పు ఒక దశ మాత్రమే. ప్రజల మదిలో ఏర్పడిన అభిప్రాయాలు వెంటనే మారవు. జాతీయ మాధ్యమాల్లో విస్తృత ప్రచారం పొందిన ఈ కేసు తెలంగాణ ప్రతిష్ఠను కూడా ప్రభావితం చేసింది. ఇప్పుడు ఉపశమనం నేపథ్యంలో పార్టీకి ఒక అవకాశం లభించింది?తాము నిష్కళంకులమని ప్రజల ముందుకు వెళ్లి వివరించే అవకాశం. ఇక కేంద్ర దర్యాప్తు సంస్థల పాత్రపై దేశవ్యాప్తంగా జరుగుతున్న చర్చ ఈ సందర్భంలో మరింత ఉద్ధృతమైంది. రాజకీయ ప్రత్యర్థులు దర్యాప్తు సంస్థలను ఆయుధాలుగా ఉపయోగిస్తున్నారనే ఆరోపణలు తరచుగా వినిపిస్తున్నాయి. అదే సమయంలో అవినీతి ఆరోపణలను నిర్లక్ష్యం చేయకూడదనే వాదన కూడా బలంగా ఉంది. ఈ రెండు భావజాలాల మధ్య సమతుల్యత సాధించడం ప్రజాస్వామ్యానికి కీలకం. ఈ పరిణామం మరో ముఖ్యమైన ప్రశ్నను ముందుకు తెచ్చింది?నైతిక బాధ్యత. న్యాయపరమైన నిర్దోషిత్వం ఒక విషయం; ప్రజా జీవితంలో నైతిక ప్రమాణాలు మరో విషయం. విచారణ దశలోనే పదవులు వదలాలా? లేక తుది తీర్పు వరకు వేచి చూడాలా? ఈ చర్చ భారత రాజకీయాల్లో కొత్తది కాదు. అయితే ప్రతి సందర్భం కొత్త పాఠాలు నేర్పుతుంది. ఈ కేసు సందర్భంలో పార్టీ అంతర్గత చర్చలు, విమర్శలు, మద్దతు ప్రకటనలు?కలిసి ఒక ప్రజాస్వామ్య ప్రక్రియను ప్రతిబింబించాయి. విభిన్న స్వరాలు వినిపించడం ప్రజాస్వామ్య బలాన్ని సూచిస్తుంది. తుది నిర్ణయం మాత్రం న్యాయస్థానానిదే అన్న సత్యం మరోసారి బలపడింది. కేసీఆర్ మౌనం ఇప్పుడు వ్యూహాత్మక నిర్ణయంగా విశ్లేషించ బడుతోంది. న్యాయ ప్రక్రియలో జోక్యం చేసుకున్నట్లు భావన కలగకుండా, పార్టీపై విశ్వాసం నిలబెట్టే విధంగా వ్యవహరించడం నాయకత్వ లక్షణం. అంతర్గతంగా శ్రేణులకు ధైర్యం చెప్పడం, బహిరంగంగా సమతుల్యత పాటించడం?ఇవి ఆయన రాజకీయ అనుభవానికి నిదర్శనం. మద్యం విధాన ఆరోపణల నుంచి కోర్టు ఉపశమన దాకా సాగిన ఈ ప్రయాణం తెలంగాణ రాజకీయ చరిత్రలో ఒక అధ్యాయంగా నిలుస్తుంది. ఆరోపణలు, విమర్శలు, ట్వీట్లు, మౌనం, అంతర్మథనం?ఇలా సాగిన ఈ కథనం ఇప్పుడు ఒక న్యాయపరమైన ముగింపు దశకు చేరింది. అయితే రాజకీయ ప్రయాణం కొనసాగుతూనే ఉంటుంది. ప్రజాస్వామ్యంలో ఆరోపణలు తాత్కాలికం కావచ్చు; కానీ సాక్ష్యమే శాశ్వత ప్రమాణం. న్యాయవ్యవస్థ స్వతంత్రత, దర్యాప్తు సంస్థల బాధ్యత, రాజకీయ నైతికత?ఈ మూడు అంశాల సంగమంగా ఈ పరిణామం నిలిచిపోయింది. అంతర్గత కలకలం నుంచి నైతిక విజయానికి చేరిన ఈ ఘట్టం, భవిష్యత్తులో రాజకీయాలకు ఒక పాఠంగా మిగులుతుంది.

# కేడర్ లో నిర్లిప్తత

తిరుపతి, మార్చి 8 : కూటమిలోని ప్రధాన పక్షమైన తెలుగుదేశం పార్టీలో క్రమ శిక్షణ అనేది నేడు కనిపించడం లేదు. గతంలో మాదిరిగా ఆ పార్టీ నేతలు ఉండటం లేదన్నది అందరికీ అర్ధమయింది. పాత నీరు పోయి కొత్త నీరు వచ్చి చేరడంతోనే ఈ పరిస్థితులు ఏర్పడ్డాయని పలువురు సీనియర్ నేతలు సయితం ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. టిక్కెట్లను ఖరారు చేసే సమయంలోనే తగిన జాగ్రత్తలు తీసుకుని ఉంటే ఇప్పుడు ఈ ఇబ్బందులు తప్పేవి కదా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒకటి కాదు..రెండు కాదు.. అనేక నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు ఇటువంటి పరిస్థితుల్లోనే ఉన్నారు. కానీ ఎవరిపైనా చర్యలు లేవు. అలాగే ఎవరిని పిలిచి గట్టిగా మందలించిన పాపాన పోలేదని పార్టీ కార్యకర్తలే సోషల్ మీడియాలో వ్యాఖ్యానిస్తున్నారు.తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్, గుంటూరు తూర్పు నియోజకవర్గం ఎమ్మెల్యే మహ్మద్ నజీర్ అహ్మద్ వంటి వారిపై అనేక ఆరోపణలు వచ్చాయి. వీరంతా కొత్త వారేనని గుర్తు చేస్తున్నారు. కొత్తగా ఎమ్మెల్యేలు టిక్కెట్లను పొంది గెలిచిన వారు మాత్రమే ఇలాంటి ఆరోపణలు ఎదుర్కొంటున్నారని, సీనియర్ నేతలు అందరూ వివాదాలకు దూరంగా ఉంటున్నారని చెబుతున్నారు. అలాంటి వారికి వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వకపోవచ్చు. కానీ ఈ మూడేళ్లలో పార్టీకి జరిగే డ్యామేజీ సంగతేంటని పలువురు తెలుగుదేశం పార్టీ అభిమానులు సోషల్ మీడియాలో ప్రశ్నిస్తున్నారు.మరొకవైపు పార్టీ క్యాడర్ నుంచి కూడా పలు ప్రశ్నలు సోషల్ మీడియా వేదికగా వినిపిస్తున్నాయి. పార్టీ ని పట్టించుకుంటారా లేదా లోకేశ్, చంద్రబాబు నాయుడు ఇలాంటి వి పదే పదే రీపీట్ అవటానికి కారణం మీరే నంటూ వేలు చూపుతున్నారు. ఈ రెండేళ్లలో చంద్రబాబు, లోకేశ్ లు కష్టపడి ఎన్ని కంపెనీలు ఆంధ్రప్రదేశ్ కు తెచ్చినప్పటికీ, ఉద్యోగాలను కల్పించినప్పటికీ, రోడ్లు ఎంత అభివృద్ధి చేసిన కూడా లోపం ఎక్కడ ఉంది.? కమ్యూనికేషన్ వ్యవస్థ బాగా లేదని వారు నిలదీస్తున్నారు. ఐఏఎస్, ఐపీఎస్ లు ఓట్లు వేయించరు,వాళ్ళ మాటలు విని మోసపోకండి మళ్ళీ మళ్ళీ అంటూ పోస్టులు పెడుతున్నారు.

# విజయడైరీకి ఏపీ కష్టాలు

## పడిపోయిన నెయ్యి అమ్మకాలు



హైదరబాద్, మార్చి 9 : తెలుగు రాష్ట్రాల్లో దశాబ్దాలుగా పాడి రైతులకు భరోసాగా, కోట్లాది మంది వినియోగదారులకు నాణ్యమైన పాల ఉత్పత్తులకు చిరునామాగా వెలుగొందిన 'విజయ' బ్రాండ్ నేడు తీవ్రమైన సంక్షోభంలో కూరుకుపోయింది. ఒకప్పుడు ప్రభుత్వ రంగ సంస్థగా తిరుగులేని ఆదరణ పొందిన ఈ సంస్థ, ప్రస్తుతం కల్తీ ఆరోపణలు, రాజకీయ వివాదాల సుడిగుండంలో చిక్కుకుని తన ఉనికిని కాపాడుకోవడానికి పోరాడుతోంది. ఆంధ్రప్రదేశ్‌లో గత ప్రభుత్వ హయాంలో మొదలైన ఈ కల్తీ వ్యవహారం, ఇప్పుడు సరిహద్దులు దాటి తెలంగాణలోని విజయ డెయిరీ ప్రతిష్టను కూడా మసకబారుస్తోంది. కేవలం కొందరి స్వార్థం కోసం దశాబ్దాల చరిత్ర కలిగిన ఒక బ్రాండ్‌ను ఫ్రాంచైజీల పేరిట ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడమే ఈ వినాశనానికి మూలకారణమని విశ్లేషకులు భావిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విజయ డెయిరీ కార్యకలాపాలను విస్తరించే క్రమంలో ప్రవేశపెట్టిన ఫ్రాంచైజీ విధానం అక్రమార్కులకు వరంగా మారింది. ప్రభుత్వ పర్యవేక్షణ నామమాత్రంగా మారడంతో, నాణ్యతా ప్రమాణాలను గాలికి వదిలేసి కేవలం లాభాలే ధ్యేయంగా ఫ్రాంచైజీలు పనిచేశాయి. ఈ క్రమంలోనే తక్కువ ధరకు లభించే పామాయిల్ లేదా ఇతర జంతువుల కొవ్వులను కలిపిన కల్తీ నెయ్యిని విజయ లేబుల్‌తో మార్కెట్లోకి విడుదల చేశారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ముఖ్యంగా తిరుమల లడ్డూ ప్రసాదం నెయ్యి కల్తీ వ్యవహారం వెలుగులోకి రావడంతో, అప్పట్లో సరఫరా అయిన విజయ నెయ్యి నాణ్యతపై కూడా అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ ప్రభావం కేవలం ఆంధ్రప్రదేశ్‌కే పరిమితం కాకుండా, పొరుగు రాష్ట్రమైన తెలంగాణలోని విజయ ఉత్పత్తుల అమ్మకాలపై కూడా తీవ్ర ప్రభావం చూపింది.తెలంగాణలోని విజయ డెయిరీ ( లాభాల్లో ఉ న్నప్పటికీ, ఏపీలో జరిగిన పరిణామాల వల్ల ఇక్కడి వినియోగదారుల్లో కూడా అభద్రతాభావం నెలకొంది. విజయ పాలు లేదా నెయ్యి అంటే కళ్ళు మూసుకుని కొనే ప్రజలు, ఇప్పుడు ఇతర ప్రైవేట్ బ్రాండ్ల వైపు మొగ్గు చూపుతున్నారు. దీనివల్ల మార్కెట్‌లో విజయ ఉత్పత్తుల వాటా క్రమంగా తగ్గుతోంది. అమ్మకాలు పడిపోవడంతో దాని ప్రభావం నేరుగా క్షేత్రస్థాయిలో ఉన్న పాడి రైతులపై పడుతోంది. డెయిరీకి వచ్చే పాల సేకరణ తగ్గడం వల్ల రైతులు తమ పాలను ప్రైవేట్ డైరీలకు తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇది గ్రామీణ ఆర్థిక వ్యవస్థను దెబ్బతీయడమే కాకుండా, సహకార రంగంపై రైతులకు ఉన్న నమ్మకాన్ని సడలిస్తోంది.

# కిం కర్తవ్యం.. జగన్ అంతర్మధనం



విజయవాడ, మార్చి 8 : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఇప్పుడు అత్యంత క్లిష్ట దశకు చేరుకుంది. అక్రమాస్తుల కేసులు, వివేకా హత్య కేసు విచారణ మరియు తాజా లిక్కర్ స్కామ్ పరిణామాలు ఆయనను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. విచారణ సంస్థలు దర్యాప్తును వేగవంతం చేయడంతో, జగన్ తన రాజకీయ భవిష్యత్తుపై తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ నడుస్తోంది.గత కొంతకాలంగా ఏపీ రాజకీయాలకు దూరంగా ఉంటున్న జగన్, బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితమవ్వడం వెనుక పెద్ద వ్యూహమే ఉ ందని తెలుస్తోంది. అక్కడ ఆయన నిర్వహిస్తున్న రహస్య సమావేశాలు ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి. పబ్లిక్ లైఫ్‌లో కనిపించకుండా, తెర వెనుక ఎవరిని కలుస్తున్నారు? ఎందుకు కలుస్తున్నారు? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. తనపై ఉన్న కేసుల తీవ్రతను తగ్గించుకోవడానికి ఢిల్లీ స్థాయిలో ప్రభావం చూపగల మధ్యవర్తుల ద్వారా ఆయన భారీగా లాబీయింగ్ నడుపుతున్నట్లు సమాచారం.చట్టపరమైన చిక్కుల నుంచి బయటపడేందుకు జగన్ ఎంతటి రాజకీయ రాజీకైనా సిద్ధపడుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. తన రక్షణ కోసం ఆయన పడుతున్న తాపత్రయం, క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను ఆందోళనకు గురిచేస్తోంది. పార్టీ పరిస్థితి గందరగోళంలో ఉన్న సమయంలో అధినేత వ్యక్తిగత కేసుల కోసం ప్రాకులాడటంపై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఒకప్పుడు బలమైన నేతగా ముద్ర వేయించుకున్న జగన్, ఇప్పుడు ప్రత్యక్ష పోరాటం కంటే తెర వెనుక రాజకీయాలకే మొగ్గు చూపుతుండటంతో ఆయన ఇమేజ్ మసకబారుతోందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.అవినీతి కేసులు, దర్యాప్తు సంస్థల ఉచ్చు.. వెరసి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రాజకీయ భవిష్యత్తు ఇప్పుడు ఒక అగమ్యగోచర స్థితిలో పడిందనే చర్చ రాజకీయ వర్గాల్లో జోరుగా సాగుతోంది. ఒకవైపు లిక్కర్ స్కామ్ సెగలు తాకుతుండటం, మరోవైపు వివేకా హత్య కేసు విచారణ కీలక దశకు చేరుకోవడం, వీటికి తోడు ఏళ్ల తరబడి పెండింగ్‌లో ఉన్న అక్రమాస్తుల కేసులు ఇప్పుడు కొలిక్కి వస్తుండటంతో జగన్ తీవ్ర ఆందోళనలో ఉన్నట్లు తెలుస్తోంది. ఈ భయమే ఆయన్ని ఏపీ రాజకీయాలకు దూరం చేసి, బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితమయ్యేలా చేస్తోందని తెలుస్తోంది.గత కొద్ది రోజులుగా జగన్ బెంగళూరు వేదికగా జరుపుతున్న రహస్య సమావేశాలు ఇప్పుడు పెద్ద ఎత్తున చర్చకు దారితీస్తున్నాయి. పబ్లిక్ లైఫ్ నుంచి అకస్మాత్తుగా మాయమై, అక్కడ ఎవరిని కలుస్తున్నారు? ఎందుకు కలుస్తున్నారు? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అధికారిక కార్యక్రమాలు లేకపోయినా, ఆయన అత్యంత రహస్యంగా కొందరు కీలక వ్యక్తులతో భేటీ అవుతున్నారని, తనపై ఉన్న కేసుల తీవ్రతను తగ్గించుకోవడానికి తెర వెనుక భారీ లాబీయింగ్ నడుపుతున్నారని సోషల్ మీడియాలో కథనాలు గుప్పుమంటున్నాయి. చట్టపరమైన చిక్కుల నుంచి తప్పించుకోవడానికి ఆయన చేయని ప్రయత్నం లేదని టాక్.ముఖ్యంగా ఢిల్లీ స్థాయిలో చక్రం తిప్పగల కొందరు మధ్యవర్తుల ద్వారా జగన్ రాయబారాలు నడుపుతున్నట్లు ప్రచారం జరుగుతోంది. విచారణ సంస్థల నుంచి తనకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు, అవసరమైతే రాజకీయంగా ఎలాంటి రాజీకైనా ఆయన సిద్ధపడుతున్నారని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ క్రమంలోనే ఆయన బెంగళూరు నుంచి నేరుగా కొన్ని రహస్య ప్రాంతాలకు వెళ్లి, కీలక నేతలతో టచ్‌లోకి వెళ్తున్నారనే వార్తలు వైఎస్ఆర్‌సీపీ క్యాడర్‌ను కూడా కలవరపెడుతున్నాయి. పార్టీ పరిస్థితి గాలిలో దీపంలా ఉంటే, అధినేత మాత్రం తన వ్యక్తిగత కేసుల రక్షణ కోసం ప్రాకులాడటం పట్ల వ్యతిరేకత వ్యక్తమవుతోంది.జగన్ చుట్టూ ఇప్పుడు కేసుల ఉచ్చు గట్టిగానే బిగుసుకుంటోంది. గతంలో ఎన్నడూ లేనంతగా ఆయనలో వణుకు కనిపిస్తోందని, అందుకే ప్రత్యక్ష పోరాటం కంటే తెర వెనుక రాజకీయాలకే ఆయన మొగ్గు చూపుతున్నారని సమాచారం. ఈ రహస్య ఆపరేషన్లు ఆయనకు ఎంతవరకు ఊరటనిస్తాయనేది పక్కన పెడితే, ఒక బలమైన నాయకుడిగా ప్రజల్లో ఉన్న ఇమేజ్ మాత్రం ఈ పలాయన వాదం వల్ల మసకబారుతోంది. మరి ఈ లాబీయింగ్ ఫలిస్తుందా లేక చట్టం తన పని తాను చేసుకుపోతుందా అన్నది రాబోయే రోజుల్లో తేలనుంది.

# భుజాన వేసుకొని నడిపించిన బొత్స



విజయవాడ, మార్చి 8 : ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో ప్రస్తుతం వైఎస్ఆర్‌సీపీ పరిస్థితి విచిత్రంగా మారింది. పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఒకవైపు, సీనియర్ నేత బొత్స సత్యనారాయణ మరో వైపు అన్నట్టుగా వ్యవహారం సాగుతోంది. ముఖ్యంగా అసెంబ్లీ సమావేశాల సమయంలో జగన్ అనుసరిస్తున్న తీరు సొంత పార్టీ క్యాడర్‌లోనే తీవ్ర అసహనానికి దారితీస్తోంది. రాష్ట్రంలో కీలకమైన చర్చలు జరుగుతున్నప్పుడు, ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన సమయంలో జగన్ రెడ్డి ఏపీలో ఉండకుండా బెంగళూరు ప్యాలెస్‌కే పరిమితం కావడం ఆయన పలాయన వాదానికి నిదర్శనమని సొంత పార్టీ వారే తేల్చేస్తున్నారు.అధినేత లేని లోటును భర్తీ చేసన్తూ, మండలిలో ప్రభుత్వాన్ని ఢీకొట్టడంలో బొత్స సత్యనారాయణ అసలైన 'ఫైటర్'అనిపించుకున్నారు. అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చేరినప్పటికీ, కోలుకున్న వెంటనే నేరుగా సభకు వచ్చి అధికార పక్షంపై విరుచుకుపడటం బొత్సలోని రాజకీయ పట్టుదలను చాటిచెబుతోంది. ఒకవైపు వయసు, మరోవైపు అనారోగ్యం ఉన్నా సరే.. బాధ్యత గల ప్రతిపక్ష నేతగా ఆయన చూపుతున్న చొరవ ఇప్పుడు వైఎస్ఆర్‌సీపీ శ్రేణుల్లో హాట్ టాపిక్ అయింది. అధినేత రారు.. సీనియర్ నేత అస్వస్థతలోనూ పోరాడుతున్నారు అనే చర్చ క్యాడర్‌లో బలంగా వినిపిస్తోంది.అసెంబ్లీకి వెళ్లడం ఇష్టం లేక, కూటమి సర్కార్ అడిగే ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనో జగన్ రెడ్డి బెంగళూరుకు వెళ్లిపోవడం ఆయన రాజకీయ చేతకానితనాన్ని' సూచిస్తోంది. ప్రతిపక్ష నేతగా ఉండాల్సిన కనీస బాధ్యతను కూడా గాలికొదిలేసి, సోషల్ మీడియా పోస్టులకే పరిమితం కావడం కార్యకర్తలను నిరాశకు గురి చేస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం దెబ్బలు తింటున్న వారు, కేసులపాలవుతున్న వారు.. తమ నాయకుడు ఇలా పారిపోతుంటే ఎవరి కోసం పోరాడాలని ప్రశ్నించుకుంటున్నారు. జగన్ లోపించిన ధైర్యం, బొత్సలో స్పష్టంగా కనిపిస్తుండటంతో నాయకత్వ మార్పు గురించిన అంతర్గత చర్చలు మొదలయ్యాయి.రాజకీయాల్లో ఓటమి సహజం, కానీ ఓటమి తర్వాత మైదానం విడిచి పారిపోవడం నాయకత్వ లక్షణం అనిపించుకోదు. జగన్ రెడ్డి ఒకవైపు బెంగళూరులో విశ్రాంతి తీసుకుంటుంటే, బొత్స సత్యనారాయణ ఆసుపత్రి బెడ్ నుంచి వచ్చి సభలో గర్జిస్తున్నారు. ఈ పరిణామాలు వైఎస్ఆర్‌సీపీలో జగన్ పట్టు కోల్పోతున్నారనే సంకేతాలను ఇస్తున్నాయి. పార్టీ ఉనికిని కాపాడటానికి ఒక సీనియర్ నేత ప్రాణాలకు తెగించి పోరాడుతుంటే, వారసత్వంగా వచ్చిన అధికారాన్ని కాపాడుకోలేక జగన్ చేస్తున్న పలాయన ప్రదర్శన పార్టీని పాతాళానికి తొక్కేసే ప్రమాదం ఉంది.

# నిలిచిపోయిన రొయ్యల, చేపల కంటైనర్లు



విశాఖపట్టణం, మార్చి 8 : యుద్ధ జ్వాలలు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల రైతులకు ఆందోళన కలిగిస్తున్నాయి. మిడిల్ ఈస్ట్‌లో అమెరికా, ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న ఉద్రిక్తతలు కేవలం పెట్రోల్ ధరలకే పరిమితం కాకుండా.. ఆంధ్రప్రదేశ్ ఆక్వా రంగాన్ని, తెలంగాణ పౌల్ట్రీ రంగాన్ని నిలువునా ముంచేస్తున్నాయి. గల్ఫ్, యూరప్ దేశాలకు వెళ్లాల్సిన సముద్ర ఉత్పత్తుల ఎగుమతులు అమాంతం ఆగిపోయాయి. తాజా నివేదికల ప్రకారం.. సుమారు 300 మిలియన్ డాలర్ల విలువైన సీ ఫుడ్ కంటైనర్లు వివిధ పోర్టుల్లో నిలిచిపోయాయి. ఈ భారీ నష్టంలో దాదాపు 60 శాతం వాటా ఒక్క ఆంధ్రప్రదేశ్‌దే కావడం ఆందోళనకరం. విశాఖపట్నం, ముంబై పోర్టుల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన రొయ్యలు, చేపల కంటైనర్లు కదలడం లేదు. ఎర్ర సముద్రం, స్ట్రెయిట్ ఆఫ్ హోర్ముజ్ మార్గాల్లో దాడుల భయంతో షిప్పింగ్ నిలిచిపోయిందిఒకవైపు ఎగుమతులు ఆగిపోతుంటే.. మరోవైపు షిప్పింగ్ కంపెనీలు చార్జీలను రెట్టింపు చేశాయి. ఒక్కో కంటైనర్‌పై 1500 నుండి 4000 డాలర్ల వరకు ఎమర్జెన్సీ సర్‌చార్జీలు వసూలు చేస్తున్నాయి. ముఖ్యంగా రొయ్యలు పాడవకుండా ఉంచే రిఫ్రిజిరేటెడ్ కంటైనర్ల అద్దెలు విపరీతంగా పెరిగిపోయాయి. "అమెరికా టారిఫ్‌ల దెబ్బ నుంచి ఇప్పుడిప్పుడే కోలుకుంటున్న తరుణంలో.. ఈ యుద్ధం మా వెన్ను విరిచింది" అని సీ ఫుడ్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ తెలిపింది. కోల్డ్ స్టోరేజీలు నిండిపోవడంతో, స్థానిక మార్కెట్‌లో వ్యాపారులు కొనుగోళు నిలిపివేశారు. దీనివల్ల పల్లెల్లో రొయ్యల ధరలు దారుణంగా పడిపోయే ప్రమాదం కనిపిస్తోంది.యుద్ధం ప్రభావం కేవలం సముద్ర ఉత్పత్తులపైనే కాదు మన పౌల్ట్రీ రంగంపై కూడా తీవ్రంగా పడింది. హైదరాబాద్, నామక్కల్ ప్రాంతాల నుంచి గల్ఫ్ దేశాలకు వెళ్లాల్సిన గుడ్ల ఎగుమతులు నిలిచిపోయాయి. ఎగుమతులు ఆగడంతో స్థానిక మార్కెట్‌లో గుడ్ల నిల్వలు పెరిగి, ధరలు పడిపోతున్నాయి. దీనివల్ల పౌల్ట్రీ రైతులకు రోజుకు కోట్లాది రూపాయల నష్టం వాటిల్లుతోంది. భారత హలాల్ మాంసం ఎగుమతుల్లో సగానికి పైగా వాటా గల్ఫ్ దేశాలదే. ఇప్పుడు ఇన్సూరెన్స్ రేట్లు పెరగడం, కంటైనర్లు ముంబై పోర్టులోనే ఆగిపోవడంతో వేలాది టన్నుల మాంసం పాడైపోయే పరిస్థితి ఏర్పడింది.పెట్రోల్ రేట్ల గురించి సామాన్యుడు భయపడుతుంటే.. అంతర్జాతీయ వాణిజ్య మార్గాలు మూసుకుపోవడంతో తెలుగు రైతు తన పెట్టుబడి ఎక్కడ సముద్రం పాలవుతుందోనని బిక్కుబిక్కుమంటున్నాడు. ప్రభుత్వం తక్షణమే స్పందించి ఎగుమతిదారులకు, రైతులకు అండగా నిలవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

అరటిపై ప్రభావం

వెంకీ పెళ్లి సుబ్బి చావుకు వచ్చినట్లుంది అరటి రైతుల పరిస్థితి. ఎక్కడో అమెరికా ఇరాన్ పై దాడి చేసి యుద్ధం చేస్తుంటే ఆ ప్రభావం కర్నూలు జిల్లా అరటి రైతులకు తీవ్రంగా పడింది వారి పాలిట శాపంగా మారింది.ఉమ్మడి కర్నూలు జిల్లాలో రైతులు అరటి పంటలు భారీగా సాగు చేస్తున్నారు. నాలుగు నెలల క్రితం కన్ను ఒకటి వెయ్యి నుంచి 2000 ఉండే ది. అరటి కోసే కూలీలకు కూడా ఆ ధర సరిపోక రైతులు ఎక్కడపడితే అక్కడ పారవేశారు. ఇంకా కొన్ని అయితే పశువులకు మేతగా వేశారు. ఆ తర్వాత పుంజుకుని టన్ను అరటి 25 వేల వరకు వెళ్ళింది. ఇరాన్ పై అమెరికా దాడి చేయకముందు వరకు ఆ ధర పలికింది. ఖర్చులన్నీ కూడా కరెంటు రైతులకు ఎకరాలు రెండు లక్షలకు పైగా మిగిలేది. గల్ఫ్ యుద్ధంతో ఒక్కసారిగా పడిపోయింది . టన్ను అరటి ధర 10 వేలు కూడా రావడం లేదని, రెండు మూడు రోజుల వివాదిలోని 60 శాతం పైగా ధర పడిపోవడం తప్ప రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇరాన్ సహా గల్ఫ్ కంట్రీస్ కి యుద్ధం కారణంగా ఆ దేశాలకి అరటి ఎగుమతులు నిలిచిపోవడంతో ధర పతనమైనట్టు వ్యాపారులు రైతులు చెప్తున్నారు. ధర కోసం వేచి చూస్తే పొలంలోని అరటి మాగిపోయే అవకాశం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

# ౨౨ ఏళ్ల ప్రేమకు పెళ్లి...



చెన్నై, మార్చి 9 : విజయ్, త్రిష.. ఇప్పుడు వీరిద్దరి గురించే దేశ వ్యాప్తంగా చర్చ నడుస్తోంది . తన అభిమానిని పెళ్లి చేసుకున్నప్పటికీ.. ఆమె ద్వారా ఇద్దరు పిల్లలు కలిగినప్పటికీ.. విజయ్ త్రిష కు క్లీన్ బౌల్డ్ అయిపోయాడు. చివరికి తన భార్యను వదులుకొని త్రిషకు సరెండర్ అయిపోయాడు. ప్రేమ పెళ్లి చేసుకున్న విజయ్.. తన భార్యను ఎందుకు వద్దనుకున్నాడు.. త్రిషతో అతడికి రిలేషన్ ఎలా మొదలైంది? అది చివరికి ఎలా బలపడింది.. సహజీవనం వరకు ఎలా దారితీసింది.. ఈ ప్రశ్నలకు సమాధానమే ఈ కథనం.తెలుగులో మహేష్ బాబు నటించిన ఒక్కడు సినిమా బ్లాక్ బస్టర్ హిట్ గా నిలిచింది. ఈ సినిమాను తమిళంలో రీమేక్ చేయాలని దర్శకుడు ధరణి అనుకున్నాడు. ముందుగా విక్రం హీరోగా.. జ్యోతిక హీరోయిన్గా పెట్టి ఈ సినిమా తీద్దాం అనుకున్నాడు. కానీ అప్పటికి విక్రం డేట్స్ ఖాళీగా లేవు. జ్యోతికది అదే పరిస్థితి . ఒకానొక దశలో ఈ ప్రాజెక్టు నిలిచిపోయే పరిస్థితి ఏర్పడింది. ఈ క్రమంలో విజయ్, త్రిష ద్వారా ఈ సినిమాను రూపొందించాలని ధరణి అనుకున్నాడు. ధరణి విజయ్ ని అప్రోచ్ కావడం.. త్రిష కు కథ చెప్పడంతో.. వారిద్దరూ ఓకే అన్నారు. అలా గిల్లి సినిమా పట్టాలెక్కింది.2004లో ఏప్రిల్ నెలలో గిల్లి సినిమా విడుదలైంది.. ఈ సినిమా విజయ్ కెరియర్ మొత్తాన్ని మరోవైపు తీసుకెళ్లింది. సెల్వ రాఘవన్, గౌతమ్ వాసుదేవ్ మీనన్ వంటి వారు అద్భుతమైన సినిమాలు తీస్తున్నారు. సూర్య, విక్రమ్ వంటి వారు సిల్వర్ స్క్రీన్ మీద అదరగొడుతున్నారు. కెరియర్లో తీవ్రమైన పోటీ ఎదుర్కొంటున్న విజయ్ కి గిల్లీ ఒక సంజీవని మాదిరిగా నిలిచింది.గిల్లి సినిమాలో విజయ్ కబడ్డీ క్రీడాకారుడిగా నటించాడు. ప్రకాష్ రాజ్ ముత్తిపాండిగా.. అతడు ప్రేమించే యువతిగా త్రిష అద్భుతమైన హావభావాలు ప్రదర్శించారు. ఈ సినిమాలో ప్రకాష్ రాజ్ " చెల్లం" అనే పేరుతో చెప్పే డైలాగ్ కు ప్రత్యేకంగా ఫ్యాన్ బేస్ ఉందంటే మాములు విషయం కాదు. ఏ సినిమాలో "అప్పడి పోడు" పాట దేశవ్యాప్తంగా సృష్టించిన రికార్డులు అన్ని ఇన్ని కాదు..ఈ సినిమా షూటింగ్ సమయంలోనే విజయ్, త్రిష మధ్య సాన్నిహిత్యం ఏర్పడిందని.. అది కాస్త ప్రేమకు దారి తీసిందని సినీ విశ్లేషకులు చెబుతుంటారు. ఆ తర్వాత వీరిద్దరూ తిరుపాచి, అతీ, కురువి వంటి సినిమాలలో నటించారు. ఇక ఇటీవల లియో అనే సినిమాలో వీరిద్దరూ నటించారు. వాస్తవానికి త్రిష కొన్ని సంవత్సరాల క్రితం ఓ వ్యాపారవేత్తతో ఎంగేజ్మెంట్ చేసుకుంది. ఆ తర్వాత అది క్యాన్సిల్ అయిపోయింది. దానికి విజయ్ కారణమని తమిళ అభిమానులు చెబుతుంటారు . ఇప్పుడిక తమ బంధాన్ని బహిరంగంగానే విజయ్ వ్యక్తం చేశాడు. అంతేకాదు తన భార్యతో విడాకులు సెటిల్మెంట్ చేసుకోవడానికి ఏకంగా 250 కోట్లు ఆఫర్ చేసినట్టు తెలుస్తోంది.

నేటి మనదేశమ్



# అతిథులకు కోతుల బెడద..



ఖమ్మం: మండల పరిధిలోని చింతపల్లి అనగానే ముందుగా గుర్తుకు వచ్చేది సైబీరియా కొంగలు. వాటినే చింతపల్లి చుట్టాలు అంటారు. ఎన్నో ఏళ్లుగా ఆ గ్రామానికి ప్రతీ ఏడాది డిసెంబర్ చివరి వారంలో కొన్ని పైలట్ కొంగలు వచ్చి అక్కడ వాతావరణాన్ని పరిశీలించి తిరిగి తమ దేశానికి వెళ్లి కొన్ని వందల సంఖ్యలో జనవరి మాసంలో వచ్చి ఆరు నెలల పాటు అంటే జూన్ వరకూ ఉండి తమ సంతతిని పెంచుకొని తిరిగివెళ్లేవి. ఆ కొంగలువచ్చినప్పటి నుంచితమ గ్రామం లో పంటలు బాగా పండుతున్నాయని గ్రామస్తుల నమ్మకం. గ్రామంలో ఎక్కువగా చింతచెట్లు ఉండడంతో కొంగలకు ఆవాసాలుగా గూడులు చేసుకొని చుట్టు పక్కల గ్రామాల్లోని చెరువుల్లో చేపలను ఆహారంగా తీసుకొనివస్తాయి. అలా చెట్టునిండుగా.. కొంగలు..కిల కిలా రాగాలు బారెడంత ముక్కు.. ఎరుపు, తెలుపు రంగులో చూడముచ్చటగా చూపరులను ఎంతగానో ఆకట్టుకుంటాయి. అటువంటి వాటిని ఆ గ్రామస్థులు సొంత పిల్లల్లా కాపాడుకుంటారు.. ఎవరైనా వాటిని చంపాలని చూస్తే వారిని పట్టుకొని దండగ వేయడం, దేహశుద్ధి చేయడం చేసేవారు. అంతగా ప్రేమగా చూసుకునే ఆ కొంగలు.. అదే... ఆ గ్రామ అతిథులు.. గత నాలుగేళ్లుగా ముఖం చాటాయి.. అందుకు కారణం ఆ గ్రామం నిండా కోతులు ఎక్కువ కావడం...

గూడు గుళ్ళు చేస్తున్న కోతులు...: ఎన్నో వేల మైళ్ల నుంచి ప్రయాణం చేసి తమకు అనుకూలంగా ఉన్న వాతావరణం వద్ద పలు రకాల చెట్లపై పుల్ల పుల్ల తెచ్చి ఎంతో అందంగా గూడు కట్టుకుని అందులో నివాసం ఉంటాయి.. అటువంటి గూడులను కోతలు చెదరగొట్టి వాటికి ఆవాసం లేకుండా చేస్తున్నాయి. అంతే కాకుండా అవి పిల్లల సంతానం కోసం పెట్టే గుడ్లను పగులకొట్టి తినడం... ధ్వంసం చేయడంతో.. కొంగలు ఆ గ్రామానికి రావడం మానేశాయి... 50 ఏళ్లకు పైగా ఆ గ్రామంతో ఉన్న అనుబంధాన్ని వదులుకోక తిరిగి 4 ఏళ్ల తర్వాత ఈ ఏడాది గ్రామానికి వచ్చాయి.

పర్యాటక ప్రాంతంగా గుర్తింపు.. అయినా పట్టింపు లేని అధికారులు.. : రాష్ట్రంలో ఎక్కడా కనిపించని, అతి పెద్ద కొంగలు.. పెద్ద ముక్కు, ఎత్తైన కాళ్ళు చూడగానే ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకునే పక్షులు చింతపల్లి కి ఎన్నో ఏళ్లుగా వస్తున్నాయి. దీంతో ఆ గ్రామానికి కొంగలను చూసేందుకు జనవరి నుంచి జూన్ వరకు ఎంతో మంది పర్యాటకులు వస్తుంటారు. ఆ కొంగలను చూసి.. ఆచర్యకితులు అవుతారు.. కొంగలు పక్కన ఉన్నట్లు వాటితో ఫోటోలు దిగుతారు.

# సిటీలో రోడ్ల విస్తరణ



హైదరాబాద్,: హైదరాబాద్ వాసులకు హెచ్ఎండీఏ తీపి కబురు చెప్పింది. నగరం నుంచి ఓఆర్ఆర్ వరకు ట్రాఫిక్ లేని ప్రయాణానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. కొత్తగా ఎలివేటెడ్ కారిడార్లతో పాటు.. కొన్ని జాతీయ రహదారుల విస్తరణకు శ్రీకారం చుట్టింది. వ ఇప్పటికే చాలా వరకు ప్రాజెక్టులో మొదలు కాగా.. మరికొన్నింటికి టెండర్లను ఆహ్వానించింది. రద్దీగా ఉండే ప్రాంతాల్లో భూ స్థాయిలో 4 లైన్ల రోడ్డును.. దాంతో పాటే 6 లైన్ల రోడ్డుతో రెండు భాగాలుగా అనుసం ధానం చేసే ప్రణాళికలను హెచ్ఎండీఏ చేపట్టింది. హైదరాబాద్ మహానగరంలో నానాటికీ పెరుగుతున్న వాహనాల రద్దీని దృష్టిలో ఉంచుకుని.. మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా ప్రభుత్వం భారీ రహదారుల విస్తరణ పనులకు శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా నగరం మధ్యలో నుంచి ప్రయాణ సమయాన్ని తగ్గించేలా 6 లైన్ల రహదారుల నిర్మాణం.. ప్రస్తుతం ఉన్న 3 లైన్ల రోడ్లను 4 లైన్లుగా మార్చే పనులకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ ప్రణాళికలు సిద్ధం చేసింది.ఐటీ కారిడార్‌లో అత్యంత రద్దీగా ఉండే నానక్‌రాంగూడ నుండి గచ్చిబౌలి వరకు ఉన్న ప్రధాన రహదారిని విస్తరించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రస్తుతం ఇక్కడ సర్వీసు రోడ్డు కాకుండా ప్రధాన మార్గం మూడు వరుసలుగా ఉంది. గచ్చిబౌలి జంక్షన్ వద్ద కొత్తగా నిర్మించిన ఫ్లైఓవర్ల కారణంగా వాహనాల రాకపోకలు పెరిగి ట్రాఫిక్ నిలిచిపోతోంది. ఈ సమస్యను పరిష్కరించడానికి ఈ రహదారిని 4 లైన్ల మార్గంగా మార్చనున్నారు. దీని కోసం ప్రభుత్వం సుమారు రూ. 26.50 కోట్ల నిధులను మంజూరు చేస్తూ పరిపాలనా అనుమతులు ఇచ్చింది. ఈ విస్తరణతో అవుటర్ రింగ్ రోడ్డుకు చేరుకోవడం ప్రయాణికులకు సులభతరం కానుంది.కోకాపేట, మణికొండ, పుప్పాలగూడ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ట్రాఫిక్ కష్టాలను తీర్చేందుకు ఎంజీఐటీ నుండి మణికొండ వరకు కొత్త రహదారిని నిర్మించనున్నారు. సుమారు 3.57 కిలోమీటర్ల పొడవునా నిర్మించే ఈ మార్గాన్ని పూర్తిస్థాయిలో 6 లైన్ల రహదారిగా తీర్చిదిద్దనున్నారు. రూ. 110 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టులో రోడ్డుకు ఇరువైపులా ఫుట్‌పాత్‌లు, వరద నీటి కాలువలు, ఆధునిక ల్యాండ్‌స్కేపింగ్‌ను ఏర్పాటు చేస్తారు. ఇది పూర్తయితే గండిపేట పరిసర ప్రాంతాల నుండి నగరంలోకి వచ్చే వాహనదారులకు పెద్ద ఉపశమనం లభిస్తుంది.బంజారాహిల్స్ ఐసీసీసీ టవర్ నుండి శిల్పా లేఅవుట్ వరకు ప్రతిపాదించిన ఎలివేటెడ్ కారిడార్ నగర రవాణా వ్యవస్థలో కీలక మలుపు కానుంది. రూ. 1,656 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ కారిడార్ ద్వారా బంజారాహిల్స్ నుండి గచ్చిబౌలి వరకు ఎక్కడా సిగ్నల్స్ లేకుండా ప్రయాణించవచ్చు. ఈ మార్గంలో ఫిల్మ్ నగర్, టీహబ్, ఐటీసీ కోహినూర్ వంటి కీలక జంక్షన్ల వద్ద ప్రవేశ, నిష్క్రమణ పాయింట్లను ఏర్పాటు చేస్తున్నారు. భూస్థాయిలో.. ఎలివేటెడ్ విధానంలో 4, 6 వరుసలుగా ఈ రహదారిని అభివృద్ధి చేయడం ద్వారా హైటెక్ సిటీ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలు దాదాపుగా తొలగిపోనున్నాయి.

# 19 లక్షలకే డబుల్ బెడ్ రూమ్ ఇల్లు...

హైదరాబాద్, : తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ హైదరాబాద్‌లో సొంతింటి కల కలిగిన వారి కోసం 289 రెడీ-టు-మూవ్ ఫ్లాట్ల విక్రయానికి నోటిఫికేషన్ విడుదల చేసింది. నల్లగండ్ల, మియాపూర్, బండ్లగూడ వంటి ప్రాంతాల్లో ఉన్న ఈ ఫ్లాట్లను పారదర్శకమైన ఆన్‌లైన్ లాటరీ పద్ధతిలో కేటాయించనున్నారు. సింగిల్ బెడ్రూమ్ ధరలు రూ. 13 లక్షల నుండి ప్రారంభం కాగా.. డబుల్ బెడ్రూమ్ ధరలు రూ. 19 లక్షలుగా నిర్ణయించారు. దరఖాస్తుదారులు జనవరి 31 లోపు టోకెన్ అడ్వాన్స్ చెల్లించాలి. ఫిబ్రవరి 4, 5 తేదీల్లో లాటరీ డ్రా నిర్వహిస్తారు. జీహెచ్ఎంసీ పరిధిలో సొంత ఇల్లు లేని వారు మాత్రమే ఈ పథకానికి అర్హులు. ఐదేళ్ల లాక్-ఇన్ పీరియడ్ నిబంధన కూడా ఉంది.తెలంగాణ రాష్ట్రంలో సొంతింటి కలను నెరవేర్చే దిశగా మరో కీలక అడుగు పడింది. తెలంగాణ రాజీవ్ స్వగృహ కార్పొరేషన్ లిమిటెడ్ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా రెడీ-టు-మూవ్ ఫ్లాట్ల విక్రయానికి ప్రకటన విడుదల చేసింది. మంగళవారం (21-01-2026) నోటిఫికేషన్ జారీ చేస్తూ.. హైదరాబాద్ నగర పరిధిలోని కీలక ప్రాంతాల్లో నిర్మితమైన ఫ్లాట్లను లాటరీ విధానం ద్వారా కేటాయించనున్నట్లు ప్రకటించింది.ఈ పథకంలో భాగంగా పోచారం, బండ్లగూడ, మేడ్చల్ మల్కాజ్‌గిరి వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న ప్రాంతాల్లో ఉన్న ఫ్లాట్లను ప్రజలకు అందుబాటులోకి తీసుకొచ్చారు. 1ఃఊఐ, 2ఃఊఐ ఫ్లాట్లు వివిధ విస్తీర్ణాల్లో అందుబాటులో ఉండగా.. సామాన్య మధ్యతరగతి కుటుంబాలకు అనుకూలంగా ధరలను నిర్ణయించారు. మొత్తం 289 ఫ్లాట్స్‌ను ఈ వేలం ద్వారా విక్రయించనున్నట్లు టీజీఆర్ఎస్సీఎల్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ గౌతమ్ ఓ ప్రకటనలో తెలిపారు. 1ఃఊఐ ఫ్లాట్ల విస్తీర్ణం సుమారు 523 నుంచి 645 చదరపు అడుగులు కాగా.. వాటి ధరలు రెగ్యూలర్ ఫ్లాట్స్‌కు సుమారు రూ. 13 లక్షల నుంచి రూ. 18 లక్షల వరకు నిర్ణయించారు. అలాగే 2ఃఊఐ ఫ్లాట్లు 761 చదరపు అడుగుల విస్తీర్ణంతో.. రెగ్యులర్ ఫ్లాట్ల ధరలు రూ.19 లక్షలుగా నిర్ణయించారు. ఇక మోడల్ ఫ్లాట్ల ధరలు ఒక చదరపు అడుగుకి రూ.2750 నుంచి రూ. 2500లుగా నిర్ణయించారు.. డబుల్ బెడ్రూం ఫ్లాట్స్‌కు ఒక చదరపు అడుగుకి రూ.3200లుగా నిర్ణయించారు. ప్రతి ఫ్లాట్‌కు అవసరమైన అన్ని ప్రాథమిక సదుపాయాలతో పాటు పార్కింగ్ సౌకర్యం కూడా కల్పించినట్లు తెలిపారు. ఫ్లాట్ల కేటాయింపు పూర్తిగా ఆన్‌లైన్ లాటరీ విధానంలో జరగనుంది. ఆసక్తి ఉన్న అభ్యర్థులు జనవరి 31వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దరఖాస్తుల స్వీకరణ అనంతరం ఫిబ్రవరి 4 మరియు 5 తేదీల్లో లైవ్ లాటరీ డ్రా నిర్వహిం చనున్నారు. ఈ లాటరీ డ్రాను యూట్యూబ్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేయనుండటంతో.. పూర్తి పారదర్శకత ఉంటుందని అధికారులు స్పష్టం చేశారు. దరఖాస్తు సమయంలో దరఖా స్తుదారుడి ఆదాయం నెలకు.. 1ఃఊఐ ఫ్లాట్లకు రూ. 35,000, ఫ్లాట్లకు రూ. 50,000గా నిర్ణయించారు. వీటితో పాటు.. నో హౌస్ సర్టిఫికేట్ ను డిమాండ్ డ్రాఫ్ట్‌తో పాటు.. ప్రాజెక్ట్ సైట్ లో సమర్పిం చాల్సి ఉంటుంది. దరఖాస్తుదారు, వారి కటుంబ సభ్యులకు కొత్త జీహెచ్ఎంసీ పరిధిలో ఇల్లు లేదా ప్లాట్ ఉండకూడదని కండీషన్ పెట్టారు. వీటితో పాటు.. దరఖాస్తుదారుడు ఒక కుటుంబం నుంచి ఒక్క దరఖాస్తు మాత్రమే సమర్పించాలి. ఆస్తిని ఇతరులకు బదిలీ చేయడానికి తప్పనిసరిగా లాక్ ఇన్ పిరియడ్ 5 ఏళ్ల వరకు ఉంటు ందన్నారు.ఇక రిజిస్ట్రేషన్



చేసుకునే వారు సింగిల్ బెడ్రూం ఫ్లాట్స్ కు టోకెన్ అడ్వాన్స్ రూ.లక్ష.. డబుల్ బెడ్రూం ఫ్లాట్స్‌కు టోకెన్ అడ్వాన్స్ రూ.2 లక్షలు చెల్లించాల్సి ఉంటుంది. దీనికి గడువు జనవరి 31 సాయంత్రం 5 గంటల వరకు ఇచ్చారు. లాటరీలో ఎంపిక కాకపోయిన వారికి ఈ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తామని ప్రకటించి ంది.ఇక ఈ ఫ్లాట్లు నగరంలోని ఐటీ కారిడార్లు, ాఖీఖీ, మెట్రో, విద్యాసంస్థలు, ఆసుపత్రులకు సమీపంలో ఉండటం ప్రత్యేక ఆకర్ష ణగా నిలుస్తోంది. స్వగృహ వెబ్‌సైట్ ద్వారా పూర్తి వివరాలు తెలుసు కోవచ్చని.. సందేహాల కోసం హెల్ప్‌లైన్ నంబర్లను కూడా అందుబా టులో ఉంచామని అధికారులు తెలిపారు. మొత్తంగా చూస్తే... పెరుగుతున్న రియల్ ఎస్టేట్ ధరల మధ్య ప్రభుత్వ ఆధ్వర్యంలో నమ్మకమైన గృహావకాశం పొందే అవకాశంగా ఈ స్వగృహ ఫ్లాట్ల విక్రయం నిలవనుంది. సొంతింటి కలతో ఎదురుచూస్తున్న అనేక కుటుంబాలకు ఇది ఒక మంచి అవకాశంగా మారిందని చెప్పవచ్చు.

# వెలుగుమట్ల బాధితుల కోసం రోడ్డెక్కిన కవిత పోరాటం - ఖమ్మంలో ఉద్రిక్తత

ఖమ్మం, మార్చి 9 : ఖమ్మం నగరంలోని వెలుగుమట్ల బాధితుల పక్షాన నిలుస్తూ తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత చేపట్టిన ఆందోళన ఉద్రిక్తతకు దారితీసింది. నగరంలోని జెడ్పీ సెంటర్ వద్ద బాధితులతో కలిసి ఆమె బైఠాయించడంతో భారీగా నిరసన వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఖమ్మం ఆర్డీవో కవితతో చర్చలు జరిపినప్పటికీ, ఆమె తన పట్టు వీడలేదు. జిల్లా కలెక్టర్ స్వయంగా ఇక్కడికి వచ్చి, వెలుగుమట్ల బాధితులకు వారు గతంలో ఉన్న చోటే ఇంటి పట్టాలు మరియు ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని హామీ ఇచ్చే వరకు ఈ ఆందోళన విరమించే ప్రసక్తే లేదని ఆమె తెగేసి చెప్పారు.ఈ సందర్భంగా కవిత స్థానిక మంత్రులపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థుల పుస్తకాలతో సహా ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేయడం అత్యంత అమానుషమని ఆమె మండిపడ్డారు. ఒక ఆడబిడ్డ ఏడిస్తేనే ఇంటికి మంచిది కాదు, అలాంటిది ఇంతమంది మహిళల ఆవేదన చూస్తుంటే కడుపు తరుక్కుపోతోంది. ఈ పేదల ఉసురు ఖచ్చితంగా ప్రభుత్వానికి, రాజకీయ నాయకులకు తగులుతుంది అని ఆమె హెచ్చరించారు. రాష్ట్రంలో పేదల ఇళ్లపైనే జులుం నడుస్తోందని, పెద్దల భవనాల జోలికి వెళ్లని బుల్డోజర్లు పేదల ఇళ్ల మీదకు రావడం రాజ్యాంగాన్ని కూనీ చేయడమేనని ఆమె విమర్శించారు. గతంలో వెలుగుమట్ల ఇళ్లను కూల్చే ప్రయత్నం చేసిన బీఆర్ఎస్ పార్టీ ఇప్పుడు భోజనాలు, హెల్త్ క్యాంపులు పెడుతూ తమ పాపాలను కడుక్కునే ప్రయత్నం చేస్తోందని కవిత ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. బాధితుల ఆవేదనను కొన్ని రాజకీయ పార్టీలు కేవలం ఒక ఎగ్జిబిషన్ లా చూసి వెళ్తున్నాయని, కానీ తాను మాత్రం సమస్య పరిష్కారం అయ్యే వరకు ఇక్కడి నుండి కదిలేది లేదని స్పష్టం చేశారు. బాధితులను ఒక కొట్టంలో వేసినట్లు ఇక్కడకు తెచ్చి పడేశారని, కనీసం మహిళలకు కనీస వసతులు కానీ, ఆరోగ్య శిబిరాలు కానీ ఏర్పాటు చేయకపోవడం దారుణమని ధ్వజమెత్తారుజిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నప్పటికీ ఎవరికీ బాధితుల కష్టాలు పట్టడం లేదని, కనీసం జిల్లా కలెక్టర్ కూడా ఇప్పటి వరకు బాధితులను పరామర్శించకపోవడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనమని కవిత విమర్శించారు. మా డిమాండ్ ఒక్కటే.. ఎక్కడైతే పేదల ఇళ్లను నేలమట్టం చేశారో, అదే స్థలంలో వారికి కొత్త ఇళ్లు కట్టించి ఇవ్వాలి. వేరే చోటికి వెళ్లమంటే మేము ఒప్పుకోము అని ఆమె డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ జేఏసీలు, ధర్మ సమాజ్ పార్టీ , ప్రజా సంఘాలతో కలిసి సమగ్ర కార్యాచరణతో ఈ పోరాటాన్ని ముందుకు తీసుకెళ్తామని ఆమె ప్రకటించారు. వెలుగుమట్లలో ఇళ్ల కూల్చివేతల బాధితులను తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఇవాళ పరామర్శించారు. ఇళ్లు కోల్పోయి కన్నీరు పెట్టుకుంటున్న మహిళలను చూసి ఆమె చలించిపోయారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ఆడబిడ్డల దుఃఖం, వారి కన్నీళ్లు ప్రభుత్వానికి మంచిది కాదని హెచ్చరించారు."నేను టూరిస్ట్‌ను కాదు. మీ సమస్యకు పరిష్కారం చూపేవరకూ ఇక్కడే ఉండి పోరాడతా" అని కవిత బాధితులకు భరోసా ఇచ్చారు. జిల్లా కలెక్టర్, మంత్రులు తక్షణమే వెలుగుమట్లకు వచ్చి బాధితులతో మాట్లాడి, వారి సమస్యలకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. పేదల ఇళ్లపై బుల్డోజర్లు పంపడం అన్యాయమని మండిపడ్డారు. కొన్ని రాజకీయ పార్టీలు ఈ దుఃఖాన్ని కూడా రాజకీయం కోసం వాడుకుంటున్నాయని ఆమె ఆరోపించారు.గతంలో బీఆర్ఎస్ వాళ్లు కూడా ఇళ్లు కూల్చడానికి ప్రయత్నాలు చేశారని కవిత అన్నారు. ఎక్కడైతే ఇళ్లు కూల్చివేశారో అక్కడే తిరిగి స్థలాలు ఇచ్చి, ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు. బాధితులకు న్యాయం జరిగే వరకు, సమస్యకు శాశ్వత పరిష్కారం దొరికేంత వరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తానని కవిత స్పష్టం చేశారు.

# తరిగిపోతున్న రైతు సహకార సంఘాలు



ఉమ్మడి రాష్ట్రంలో 12 వేల సహకార సంఘాలు, 27 జిల్లా బ్యాంకులు ఉండేవి. 1973లో వయబిలిటీ ప్రోగ్రాం ద్వారా నష్టాల్లో ఉన్న 6000 సంఘాలను రద్దు చేశారు. ఇక 1984లో ఎన్.టి.రామారావు తీసుకొ చ్చిన సింగిల్ విండో సిస్టమ్ వల్ల 6000 నుంచి 4610 సంఘాలకు కుదించారు. జిల్లాల సెంట్రల్ బ్యాంకులను 23కు విలీనం చేశారు. అంటేసంఘాలు తరిగిపోయాయి.ఇంకాతరిగిపోతున్నాయి. బ్యాంకు లు మాత్రం అదే విధంగా కొనసాగుతున్నాయి. ఇది ఎందుకు జరిగి ంది?నాబార్డు అధికారులు ప్రత్యేకంగా కమిటీల ద్వారా ఇచ్చిన సిఫారసులను చూస్తే, అసలు విషయాన్ని దాచిపెట్టి సంఘాలు నష్టాల్లో ఉన్నాయి కనుక రద్దు కాబడుతున్నాయని నమ్మబలుకుతున్నారు. ఇందుకు కారణం కమిటీలలో మెజారిటీ భాగం బ్యాంకు అధికారులే ఉండటం గమనించదగ్గ విషయం. అసలు నష్టాలకు కారణం స్పష్టంగా కనిపిస్తున్నప్పటికీ దాన్ని తొక్కిపెట్టి మిగిలిన రాజకీయ కారణాలను తెర మీదకి తీసుకొచ్చారు. మొదటి నుంచి మనం చెబుతు న్నది, కనిపిస్తున్నది ఒకటే. అది అకౌంటింగ్ సిస్టమ్. ఇది సరిగా లేనందువల్ల వచ్చిన వడ్డీ అంతా బ్యాంకు వారు తమ అప్పుల ఖాతాకు జమ చేసుకోవడం వలన సంఘాలు ఇన్‌బ్యాలెన్స్‌కి చేరుకుని నష్టాలపా లవుతున్నాయి. ఈ విషయాన్ని ప్రభుత్వం గుర్తించే ప్రయత్నమే చేయడం లేదు. కాగా సంఘాల్లో సిబ్బంది అధికంగా ఉన్నారని, జీతాలు ఎక్కువ తీసుకుంటున్నారని, ఇవి నాబార్డు నిబంధనలకు లోబడి లేవని కుంటి సాకులు చెబుతూ సహకార ఉద్యమానికి తూట్లు పొడుస్తున్నారు. వైద్యనాథన్ సిఫారసులకు ముందే ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న 4,610 సంఘాలను 2795 సంఘాలుగా కుదించారు. దరిమిలా వైద్యనాథన్ ప్యాకేజ్ ద్వారా 1850 కోట్ల రూపాయల నిధులు సహకార సంఘాలు ఇవ్వడం జరిగింది.

ఈ మొత్తం అంతా సహకార సంఘాల బాకీలను డిసిసిబిలు జమ చేసుకొని మిగిలిన మొత్తాన్ని ఫ్లెక్సీ డిపాజిట్లుగా బ్యాంకుల్లో మదుపు చేసుకున్నారు. ఆ మొత్తం నుంచి సంఘాలు వ్యాపారం చేసుకోవడానికి ఇమ్మని అడిగితే×మీరు బిజినెస్ డెవలప్‌మెంట్ ప్లాన్‌లు ఇవ్వండి, మీకు మంజూరు చేస్తాం అని డిసిసిబి నుండి ఆప్కాబు వరకు ఒకే పాట పాడేవారు. కానీ స్టేట్ లెవెల్ ఇంప్లిమెంటేషన్ కమిటీ (ఎస్.ఎల్.ఐ.సి) వారు మాత్రం ఒక తీర్మానం చేసుకుని ఆ తీర్మానం ద్వారా ఫ్లెక్సీ డిపాజిట్‌లో ఉన్న సొమ్మును బ్యాంకులకు దఫదఫాలుగా మొత్తం జమ చేసుకున్నారు. ఆ మొత్తం సొమ్మును వారి సిబ్బంది జీతాలకే వాడుకున్నారు. గట్టిగా అడిగిన అధ్యక్షులు లేకపోవడం వలన మొత్తం ఫ్లెక్సీ డిపాజిట్లు బ్యాంకుల పరం అయిపోయాయి. రీఫైనాన్సు సదుపాయం లేకుండా పోయిన పరిస్థితి నుండి×వైద్యనాథన్ ప్యాకేజీ 1850 కోట్ల రూపాయల వల్ల 11 సెంట్రల్ బ్యాంకులు మామూలు స్థితికి వచ్చాయి. దరిమలా రాష్ట్ర విభజన జరిగిన తర్వాత ఏపీకి 13 జిల్లా బ్యాంకులు 2051 సహకార సంఘాలు ఉన్నాయి. నేటి తాజా పరిస్థితి చూస్తే 2051 సహకార సంఘాలకు కేవలం వందల సంఖ్యలో మాత్రమే సంఘాలు నిలదొక్కుకున్నాయి. మిగిలినవి నష్టాలబాటలో ఉన్నట్టుగా కనిపిస్తున్నాయి. ఇందులో పని చేస్తున్న ఉద్యోగులకు ప్రభుత్వం విడుదల చేసిన జీవోల ప్రకారం వేతనాలు ఇవ్వడానికి బ్యాంకులు అడ్డంకి చెబుతున్నాయి. జీవో జారీ చేసి 6 సంవత్సరాలు గడిచినప్పటికి బ్యాంకులు డి.ఎల్.ఎస్.ఎఫ్ ను ఈనాటికీ ఏర్పాటు చేయలేదు. ప్రభుత్వం ఇచ్చిన జీవోను అమలుపరచడానికి ముందుకు రావడం లేదు. ఉద్యోగులు జీవో అమలు కోసం సంవత్సరాల తరబడి ఆందోళన చేస్తూనే ఉన్నారు. 1964 చట్టం ప్రకారం సహకార రంగంలోని మూడంచెలు సెక్షన్116కు లోబడి సిబ్బంది నియామకాలు, వేతనాలు వగైరా సర్వీసు నిబంధనలు వుంటాయి. బ్యాంకులకు లేని ఆంక్షలను సంఘాలకు పెట్టి నష్టాల ఊబిలోకి ఎందుకు నెడుతున్నారు? ఇప్పటికి 13 జిల్లా బ్యాంకుల్లో మూడు జిల్లా బ్యాంకులు మాత్రమే పరవాలేదనేలా ఉన్నాయి. మిగిలిన 10 జిల్లాల బ్యాంకులు రిజర్వ్ బ్యాంక్ లైసెన్స్ రద్దుకు సిద్ధంగా ఉన్నాయి.

అయినప్పటికీ, వాటికి ప్రభుత్వం మద్దతు ఇస్తున్నది. ఇది సరైన విధానం కాదు. బ్యాంకులతో సమానంగా సహకార సంఘాలను కూడా పరిగణించాలి. సహకార సంఘాలకు ఆర్థిక వెసులుబాటు కల్పించాలి. అలాగే ఆ సంఘాల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇచ్చిన జీవోలు అమలుపరిచి 2019, 2024 వేతన సవరణ పూర్తిచేసి, మెరుగైన గ్రాట్యుటీ విధానాన్ని అమలు చేయాలి. సహకార సంఘాలు ప్రభుత్వ పథకాలను రైతులకు నేరుగా చేరవేసే, సేవలందించే సాధనాలు. కనుక సంఘానికి ప్రభుత్వం మెరుగైన ఆర్థిక వసతులు కల్పిస్తే రైతులకు సేవ చేసినట్లు అవుతుంది. ప్రభుత్వం ఈ సున్నితమైన విషయాన్ని గుర్తించి ఆ దిశగా సహకార ఉద్యమాన్ని, వ్యవస్థను కాపాడాల్సిన అవసరం ఎంతైనా వుంది.

# ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికా కార్యక్రమానికి రాష్ట్ర రవాణా మంత్రి, జిల్లా కలెక్టర్

**సిద్దిపేట మార్చి 09 నేటి మనదేశమ్ :** హుస్నాబాద్ మున్సిపల్ కార్యాలయం సమావేశం మందిరంలో జిల్లా కలెక్టర్ కే. హైమవతి అధ్యక్షతన జరిగిన హుస్నాబాద్ మండల ప్రజాపాలన-ప్రగతి ప్రణాళికా కార్యక్రమానికి రాష్ట్ర రవాణా మరియు బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిధిగా విచ్చేసి హుస్నాబాద్ మండల స్థాయి అధికారులు, గ్రామపంచాయతీ సర్పంచులు, పంచాయతీ కార్యదర్శిలకు ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం నిర్వహన పై మార్గ నిర్దేశం చేశారు, ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు మార్చ్ 6 నుండి జూన్ 12 వరకు 99 రోజుల ప్రజా పాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మండల స్థాయిలో వికేంద్రీకరిస్తూ, గ్రామస్థాయిలో కేంద్రీకరిస్తూ రూపొందించడం జరిగిందని అన్నారు. గ్రామ సర్పంచులు, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శిలు, మండల స్థాయి అధికారులు అందరూ సమన్వయంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ హుస్నాబాద్ మండలంలో అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. గ్రామ, మండల, నియోజకవర్గ,, జిల్లా మరియు రాష్ట్రస్థాయిలలో ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. పరిసరాల పరిశుభ్రత పైళ్ళ క్లియరెన్స్, ఆరోగ్య సంరక్షణ కార్యక్రమాలు, సురక్షితంగా చేరుకోండి, సంక్షేమ కార్యక్రమాలు, పిల్లల భద్రత, డ్రగ్స్ కు నో, వ్యవసాయ సంబంధ కార్యక్రమాలు, విద్యాసంబంధ కార్యక్రమాలు, యువత, క్రీడలు, మహిళల అభివృద్ధి, సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ ఈ ప్రత్యేక పది అంశాలతో పాటుగా 99 రోజుల కార్యాచరణ పకడ్బందీగా అమలు చేసి ప్రజలకు మేలు చేయాలని అన్నారు. ముఖ్యంగా వేసవికాలంలో గ్రామాల్లో త్రాగునీరు సమస్య రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సర్పంచులు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులు అన్ని త్రాగునీటి వనరులను పరిశీలించి అవసరమైన ముందస్తు ఏర్పాట్లను చేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కార్యక్రమం ద్వారా మంజూరై వివిధ నిర్మాణ స్థాయిలలో ఉన్నా ఇండ్ల నిర్మాణంపైప్రత్యేక శ్రద్ధ తీసుకొని అన్ని



త్వరగా నిర్మాణం పూర్తయి గృహప్రవేశాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని, హుస్నాబాద్ ప్రజలకు వైద్య సేవల కోసం ప్రభుత్వంచే ప్రత్యేక జీవో తీసుకువచ్చానని ప్రైవేటు సురభి, ఆర్విఎం మెడికల్ కళాశాలలు, సిద్దిపేట ప్రభుత్వం మెడికల్ కళాశాల వారిచే హుస్నాబాద్ ప్రాంత ప్రజలకు ప్రత్యేక వైద్య సేవలు అందించేందుకు పీహెచ్సీల ద్వారా ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య పరీక్షలు నిర్వహించాలని, అవసరమైన వారిని ఆయా మెడికల్ కళాశాలకు తీసుకువెళ్లి వైద్య సేవలు అందించాలని అన్నారు. ప్రస్తుతం ఉన్నత స్థానాల్లో ఉన్న వారందరూ మంచిగా చదువుకోవడం వలననే ఆ స్థాయికి ఎదిగారని, గ్రామాలలో బడిఈడూ పిల్లలెవరు బడి బయట ఉండకుండా ప్రభుత్వ బడులలో చేర్పించాలని, సర్పంచులు, వార్డు సభ్యులు, విద్యాశాఖ అధికారులు, హెచ్ఎంలు ప్రభుత్వ పాఠశాలలో ఎన్రోల్మెంట్ పెంచాలని అన్నారు. ప్రస్తుతం హుస్నాబాద్ మండలంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉన్న 1700 మంది విద్యార్థుల సంఖ్యను 2500 పెంచాలని సూచించారు, అత్యధిక విద్యార్థుల ఎన్రోల్మెంట్ జరిగే ప్రభుత్వ పాఠశాలలలో మౌలిక వసతులను పెంపొందిస్తామని తెలిపారు. విద్యార్థులను చేర్పించి ప్రైవేటు పాఠశాలల బస్సులు రాని గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక సూపిస్తానన్నారు. విద్యతో పాటు క్రీడలలో విద్యార్థులను ప్రోత్సహించాలని, హుస్నాబాద్ లో ఇప్పటికే క్రీడల కిట్స్ అందించామని, స్టేడియం నిర్మించామని, క్రీడల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల బారిన యువత పడకుండా ప్రజా ప్రతినిధులు, అధికారులు సంయుక్తంగా కృషి చేయాలన్నారు. పంట మార్పిడి చేస్తే అధిక దిగుబడులను సాధించవచ్చు అని వరికి ప్రత్యామ్నాయంగా ఉద్యానవన పంటలు ముఖ్యంగా ఆయిల్ ఫామ్ పంటలలో రైతులను ప్రోత్సహించాలన్నారు. మహిళల అభివృద్ధికి ఆర్టీసీ ఉచిత ప్రయాణం, బ్యాంకు లింకేజీ రుణాలు, ఇందిరా మహిళా శక్తి తదితర కార్యక్రమాలు అమలు చేస్తున్నామని అవి మహిళలకు సమర్థవంతంగా అందేలా చూడాలని అన్నారు. పాత ఇజిఎస్ పేమెంట్స్ వెంటనే అందించాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ అతిముఖ్యమైనదని, ప్రజల ఆరోగ్యాన్నిహరించే ప్లాస్టిక్ బదులుగా 13 ఐటమ్స్ తో కూడిన స్టీల్ బ్యాంకులను అన్ని స్వయం సహాయ సంఘాలకు అందించడం జరిగిందని వాటిని కచ్చితంగా ఉపయోగించేలా ప్రజా ప్రతినిధులు, అధికారులు పర్యవేక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమం చాలా దోహదం చేస్తుందని, నూతనంగా ఎన్నికైన సర్పంచులు, వార్డు మెంబర్లకు ఇది చక్కని అవకాశమని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆదేశాల మేరకు సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా సాహాస్ స్వచ్ఛంద సంస్థ వారు హుస్నాబాద్ మండలంలోని 17 గ్రామ పంచాయతీలకు మంత్రి గారి చేతుల మీదుగా ఉచితంగామైక్ సెట్ లను అందించారు.

## ప్రజావాణికి 14 ఫిర్యాదులు



**నారాయణపేట మార్చి09 (నేటి మన దేశమ్ ప్రతినిధి )** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలనీ జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫణింధర్ రెడ్డి,అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 14 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీను వివిధ శాఖల అధికారులు ఆర్ . డి.ఓ.రామచందర్ తదితరులు పాల్గొన్నారు

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి: ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, మార్చి 09 (నేటి మనదేశమ్):** మహిళలు అన్ని రంగాల్లో ముందుండి విజయాలు సాధించాలని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గౌతమ్‌నగర్‌లో మాజీ కార్పొరేటర్ సునీత రాము యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుమారు 500 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం ఆనందంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళలు మగవారికి దీటుగా అన్ని రంగాల్లో ముందుండి విజయ దుందుభి మ్రోగించాలని పిలుపునిచ్చారు. ధైర్యం, మనోధైర్యంతో ముందుకు సాగితే మహిళలు ఏ రంగంలోనైనా విజయాలను సాధించగలరని అన్నారు.రాష్ట్రంలో మహిళల సాధికారతకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడుతోందని, మహిళలు కూడా వివిధ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ విజయవంతం చేస్తున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సునీత రాము యాదవ్, స్థానిక మహిళలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## డ్రైనేజీ సమస్య శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు..



**జూబ్లీహిల్స్ మార్చి 09 (నేటి మన దేశమ్ ప్రతినిధి)** నాలాలు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ లైన్లు, మాన్‌హోల్‌ల వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ జీహెచ్ఎంసీ అధికారులకు ఆదేశించారు. సోమవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని అమీర్ పేట్, అంబేద్కర్ నగర్, బీఎస్ ఎన్ ఎల్ కార్యాలయం, కృష్ణానగర్, వెంకటగిరి, రహమత్ నగర్ చాపల మార్కెట్ నాలాల పారిశుధ్యం, డ్రైనేజ్ సమస్యల పరిష్కారానికి ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ ప్రియాంక ఆలా తో పాటు జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి పరిశీలించారు. అనంతరం అయన మాట్లాడుతూ.. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా నాలాల శుభ్రపరిచే పనులు, డ్రైనేజ్ వ్యవస్థ సక్రమంగా పనిచేసేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో రహమత్ నగర్ మాజీ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి, నగర కాంగ్రెస్ నాయకుడు భవాని శంకర్, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, జీహెచ్ఎంసీ అధికారులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రతకు పటిష్ట చర్యలు...జిల్లా కలెక్టర్ కె. హరిత



**ఆసిఫాబాద్, మార్చి 09 (నేటి మనదేశమ్):** ఎన్నికలలో ఉపయోగించే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలను భద్ర పర్చిన గోదాశీ వద్ద పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఈ. వి.యం. బద్ర పర్చిన గోదాంను అదనపు కలెక్టర్ రెవెన్యు ఎం. డెవిడ్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిదులతో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగ కలెక్టర్ మాట్లాడుతు గోదాం వద్ద 24గంటల పాటు పోలిస్ బందోబస్తు కల్పించడం జరుగుతుందని 24గంటల పాటు సి సి కెమెరాల పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమములో ఎన్నికల విభాగం అధికారులు శ్యాంలాల్, ముసాఫిర్ హుస్సేన్,వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ మోసలకు గురైతే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలి

**సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ**

**నర్సింగ్ విద్యార్థినులకు సైబర్ నేరాల నివారణ పై అవగాహన**




**జగిత్యాల, మార్చి 09(నేటి మన దేశమ్ ప్రతినిధి):**:సైబర్ మోసలకు గురైతే వెంటనే 1930కి ఫిర్యాదు చేయాలని సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని ప్రభుత్వ మహిళా నర్సింగ్ కళాశాలలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సైబర్ క్రైమ్ డీఎస్పీ వెంకటరమణ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులకు సైబర్ భద్రతపై సూచనలు ఇచ్చారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ మహిళలు, ముఖ్యంగా విద్యార్థినులు సోషల్ మీడియా వేదికల ద్వారా జరుగుతున్న వివిధ రకాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సైబర్ స్టాకింగ్, సైబర్ బుల్లీయింగ్ వంటి సమస్యలు ఇటీవలి కాలంలో పెరుగుతున్నాయని, సోషల్ మీడియా లేదా మెసేజింగ్ యాప్స్ ద్వారా అసభ్యకరమైన సందేశాలు పంపడం, వేధించడం, బెదిరించడం వంటి చర్యలు సైబర్ నేరాల పరిధిలోకి వస్తాయని వివరించారు. ఇలాంటి ఘటనలు ఎదురైనప్పుడు భయపడకుండా వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలని సూచించారు.అలాగే ఫేక్ సోషల్ మీడియా ప్రొఫైల్‌ల ద్వారా జరుగుతున్న మోసాలపై కూడా అవగాహన కల్పించారు. ఇతరుల పేరుతో నకిలీ ఖాతాలను సృష్టించి డబ్బులు అడగడం, వ్యక్తిగత వివరాలు సేకరించడం వంటి ఘటనలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. అందువల్ల సోషల్ మీడియాలో తెలియని వ్యక్తులతో వ్యక్తిగత వివరాలు పంచుకోవద్దని సూచించారు. విదేశాల్లో ఉద్యోగం, గిఫ్ట్ పంపిస్తున్నామని చెప్పి డబ్బులు అడిగే మోసాలకు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలని తెలిపారు.అదేవిధంగా ఫిషింగ్ లింకులు పంపించి డేటా దొంగిలించడం, ఓటీపీలు తీసుకోవడం వంటి సైబర్ మోసాల గురించి కూడా వివరించారు. సోషల్ మీడియా ఖాతాలకు బలమైన పాస్‌వర్డ్‌లు ఉపయోగించడం, ప్రైవసీ సెట్టింగ్స్‌ను సరిచేసుకోవడం, అనుమానాస్పద లింకులను క్లిక్ చేయకపోవడం వంటి భద్రతా చర్యలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.సైబర్ మోసాలకు గురైనప్పుడు వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు కాల్ చేయాలని, అలాగే https://cybercrime.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదు నమోదు చేయవచ్చని తెలిపారు. బాధితులు ఆలస్యం చేయకుండా వెంటనే సమాచారం అందిస్తే మోసపోయిన డబ్బులను తిరిగి పొందే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు.కార్యక్రమం అనంతరం విద్యార్థినులు అడిగిన వివిధ సందేహాలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. సైబర్ నేరాల నివారణకు ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా ఉండాలని సూచిస్తూ విద్యార్థినులతో సైబర్ క్రైమ్ అవగాహన ప్రతిజ్ఞ చేయించారు. సైబర్ భద్రతపై అవగాహన పెంచేందుకు పోస్టర్ ప్రెజెంటేషన్ కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో టౌన్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, సైబర్ క్రైమ్ ఎస్.ఐ లు కృష్ణ, దినేష్, టౌన్ ఎస్.ఐ సుప్రియా, కళాశాల సిబ్బంది, కళా బృంద సభ్యులు, సుమారు 250 మంది నర్సింగ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## వ్యాపారాలతోనే యువతకు ఉపాధి : ఎమ్మెల్యే నవీన్ యాదవ్



**జూబ్లీహిల్స్ మార్చి 09 (నేటి మన దేశమ్ ప్రతినిధి)** వ్యాపార రంగం అభివృద్ధి చెందితేనే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, యువతకు ఉద్యోగాలు లభిస్తాయని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ అన్నారు. జూబ్లీహిల్స్ రోడ్ నెంబర్--36లో నూతనంగా ఏర్పాటు చేసిన వాసవి గోల్డ్ అండ్ డైమండ్స్ షోరూమ్ ప్రారంభానికి ముఖ్య అతిధిగా జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం షాపు యజమాని ఎమ్మెల్యే ను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వ్యాపార రంగం అభివృద్ధి చెందితేనే స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, యువతకు ఉద్యోగాలు లభిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజలు, నాయకులు, తదితరులు,పాల్గొన్నారు..

## రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం,అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

**మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ**

**గల్ఫ్ మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా ప్రొసీడింగ్స్ అందజేత**



**జగిత్యాల, మార్చి 09(నేటి మన దేశమ్ ప్రతినిధి):**;రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తెలిపారు.జిల్లాలో మైనారిటీ మహిళల ఆర్థిక స్వావలంబనను ప్రోత్సహించేందుకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడంతో పాటు గల్ఫ్ దేశాల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం తరఫున ఎక్స్‌గ్రేషియా సహాయం అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గతో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ లు లబ్దిదారులకు కుట్టు మిషన్లను పంపిణీ చేసి, గల్ఫ్ దేశాల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా సహాయానికి సంబంధించిన ప్రొసీడింగ్స్‌ను అందజేశారు.రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం మైనారిటీల సంక్షేమం మరియు అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. మైనారిటీ మహిళలు ఆర్థికంగా బలపడేలా స్వయం ఉపాధి అవకాశాలను కల్పించేందుకు ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. మహిళలు తమ ప్రతిభను ఉపయోగించి స్వయం ఉపాధి పొందేలా కుట్టు మిషన్ల పంపిణీ చేపడుతున్నామని చెప్పారు.కుట్టు మిషన్ల ద్వారా మహిళలు తమ ఇంటి వద్ద నుంచే ఉపాధి పొందుతూ కుటుంబ ఆర్థిక స్థితిని మెరుగుపరుచుకోవచ్చన్నారు. మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి పునాది అని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ మహిళల అభివృద్ధికి అనేక పథకాలను అమలు చేస్తోందని తెలిపారు.గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లిన వారు అనుకోని పరిస్థితుల్లో మరణించినప్పుడు వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటాయని ఆయన అన్నారు. అలాంటి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచి రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా సహాయాన్ని అందజేస్తోందన్నారు. ఈ సహాయం ద్వారా బాధిత కుటుంబాలకు కొంత ఆర్థిక భరోసా కలుగుతుందని తెలిపారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను గ్రామ స్థాయిలో ప్రజలకు చేరేలా కృషి చేయాలని ఆదేశించారు.ప్రభుత్వం లక్ష్యం సమాజంలోని ప్రతి వర్గం అభివృద్ధి చెందేలా చేయడం అని పేర్కొన్నారు. మైనారిటీల విద్య, ఉపాధి, స్వయం ఉపాధి రంగాల్లో మరింత ప్రోత్సాహం అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళలు ధైర్యంగా ముందుకు వచ్చి స్వయం ఉపాధి ద్వారా తమ కుటుంబాల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునిచ్చారు.జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూజిల్లాలో మైనారిటీ మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా బలపడాలని ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నదన్నారు. కుట్టు మిషన్ల పంపిణీ ద్వారా మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు.మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ ప్రతిభను ప్రదర్శిస్తూ ఆదాయం పొందాలని సూచించారు. ఇంటి వద్ద నుంచే ఉపాధి పొందే అవకాశంగా కుట్టు పనిని అభివృద్ధి చేసుకోవచ్చన్నారు. స్వయం ఉపాధి ద్వారా కుటుంబ ఆర్థిక స్థితి మెరుగుపడటంతో పాటు మహిళలకు గౌరవం కూడా పెరుగుతుందని తెలిపారు.గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లి అనుకోని పరిస్థితుల్లో మరణించిన వారి కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని చెప్పారు. బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా సహాయం అందజేయడం ద్వారా వారికి కొంత ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు.జిల్లాలో అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. ప్రజలు కూడా ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకుని తమ జీవితాలను మెరుగుపరుచుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా మైనారిటీ అధికారి చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి, స్థానిక ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.



# సెలబ్రేషన్స్ రెస్టారెంట్ బ్రాంచ్‌లపై ఐటి పంజా




**విశాఖపట్నం, మార్చి 09 (నేటి మనదేశమ్) :** నగరంలోని ప్రముఖ రెస్టారెంట్ చైన్ 'సెలబ్రేషన్స్'పై ఆదాయపు పన్ను శాఖ అధికారులు ఆదివారం ఉదయం పంజా విసిరారు. పన్ను ఎగవేత ఆరోపణల నేపథ్యంలో నగరంలోని నాలుగు ప్రధాన కేంద్రాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించడం వ్యాపార వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. ఆదివారం ఉదయం 11 గంటల సమయంలో ప్రారంభ మైన ఈ సోదాలు రాత్రి వరకూ కొన సాగుతున్నాయి. ఐటి శాఖకు చెందిన ప్రత్యేక బృందాలు సెలబ్రేషన్స్ రెస్టారెంట్‌కు చెందిన అక్కయ్యపాలెం, మధుర వాడ, ఎన్ఎడి జంక్షన్, పెందుర్తి బ్రాంచిల్లో తనిఖీలు చేపట్టాయి. కేవలం భౌతిక రికార్డులే కాకుండా, రెస్టారెంట్ ఉపయోగిస్తున్న బిల్లింగ్ సాఫ్ట్‌వేర్, ఒక ప్రత్యేక యాప్ సర్వర్‌ను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. విచారణలో విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చినట్లు సమాచారం. భారీ మొత్తంలో ఫుడ్ డెలివరీలు, సేల్స్ జరుగు తున్నప్పటికీ వాటికి సంబంధించిన డిజిటల్ డేటాను రికార్డుల నుంచి ఉద్దేశ పూర్వకంగా తొలగించినట్లు అధికారులు గుర్తించారు. కస్టమర్లు ఆన్‌లైన్ ద్వారా చేసిన చెల్లింపుల లెక్కలు చూపిస్తూ, నేరుగా నగదు రూపంలో ఇచ్చిన ఆదాయాన్ని లెక్కల్లో చూపకుండా పక్కదారి పట్టించినట్లు ప్రాథమికంగా నిర్ధారించారు.

# విరబూసిన కాఫీ పూలు



**చింతపల్లి, మార్చి 09 (నేటి మనదేశమ్) :** మన్యం కాఫీ తోటలు పూల పరిమళాలతో ఆకట్టుకుంటున్నాయి. ఈ ఏడాది మార్చి ప్రారంభంలోనే కాఫీ తోటలు పూతకొచ్చాయి. చిన్నగెడ్డ, రౌరింతాడ, పెద్దగెడ్డ, లంబసింగి, జీకేవీధి ప్రాంతంలో కాఫీ తోటలు విరబూశాయి. సాధారణంగా మార్చి మొదటి పక్షంలో తొలకరి వర్షాలు కురుస్తాయి. దీంతో రెండో పక్షంలో కాఫీ తోటలు పూతకు వస్తాయి. ఈ ఏడాది ఫిబ్రవరి 24, 25 తేదీల్లో చింతపల్లి పరిసర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రెండు రోజుల్లో 48.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమో దైంది. దీంతో నెలాఖరుకు కాఫీ తోటల్లో మొగ్గలు తొడిగాయి. ప్రస్తుతం పచ్చని మొక్కల్లో శ్వేత వర్ణపుష్పాలు ఆకర్షణీయంగా కనివి స్తున్నాయి. కాఫీ పూలు సన్నజాజుల మాదిరిగా సువాసనలు వెదజల్లు తున్నాయి. దీంతో చింతపల్లి- నర్సీపట్నం, జీకేవీధి- చింతపల్లి, పెదవలస మార్గంలో ప్రయాణించే వారు, పర్యాటకులు కాఫీ పూల సువాసనలను ఆస్వాదిస్తూ ఫొటోలు తీసు కునేందుకు ఆసక్తి చూపుతున్నారు. ముందు గానే పూత రావడం వల్ల ఈ నెలలో రెండు, మూడు మంచి వర్షాలు కురిస్తే కాఫీ దిగుబడి ఆశా జనకంగా ఉంటుందని, ఎండ తీవ్రత అధికంగా ఉంటే పూత మాడిపోయి దిగుబడులపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఉద్యాన శాస్త్రవేత్త చెట్టి బిందు తెలిపారు.

## మహిళగా పుట్టినందుకు గర్వపడాలి: కలెక్టర్ సిరి




**కర్నూలు, మార్చి 09 (నేటి మనదేశమ్) :** మహిళగా పుట్టినందుకు మనమందరం గర్వపడాలని కలెక్టర్ డా.ఏ. సిరి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని సున యన ఆడిటోరియంలో మహిళా దినోత్సవాన్ని ఘనం గా నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ ఎస్‌హెచ్‌జీ బ్యాంకు లింకేజ్ కింద సుమారు 1.30లక్షల మంది మహి ళలకు రూ.1,200 కోట్ల చెక్కులను పంపిణీ చేశామన్నారు. ఇతర పథకాలైన సీఐఎఫ్, వీజీఎఫ్, వీఆర్ఎఫ్, పీఎంఈజీపీ వంటి పథకాల ద్వారా వేలాది మంది మహిళలకు కోట్ల రూపాయల నిధులు మంజూరయ్యా యన్నారు. మెప్మాకి సంబం ధించి 4502 స్వయం సహాయక బృంద సభ్యులకు రూ.613 కోట్లతో ప్రభుత్వం తోడ్పాటు అందిస్తోం దన్నారు. రజక కార్పొరేషన్ డైరెక్టర్ సావిత్రీ, వడ్డెర సంఘ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు చంద్రిక, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ సంజీవలక్ష్మి, బొందిల్ల కార్పొరే షన్ చైర్మన్ విక్రమ్‌సింగ్, ఓర్వకల్లు విజయభారతి, డీఆర్‌డీఏపీడీ రమణారెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

# మీ ఉత్పత్తులకు నేనే బ్రాండ్ అంబాసిడర్




**అమరావతి, మార్చి 09 (నేటి మనదేశమ్) :** డ్వాక్రా సభ్యులు తయారు చేసే ఉత్పత్తులను మహిళలే వినియో గించుకోవాలని సిఎం చంద్రబాబు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా కోటి మంది డ్వాక్రా సభ్యుల ఇళ్లలోని 3.30 కోట్ల మంది ఈ ఉత్పత్తులను కొనుగోలు చేసేలా బ్రాండ్ రూప కల్పన జరగాలన్నారు. మీ బ్రాండ్లు బాగుంటే ప్రపంచమే మన దగ్గరకు వస్తుందని, నూత నంగా రూపొందించిన స్వయం బ్రాండ్‌ను గ్లోబల్ బ్రాండ్‌గా మార్చే బాధ్యత తనదేనని చెప్పారు. రాజధాని అమరావతిలోని రాయపూడి వద్ద ఆదివారం ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవాల్లో ఆయన మాట్లాడారు. దేనికైనా బ్రాండ్, నాణ్యత చాలా ముఖ్యమని, మంచి బ్రాండ్ ఉంటే తీసుకుంటారని చెప్పారు. సొంత ఊర్లోనే కూర్చుని ఉత్పత్తులు తయారు చేసే బాధ్యత మహిళలదని, అందుకు అవసరమైన యంత్ర పరికరాలు ఇప్పించే బాధ్యతతోపాటు ఉత్పత్తులను మార్కెటింగ్ కల్పించే బాధ్యత తీసుకుంటామన్నారు. డ్వాక్రా మహిళల స్వయం బ్రాండ్లను ప్రమోట్ చేయడానికి తాను బ్రాండ్ అంబాసిడర్‌గా ఉంటానని ప్రకటించారు. ప్రతి ఇంట్లోని ఆడబిడ్డ పారిశ్రామిక వేత్తలుగా ఉండాలనేది తన ఆకాంక్షగా చెప్పారు. వెలుగు ప్రాజెక్టు కిందకు సెర్ప్, మెప్మాలను తీసుకొస్తామని, మహిళాభ్యున్నతి కోసం ఓ బ్లూ ప్రింట్ రూపొందించామని తెలిపారు. ప్రతీ ఇంటి నుంచి ఎంఎస్ఎంఈలు ఆవిష్కృతం కావాలని, అందులో 50 శాతం మంది మహిళలే ఉండాలని మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగలరని అన్నారు. సమాజంలో ఆర్థికంగా వెనుకబడి ఉన్న వారందరినీ ఆదుకునేందుకు పి4 విధానం తీసుకొచ్చామని చెప్పారు. గత పాలనలో రాష్ట్రమంతా గంజాయి, బ్లేడ్ బ్యాచ్‌లను తయారు చేశారని, మహిళలకు రక్షణ కరవైందని అన్నారు. ఇకపై ఎవరైనా మహిళల జోలికి వస్తే అదే వారికి చివరి రోజు అవుతుందని, గంజాయి బ్యాచ్‌కు మహిళలు బుద్ధి చెప్పాలన్నారు. ఆరోగ్యం విషయంలో మహిళలు జాగ్రత్తగా ఉండాలని, సర్వైకల్, బ్రెస్ట్ కాన్సర్లు వస్తున్నాయని విరివిగా పరీక్షలు నిర్వహిస్తున్నామని అప్రమత్తంగా ఉండి ఎప్పటికప్పుడు పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. సభకు ముందు అధిక ఉత్పత్తులు సాధించిన ఐదుగురు మహిళ లను సిఎం సన్మానించారు. స్టాళ్ల పరిశీలించిన సిఎం మహిళలు తయారు చేసిన వివిధ ఉత్పత్తులపై పరేడ్ గ్రౌండ్సులో స్టాళ్లను ఏర్పాటు చేయగా వాటిని సిఎం చంద్రబాబు పరిశీలించారు. చేతితో నేసిన చీరలు, తోలుబొమ్మలు, గుర్రపుడెక్కతో రూపొందించిన బుట్టలు, మిల్లెట్ ఉత్పత్తులతో స్టాళ్లను పరిశీలించి మహిళలను అభినందించారు. ఉత్పత్తులకు మార్కెటింగ్ ఏ విధంగా ఉంటుంది.. ఏమైనా ఇబ్బందులు ఉంటున్నాయా.. ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం కావాలి.. అని మహిళలను చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం ఇచ్చిన శిక్షణతో పులివెందులలో మిల్లెట్ టిఫిన్స్, బిస్కట్లు వంటి ఆహార ఉత్పత్తులు విక్రయిస్తున్నట్లు ప్రమీల అనే మహిళ సిఎంకు తెలిపారు. వినియోగదారుల ఆరోగ్యం ఎలా ఉంటుందోననే అంశం పైనా అడిగి తెలుసుకోవాలని ప్రమీలకు సిఎం సూచించారు. ఏజెన్సీ మండలాల్లో నేచురల్ ఫార్మింగ్ ద్వారా చెర్రీ టమాట, స్ట్రాబెర్రీ వంటి తోటలకు సంబంధించిన స్టాల్‌ను ఆయన ఆసక్తిగా తిలకించారు. శిక్షణ తీసుకుని పెరటికోళ్ల పెంపకం ద్వారా అదనపు ఆదాయం పొందుతున్న మహిళ ఏర్పాటు చేసిన స్టాల్‌ను, శక్తి టీం చేపడుతున్న కార్యక్రమాలను వివరిస్తూ పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన స్టాల్‌ను ముఖ్యమంత్రి సందర్శించారు. ఆత్మహత్య చేసుకోబోతోన్న తన ప్రాణాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన శక్తి టీం సభ్యులు కాపాడారని శిరీష అనే మహిళ వివరించారు. తనకిప్పుడు మెగా డీఎస్సీలో టీచర్ ఉద్యోగం వచ్చిందని సంతోషం వ్యక్తం చేశారు. ఆరేళ్ల చిన్నారి నాన్ చాక్ ప్రదర్శనను తిలకించి ముఖ్యమంత్రి అభినం దించారు. స్టాళ్లను ఏర్పాటు చేసిన మహిళల విజ్ఞప్తితో మహిళా దినోత్సవం సంద ర్భంగా కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. సభలో మంత్రులు కందుల దుర్గేష్, ఎస్.సవిత, గుమ్మడి సంధ్యారాణి, వంగలపూడి అనిత, తాడికొండ ఎమ్మెల్యే తెనాలి శ్రావణ్‌కుమార్, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి.వి.ఎన్. మాధవ్ తదితరులు ప్రసంగించారు.

# ఐక్య ఉద్యమాలతోనే హక్కుల సాధన




**గుంటూరు, మార్చి 09 (నేటి మనదేశమ్) :** హక్కుల సాధనకు, వాటి పరిరక్షణ అంతర్జాతీయ మహిళా దినోత్సవం స్ఫూర్తినిస్తుందని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా ) రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.రమాదేవి అన్నారు. లక్షలాది మంది శ్రామిక మహిళలు ఐక్యంగా హక్కుల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆదివారం ఐద్వా, యుటిఎఫ్, సిఐటియు సంయుక్త ఆధ్వర్యంలో స్థానిక లాడ్జి సెంటర్ నుండి బ్రాడీపేటలోని యుటిఎఫ్ కార్యాలయం వరకు మహిళలు, ఉద్యోగినులు, కార్మికులు ప్లకార్డులు పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించాలని, మహిళలపై హింసను అరికట్టాలని, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని నినాదాలు చేశారు. ప్రదర్శనలో కాజా గ్రామానికి చెందిన చిన్నారుల కోలాటం ఆకట్టుకుంది. చిన్నారులు, మహిళలు అభ్యుదయ గీతాలకు నత్యాలు ప్రదర్శించారు. అనంతరం యుటిఎఫ్ హాల్లో ఐద్వా జిల్లా అధ్యక్షులు కె.పద్మ అధ్యక్షతన నిర్వహించిన సభలో రమాదేవి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆర్థిక స్థితిగతులు, ఉపాధి అవకాశాలను ఏ మాత్రమూ పట్టించుకోకుండా ఇద్దరు ముగ్గురు పిల్లల్ని కనాలని సిఎం చంద్రబాబు పిలుపు నివ్వటం సరికాదన్నారు. కేవలం రూ.25వేల ప్రోత్సాహంతో పిల్లల పెంపకం ఎలా సాధ్యమవుతుందని ప్రశ్నించారు. ముఖ్యంగా మహిళల ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని అన్నారు. పెట్టుబడిదారులకు కారుచౌకగా కార్మిక వర్గాన్ని అందించటానికే అధిక జనాభాను ప్రోత్సహిస్తున్నారని విమర్శించారు. సోషల్ మీడియా వేదికగా మహిళలపై తీవ్రమైన దాడి జరుగుతోందని, మహిళల గౌరవాన్ని కించపరిచేలా సోషల్ మీడియా వేదికగా జోకులు, స్కిట్‌లు ఉండటం బాధాకరమని అన్నారు. ఇంటి పనులు, పిల్లల పెంపకం, స్త్రీ, పురుషుల ఇద్దరి బాధ్యతగా భావించాలన్నారు. మహిళలు వంటింటి నుండి బయటకు వస్తేనే విముక్తి అని రాజా రామోహ్మన్‌రా చెప్పిన మాటలను సోషలిస్టు రష్యాలో లెనిన్ ఆచరణలో చేసి చూపించాడని గుర్తు చేశారు. రాష్ట్రంలో శ్రామిక మహిళలు దాదాపు 56 లక్షల మంది ఉన్నారని, వారంతా ఐక్యంగా ఉండాలని పిలుపునచ్చారు. జెవివి సమత విభాగం రాష్ట్ర కన్వీనర్ జి.నిర్మల మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో మహి ళలు అనేక ఇబ్బందులు ఎదు ర్కొంటూ పాల్గొన్నారని, వేలాది మంది ప్రాణాలు అర్పించా రన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో జరిగిన సంస్కరణ ఉద్యమాలు మహిళల అభివృద్ధికి బాటలు వేశాయన్నారు. సమాజంలో పెరుగుతున్న మూఢవిశ్వాలకు వ్యతిరేకంగా, శాస్త్రీయ ధృక్పదాన్ని పెంచటానికి ప్రభుత్వం కృషి చేయాలన్నారు. యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎమ్‌డి.షకీలాబేగం మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు, మద్యం ప్రభావంతో మహిళలపై చిన్నారులపై దాడులు పెరుగు తున్నాయన్నారు. స్త్రీ, పురుష సమానత్వాన్ని పిల్లలకు చిన్న వయస్సు నుండే అలవర్చాలన్నారు. పిల్లలపై సోషల్ మీడియా ప్రభావం అధికంగా ఉందని, దానిని అరికడితేనే మెరుగైన సమాజ నిర్మాణం సాధ్యమని చెప్పారు. శ్రామిక మహిళా సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ జి.రమణ మాట్లాడుతూ ఉత్పత్తి రంగంలో స్త్రీలు ముఖ్య పాత్ర పోషిస్తున్నా ఇంటిలో, పని ప్రదేశాల్లో తగిన గౌరవం, విలువ దక్కట్లేదని ఆవేదన వెలిబుచ్చారు. పని ప్రదేశాల్లో మహిళలకు తగిన రక్షణ ఉండట్లేదన్నారు. మహిళలపై పనిభారం పెంచుతున్న లేబర్ కోడ్‌లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. సభలో ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు డి.శ్రీనివాసకుమారి, ఎఎన్ఎంల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అన్నమ్మ, సచివాలయ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కె.అనురాధ ప్రసంగించారు.

# ఏవోబీలో ఒడిశాలోకి ఏపీ పోలీస్ వెళ్లే అవకాశం



**సాలూరు, మార్చి 09 (నేటి మనదేశమ్) :** ఏవోబీలో గంజాయి నిర్మూలనకు ఇకపై ఏపీ, ఒడిశా పోలీసులు సంయుక్త కార్యచరణతో ముందుకు వెళ్లనున్నారు. ఇటీవల ఇరు రాష్ట్రాల పోలీస్ ఉన్న తాధికారులు సమావేశమై ఈ నిర్ణయం తీసుకున్నారు. గంజాయి నియంత్రణ విషయంలో ఏపీ పోలీసులకు ఒడిశా పోలీసులు పూర్తిగా సహకరించనున్నారు. గతంలో మావోయిస్టుల కట్టడికి ఏపీ పోలీసులు సరిహద్దు దాటి ఒడిశాలోకి వెళ్లినట్టే.. ఇకపై గంజాయి సమాచారం తెలిస్తే గీత దాటనున్నారు. ఒడిశా పోలీసులు సైతం వచ్చి ఏపీలోకి వచ్చి చర్యలు తీసుకునే వెసులుబాటు కలిగింది.

**ఆ నివేదిక ప్రకారం చూస్తే.. :** – వాస్తవంగా ఏవోబీలోనే అత్యధికంగా గంజాయి సాగవుతుండగా.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చాలావరకు కట్టడి చేసింది. అయితే 2020 నుంచి నవంబరు 2025 వరకు దేశంలో 38.29 లక్షల కిలోల గంజాయి పట్టుబడగా.. అందులో 40 శాతం ఒడిశా, ఏపీలో స్వా??ధీనం చేసుకున్నట్లు ఇటీవల కేంద్ర హోంమంత్రిత్వశాఖ పార్లమెంట్‌కు అందించిన నివేదిక ప్రకారం తెలుస్తోంది. మొత్తంగా గంజాయి విషయంలో ఒడిశా, ఏపీ రాష్ట్రాలు ప్రథమ, ద్వితీయ స్థానంలో ఉన్నాయి.– గతేడాది ఒడిశాలో గంజాయి కేసులు అధికంగా నమోదయ్యాయి. ఏపీలో మాత్రం సీసీ కెమెరాలు వినియోగించడం, డ్రోన్లుతో పరిశీలన, చెక్‌పోస్టులు, ఈగల్ టీంలు ఏర్పాటుతో దాదాపు తగ్గుముఖం పట్టాయని కేంద్రహోంవ ంత్రిత్వశాఖ తన నివేదికలో వెల్లడించింది.– ఒడిశాలో ఇప్పటికీ మల్కనగిరి, కోరాపుట్, రాయగడ తదితర జిల్లాలో శీలావతి, రాజహంస, తాళపత్ర రకాలు వంటి నాణ్యమైన గంజాయి సాగవుతున్నట్టు పోలీసులు భావిస్తున్నారు. మారుమూల అడవుల్లో ఇది సాగవుతుండడంతో పాటు ఏపీ మీదుగా హరియాణ, పంజాబ్, మహారాష్ట్ర, రాజస్థాన్, కేరళ, తమిళనాడు తదితర రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. ఏపీలో గంజాయి సాగు నియంత్రించినా ఒడిశా నుంచి రవాణా తలనొప్పి వ్యవహారంగా మారింది.

**ఒడిశాలోనే అధికం.. :** ఏవోబీలో ఒడిశా రాష్ట్రం పాడువా పరిధి జోలాపుట్ రిజర్వాయర్‌లోని ఓ ద్వీపంపై ఇటీవల ఒడిశా పోలీసులు దాడి చేసి రూ.200 కోట్ల విలువైన ద్రవ గంజాయి (హ్యాషిష్ ఆయిల్), మరో రూ. 5 కోట్ల ముడి గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఇలా ఒడిశాలో సాగు అధికంగా ఉండడంతో గంజాయి నిర్మూలనకు ఒడిశా పోలీసులు సైతం ఏపీ సహకారం కోరారు. దీంతో సమాచార మార్పిడి, ప్రస్తుత పరిస్థితులు, ఉమ్మడి ఆపరేషన్లకు సంయుక్త కార్యాచరణ చేయనున్నారు. సాలూరు సర్కిల్‌లో అధికంగా ఒడిశా సరిహద్దు ప్రాంతం ఉండడంతో గంజాయి నియంత్రణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు సాలూరు రూరల్ సర్కిల్ సీఐ పి. రామకృష్ణ తెలిపారు.

# మహిళా సంక్షేమంతో దేశం సుభిక్షం



**భీమవరం, మార్చి 09 (నేటి మనదేశమ్) :** మహిళల సంక్షేమంతోనే కుటుంబం, సమాజం, దేశం సుభిక్షంగా ఉంటుందని డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణరాజు అన్నారు. విష్ణు ఇంజనీరింగ్ కళాశాల ఆడిటో రియంలో ఆదివారం జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్య క్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఏ పథకం ప్రారంభించిన మహిళలకే ప్రాధాన్యం ఇస్తున్నారని ఆయన తెలిపారు. మహిళలు సామాజిక, ఆర్థిక పురోగతి సాధించడానికి ప్రభుత్వం అనేక పథకాలు అమలు చేస్తుందని కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. మహిళల రక్షణ కోసం వన్ స్టాప్ సెంటర్, 181, 1098 హెల్ప్‌లైన్‌లు 24 గంటలు సేవలందిస్తున్నాయని తెలిపారు. స్వయం సహాయక సంఘాలకు 2025--26లో రూ.805.89 కోట్లు బ్యాంకు రుణాలు మంజూరు చేయగా, రికవరీ రేటు 99.89శాతం ఉండడం మహిళల క్రమశిక్షణకు నిదర్శనం అన్నారు. స్త్రీ నిధి, ఉన్నతి పథకాల ద్వారా కూడా మహిళ లకు ఆర్థిక సహాయం అందుతోందని తెలిపారు. మహిళలను గౌరవించడం అందరి బాధ్యత అని ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. జాతీయ మానవ హక్కుల కమిషన్ సభ్యులు విజయభారతి సైనీ, ఏపీ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత స్త్రీల హక్కులు, ప్రభుత్వాలు చేపడు తున్న కార్యక్రమాలు వివరించారు. సెర్ప్, మెప్మా సంస్థల ఆర్థిక ప్రోత్సాహంతో వివిధ వ్యాపారాలు, యూనిట్ల స్థాపన ద్వారా ఆర్థిక ప్రగతి సాధించిన పారిశ్రామికవేత్తలను కలెక్టర్ జ్ఞాపికలతో సత్కరించారు. వివిధ ప్రభుత్వ శాఖలలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగినులకు ప్రశంసాపత్రాలు అందజేశారు. పాఠశాల, కళాశాల విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, డీఆర్వో బి.శివన్నారాయణ రెడ్డి, ఐసీడీఎస్ పీడీ డి.లక్ష్మి డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, సీపీవో కె.శివపార్వతి, డీఎస్‌వో ఎన్.సరోజ పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతిరావు, డీఈవో ఇ.నారాయణ, మెప్మా పీడీ హెప్సిబా, పలువురు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు మంత్రి నిమ్మల సత్కారం

పాలకొల్లు అర్బన్: పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు కార్యాల యంలో ఆదివారం పలువురు మహిళను సత్కరించారు. ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ అభివృద్ధిలో మహిళల పాత్ర కీలకమని, మహిళల ఆర్థికాభివృద్ధికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని మంత్రి నిమ్మల తెలిపారు.

# సీనియర్ సిటిజెన్లను కోఆప్షన్ మెంబర్లుగా నియమించాలి.

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం.**



**జగిత్యాల మార్చి 09(నేటి మన దేశమ్ ప్రతినిధి):** పిల్లల నిరాదరణకు గురవుతున్న వయో వృద్ధులకు ఆసరాగా నిలుస్తున్న తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా, డివిజన్ల ప్రతినిధులకు జిల్లా లోని మున్సిపాలిటీల్లో కో అప్షన్ మెంబెర్స్ గా నియమించాలని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు తెలంగాణ ఆల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు విజ్ఞప్తి చేశారు. ధర్మపురిలో మంత్రి క్యాంప్ కార్యాలయంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు మంత్రిని కలిసి సమస్యలను విన్నవించారు. జగిత్యాల, మెట్ పల్లి, కోరుట్ల, ధర్మపురి, రాయికల్ మున్సిపాలిటీల్లో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ ప్రతినిధులకు కోఅప్షన్ సభ్యులుగా నియమించాలని, జగిత్యాల జిల్లా కేంద్రంలో సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జిల్లా కార్యా లయం,కౌన్సిలింగ్ కేంద్రానికి దరూర్ క్యాంపు లో 5 గుంటల ప్రభుత్వ స్థలం, నిర్మాణంకు నిధులు కేటాయించాలని, కొంత కాలంగా అపి వేసిన సీనియర్ సిటిజెన్స్ గుర్తింపు కార్డులు మళ్ళీ జారీ చేయించాలని అ వినతి పత్రం లో కోరారు. మంత్రి సమస్యల పరిష్కారం పట్ల సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలో లో కోటిన్నర రూపాయల్తో వృద్ధాశ్రమం, డే కేర్ కేంద్రం ఏర్పాటు చేయడం పట్ల మంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. సి. హన్మంత్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం విజయ్,ఎం. డి. యాకూబ్, కార్యదర్శి గౌరిశెట్టి విశ్వ నాథము,కోరుట్ల అధ్యక్షులు పబ్బా శివానందం, మెట్ పల్లి అధ్యక్షులు వొజ్జల బుచ్చి రెడ్డి, ధర్మపురి అధ్యక్షులు కంద్లె గంగాధర్, జిల్లా, డివిజన్, మండలాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమ కళాకారుల జేఏసీ రాష్ట్ర నాయకురాలు బంగరెడ్డి బాల లక్ష్మి.



**సిద్దిపేట మార్చి 09 నేటి మనదేశమ్ ప్రతినిధి :** రాయపోల్ తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో చారిత్రాత్మక ఘట్టంగా నిలిచిన మిలియన్ మార్చ్ ను స్మరించుకుంటూ ఈ నెల 10న గ్రేట్ మిలియన్ మార్చ్ డేను తెలంగాణ ఉద్యమాకరుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందని తెలంగాణ ఉద్యమ కళాకారుల జేఏసీ రాష్ట్ర నాయకురాలు బంగరెడ్డి బాల లక్ష్మి అన్నారు. సోమవారం రాయపోల్ మండల కేంద్రంలో ఛలో గన్ పార్క్ గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం పోరాడిన అమర వీరులను స్మరించుకోవడంతో పాటు ఉద్యమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలకు నివాళులు అర్పించనున్నారు. తెలంగాణ సాధనలో భాగంగా జరిగిన మిలియన్ మార్చ్ ఉద్యమం రాష్ట్ర చరిత్రలో కీలక మలుపు తిప్పిందని, ఆ ఉద్యమ స్ఫూర్తిని మరువకుండా తెలంగాణ అమరవీరులను స్మరించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆమె పేర్కొన్నారు. తెలంగాణ ప్రజలు, ఉద్యమకారులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. మార్చి 10, 2026 న ఉదయం 10.30 గంటలకు హైదరాబాద్‌లోని గన్‌పార్క్ వద్ద గ్రేట్ మిలియన్ మార్చ్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని. టీయూ జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ప్రపుల్ రాంరెడ్డి నాయకత్వంలో తెలంగాణ ఉద్యమకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బుచ్చమ్మ ,జేఏసీ నాయకులు పంబాల చిత్తార , లింగారెడ్డి , నాగమణి, అనసూయ, మల్లమ్మ ,యాదమ్మ , మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# మిల్లర్ల సమస్యలను పరిష్కరించాలని నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కలెక్టర్ కు వినతి పత్రం అందజేత



**ములుగు, మార్చి:09 (నేటిమనదేశమ్ ప్రతినిధి)** రాష్ట్ర ప్రభుత్వం మిల్లర్ల సమస్యలను పరిష్కరించడంలో నిర్లక్ష్య ధోరణిలోవ్యవహరిస్తున్నందున దాన్ని నిరసిస్తూ తెలంగాణ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్రవ్యాప్తంగా నిరసన కార్యక్రమాలకు ఇచ్చిన పిలుపులో భాగంగా ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బాదం ప్రవీణ్ ఆధ్వర్యంలో ములుగు జిల్లాకు చెందిన రైస్ మిల్లర్లు సోమవారం నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్దకు వెళ్లి తమ సమస్యలను వివరించి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బాదం ప్రవీణ్ మాట్లాడుతూరాష్ట్రంలో రైతులకు మరియు ప్రభుత్వానికి మధ్య కీలకమైన వారధిగా పనిచేస్తున్న రైస్ మిల్ ఇండస్ట్రీ గత కొన్ని సంవత్సరాలుగా తీవ్రమైన ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటోందని,. ప్రభుత్వ విధానాలు, పెరుగుతున్న ఉత్పత్తి ఖర్చులు, విద్యుత్ చార్జీలు, గోదాముల కొరత, ధాన్యం నాణ్యత సమస్యలు వంటి అనేక కారణాల వల్ల రైస్ మిల్లర్లు నష్టాల బాటలో నడుస్తున్నారని అయన అన్నారు. 2019-20 కరోనా కాలంలో ప్రభుత్వం ధాన్యం భారీగాకేటాయించడంతో చాలా రైస్ మిల్లులు సమయానికి సీఎంఆర్ బియ్యం అందించలేకపోయాయని తెలిపారు. హమాలీలు, గోదాముల కొరత వంటి కారణాల వల్ల ధాన్యం నిల్వలు ఎక్కువకాలం ఉండి నాణ్యత దెబ్బతిన్నదని, దీనివల్ల మిల్లర్లు భారీ నష్టాలను చవిచూశారని అన్నారు అదేవిధంగా అప్పట్లో ధాన్యం మద్దతు ధర 1835 రూపాయలు ఉండగా ప్రస్తుతం 2025-26 నాటికి అది 2389 రూపాయలకు పెరిగిందని ఈ పరిస్థితుల్లో డిఫాల్ట్ మిల్లర్లు ప్రభుత్వానికి బియ్యం అందించాలంటే అదనంగా లక్షల రూపాయలు ఖర్చు చేయాల్సి వస్తోందని, దీనితో పాటు ప్రభుత్వం విధించిన 25 శాతం పెనాల్టీ మరియు 12 శాతం వడ్డీ మిల్లర్లపై తీవ్రమైన ఆర్థిక భారంగా మారిందని అన్నారుఇటీవల కరీంనగర్ జిల్లాలో ఒక డిఫాల్ట్ రైస్ మిల్ కుటుంబానికి చెందిన మహిళ ఆత్మహత్య పాల్పడిందని ఇలాంటి ఘటనలు మళ్లీ పునరావృతం కాకుండా ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారురాష్ట్రవ్యాప్తంగా దాదాపు మూడో వంతు రైస్ మిల్లులు డిఫాల్టర్లుగా మారిన పరిస్థితి నెలకొన్నదని ఆందోళన వ్యక్తంచేశారు. అంతేకాకుండా మిల్లర్లకు ప్రభుత్వం నుంచి రావలసిన మిల్లింగ్ చార్జీలు, ట్రాన్స్పోర్ట్ చార్జీలు, డ్రైయేజ్ చార్జీలు మరియు కస్టోడియన్ చార్జీలు కూడా గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు . పెండింగ్ లో ఉన్న బకాయిలను వెంటనే విడుదల చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో డిఫాల్ట్ మిల్లర్లపై విధించిన 25 శాతం పెనాల్టీ మరియు 12 శాతం వడ్డీని మాఫీ చేసి, ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని నాలుగు వాయిదాలలో చెల్లించే విధంగా అవకాశం కల్పించాలని ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ పక్షాన ప్రభుత్వం ను కోరారురైస్ మిల్ పరిశ్రమ రైతులకు మద్దతుగా నిలుస్తూ వేలాది మందికి ఉపాధి కల్పిస్తున్న కీలక రంగమని, ఈ రంగం క్షీణిస్తే రైతులు, కార్మికులు, రవాణా రంగం వంటి అనేక రంగాలు ప్రభావితమవుతాయని తెలిపారు. వెంటనేప్రభుత్వం మిల్లర్ల సమస్యలను పరిగణలోకి తీసుకొని తక్షణమే అనుకూల నిర్ణయం తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో ములుగు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సభ్యులు, జిల్లా వ్యాప్తంగా ఉన్న పలువురు రైస్ మిల్లర్లు పాల్గొన్నారు.

# బ్రహ్మ కుమారిస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు...




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, మార్చి 09, (నేటి మనదేశమ్)**,భద్రాచలం ఐటీడీఏ రోడ్‌లో గల బ్రహ్మా కుమారీస్ మెడిటేషన్ సెంటర్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. మహిళల ఆత్మవిశ్వాసం, ధైర్యం, సేవాభావాన్ని స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమానికి న్యాయమూర్తి శివ నాయక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ తల్లి అనేది పిల్లలను తీర్చిదిద్దే మొదటి గురువు అని అన్నారు. ప్రతి తల్లి తన పిల్లలను మంచి విలువలతో పెంచుతూ తమ పిల్లలు ఏ రంగంలో ఎదగాలనుకున్నా "నువ్వు ఆడపిల్లవు కాబట్టి చేయలేవు" అని ఎప్పుడూ నిరుత్సాహపరచకూడదని, అమ్మాయిలను ప్రోత్సహించి ముందుకు తీసుకువెళ్లాలని సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆధ్యాత్మిక పాటలు, కవితలు, నృత్యాలు నిర్వహించబడగా, 108 మహిళలతో 108 జ్యోతుల మహోత్సవం విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సమాజంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న పలువురు మహిళలను సన్మానించారు. ఈ వేడుకల్లో బి.కె. భావన చక్కని ఆధ్యాత్మిక పాటతో అందరిని అలరించారు. అతిథులుగా విచ్చేసిన పలువురు వర్గాలకు చెందిన మహిళలు కూడా మహిళా సాధికారత, ఆత్మ విశ్వాసం, విద్య మరియు ఆధ్యాత్మికత ప్రాముఖ్యతపై చక్కని సందేశాలను అందించారు. బ్రహ్మా కుమారీస్ ధ్యాన కేంద్ర నిర్వాహకులు బి.కె. కృష్ణవేణి మాట్లాడుతూ జననం-- మరణం మధ్యలో ఉన్న మన ఈ అమూల్యమైన జీవితానికి సార్థకత ఏమిటి, ఈ జీవితానికి పరమార్థం ఏమిటి అన్న విషయాలను ఆధ్యాత్మికంగా వివరించారు. మనిషి ఈ జీవితాన్ని అర్థవంతంగా గడపాలని, మనం ఈ లోకం నుంచి వెళ్లే రోజు మనము నవ్వుతూ వెళ్లాలి -- మన కోసం అందరూ కన్నీరు పెట్టుకోవాలి అనే విధంగా ప్రేమ, సేవ, సద్గుణాలతో నిండిన జీవితాన్ని గడపాలని సూచించారు. అలాగే మన జీవితానికి నిజమైన సంపద దైవీ గుణాల సమాహారం అని, ప్రేమ, శాంతి, సహనం, కరుణ వంటి సద్గుణాలను జమ చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. జీవితంలో వచ్చే ప్రతి పరీక్షను ధైర్యంగా ఎదుర్కోవాలంటే పరమాత్మ జ్ఞాపకం మనకు శక్తినిస్తుందని చెప్పారు. రాజయోగ సాధన ద్వారా మనస్సుకు శాంతి, జీవితానికి దిశ లభిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరు శాంతిని ఆనందాన్ని అనుభవించేసామని హర్షం వ్యక్తం చేశారు

# రుణాల లక్ష్య సాధనకు బ్యాంకులు కృషి చేయాలి

**అదనపు కలెక్టర్ మాధురి**





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి మార్చి 9:- (నేటి మన దేశమ్)** జిల్లాలో ప్రాధాన్యతా రంగాలకు రుణాల మంజూరును పెంచేందుకు బ్యాంకులు ప్రత్యేక దృష్టి సారించాలని అదనపు కలెక్టర్ ఆర్.డి. మాధురి సూచించారు. డిసెంబర్ 2025 త్రైమాసికానికి సంబంధించిన జిల్లా సంప్రదింపుల కమిటీ డీసీసీ మరియు జిల్లా స్థాయి సమీక్ష కమిటీ డిఎల్ఆర్సి సమావేశాన్ని సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించారు. సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ ఆర్.డి. మాధురి అధ్యక్షత వహించగా, జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ నర్సింగ్ రావు సమావేశాన్ని సమన్వయం చేశారు. ఈ సమావేశానికి ఆర్బిఐ ఏ జి ఎమ్ శ్రీనివాస్ వెన్న, నాబార్డ్ఏ జి ఎమ్ /డి డి కృష్ణతేజ, యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజనల్ హెడ్ సిద్దిపేట శ్రీనివాస్, జిల్లా పరిషత్ సీఈఓ జానకిరెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు, అన్ని బ్యాంకుల కంట్రోలర్లు హాజరయ్యారు. సమావేశంలో డిసెంబర్ 2025 త్రైమాసికానికి సంబంధించిన బ్యాంకింగ్ కార్యకలాపాలపై జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ వివరాలు సమర్పించారు. జిల్లాలో పంట రుణాల లక్ష్యం రూ.2244.72 కోట్లకు గాను 65.93 శాతం, మొత్తం వ్యవసాయ రుణాల లక్ష్యం రూ.4232.98 కోట్లకు గాను 62.97 శాతం, మొత్తం అడ్వాన్సులు రూ.16082.57 కోట్లకు గాను 68.89 శాతం సాధించినట్లు తెలిపారు. అదే విధంగా విద్యా రుణాలు, గృహ రుణాలు, ఎంఎస్ఎంఈ రుణాలు, స్వయం సహాయక సంఘాల రుణాలు తదితర రంగాల వారీగా లక్ష్యాలు, సాధించిన ప్రగతిపై సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాధురి మాట్లాడుతూ, ప్రాధాన్యతా రంగాల రుణాల మంజూరులో బ్యాంకులు మరింత చురుకుగా పనిచేసి లక్ష్యాలను సాధించేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్బిఐ ఏజీఎం శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకులకు కేటాయించిన గ్రామాల్లో ప్రధానమంత్రి జనసురక్ష పథకాల పై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ఎక్కువ మంది లబ్ధిదారులను నమోదు చేయాలని సూచించారు. కేవైసీ ప్రక్రియను పూర్తి చేయడం, నిర్విరామంగా ఖాతాలను నిర్వహించుకోవడం గురించి వినియోగదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు. నాబార్డ్ ఏజీఎం కృష్ణతేజ మాట్లాడుతూ వ్యవసాయ మౌలిక సదుపాయాల అభివృద్ధి నిధి, కిసాన్ క్రెడిట్ కార్డ్ కేసిసి పశుసంవర్ధక మరియు మత్స్యరంగ రుణాల కింద అర్హులైన లబ్ధిదారులకు మరింతగా రుణాలు మంజూరు చేయాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పీసీఈఓ జానకి రెడ్డి ఎస్సీ, పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ తుల్జా నాయక్ , ఎస్టీ, బీసీ కార్పొరేషన్లు, డిఆర్డిఏ, డిఐసి తదితర విభాగాల అధికారులు, బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత

**మున్సిపల్ ఛైర్ పర్సన్ తిరుమల వసంత- గంగాధర్**

**కోరుట్ల లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 2 కే రన్**



**కోరుట్ల,మార్చి 09 (నేటి మనదేశమ్):** : పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత అని మున్సిపల్ ఛైర్ పర్సన్ తిరుమల వసంత- గంగాధర్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన '99 రోజుల ప్రణాళిక' లో భాగంగా మున్సిపల్ ఆధ్వర్యంలో సోమవారం ఉదయం పట్టణంలో '2కే రన్' ఉత్సాహంగా నిర్వహించారు. స్థానిక కృష్ణ ఆలయం వద్ద ప్రారంభమైన ఈ పరుగులో మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత- గంగాధర్,మున్సిపల్ కమిషనర్ రవీందర్,మున్సిపల్ కౌన్సిలర్లు,యువతి,యువకులు, ప్రముఖులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా చైర్ పర్సన్ తిరుమల వసంత మాట్లాడుతూ.. పట్టణాన్ని స్వచ్ఛంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపు నిచ్చారు. 99 రోజుల ప్రణాళికలో భాగంగా ప్రతి వార్డులో శ్రమదానం నిర్వహించాలని, కౌన్సిలర్లు అందరూ తమ వార్డుల్లో పర్యటించి ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సూచించారు. ఆనంతరంమున్సిపల్ కమిషనర్ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ కోరుట్ల ను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే మన లక్ష్యమన్నారు. ప్రజలు తమ ఇళ్ల వద్దే తడి, పొడి మరియు హానికర చెత్తను వేరు చేసి మున్సిపల్ వాహనాలకు అందించాలని కోరారు. ముఖ్యంగా ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాలని, మార్కెట్ కు వెళ్లేటప్పుడు ప్రతి ఒక్కరూ బట్ట సంచులను వెంట తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, పురపాలక సంఘం సిబ్బంది, పట్టణ యువత తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శం యూత్

**పదవ తరగతి విద్యార్థినిలకు పరీక్షప్యాడ్ లు, పెన్నులు మరియు స్కెళ్ళు పంపిణీ.**



**మందమర్రి మార్చి 09 (నేటి మనదేశమ్):** మందమర్రి పాలచెట్టు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినిలకు పరీక్ష కు సిద్ధం అవుతున్న వేల వారికీ పరీక్ష ప్యాడ్ లు, పెన్నులు మరియు స్కెళ్ళు అమ్మ ఆదర్శం యూత్ వ్యవస్థాపకులు బండారి రవికుమార్.చేతుల మీదుగా ఇవ్వడమైనదిఈ కార్యక్రమం లో అమ్మ ఆదర్శం యూత్ జిల్లా ఉపాధ్యక్షులు మంతెన సుమన్, జిల్లా కార్యదర్శి సాతిని సంజీవ్,లింగంపల్లి శ్రీధర్,కస్తూరి కిరణ్, సంజయ్ మరియు అజయ్ లు పాలుగోన్నారు. ఈ బృహత్తర కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించిన మందమర్రి పాత్రికేయులు సకినాల శంకర్ గారికి అలాగే సాహితీ బుక్ స్టాల్ శ్రీనివాస్

# వికలాంగులకు ఉచిత వాహనాల పంపిణీ



**మల్కాజిగిరి, మార్చి 09 (నేటి మనదేశమ్):** మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా మహిళ, శిశు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో వికలాంగులకు ఉచిత వాహనాల పంపిణీ కార్యక్రమం సోమవారం అల్వాల్‌లోని సఖి కేంద్రంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మను చౌదరి ముఖ్య అతిథిగా హాజరై లబ్ధిదారులకు బ్యాటరీ సైకిళ్లు, బ్యాటరీ వీల్‌చైర్లు, మోటార్ వాహనాలను అందజేశారు. గత 2025 సంవత్సరంలో దరఖాస్తు చేసుకున్న వికలాంగులకు ఈ వాహనాలను ప్రభుత్వం పూర్తిగా ఉచితంగా అందజేసింది. వాహనాలతో పాటు రిజిస్ట్రేషన్, హెల్మెట్, ఒక లీటర్ పెట్రోల్ కూడా ప్రభుత్వం తరఫున అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో, ఎంఆర్వో, వికలాంగుల జిల్లా శాఖ అధికారి శారద, జూనియర్ అసిస్టెంట్ యాదగిరి పాల్గొన్నారు. అలాగే వికలాంగుల సంఘాల నాయకులు మేడ్చల్-- మల్కాజిగిరి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు ఎన్. వినయ్, టీవీవీహెచ్ఎస్ అధ్యక్షుడు కిరణ్ గుత్తికొండ, ఎన్పీఆర్డీ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్, జి. శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## ములుగు ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ ఉపేందర్ ను సన్మానించిన ముంజల బిక్షపతి




**ములుగు.మార్చి:09(నేటిమన దేశమ్ ప్రతినిధి )**ములుగు జిల్లా కేంద్రంలో నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన యు.ఉపేందర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించిన ములుగు జిల్లా సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు లైడల్లా అశోక్ దినకర్ తదితరులు పాల్గొన్నారు

# ఆపద సమయాల్లో సమాజానికి సేవ చేయాలి

**తార ప్రిన్సిపల్ డా. ప్రవీణ**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మార్చి 9: (నేటి మన దేశమ్)**ఆపద పరిస్థితుల్లో ప్రజలను రక్షించేందుకు యువత ముందుండి సేవ చేయాలని తారా ప్రభుత్వ కళాశాల సంగారెడ్డి ప్రిన్సిపల్ డా. ప్రవీణ అన్నారు. కళాశాలకు చెందిన 37 మంది ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఆపద మిత్ర డిజాస్టర్ మేనేజ్మెంట్ కార్యక్రమంలో భాగంగా ఏడు రోజుల శిక్షణను విజయవంతంగా పూర్తి చేశారని తెలిపారు. మేరా యువ భారత్ సంగారెడ్డి వారి సహకారంతో ఈ శిక్షణ కార్యక్రమం ఫిబ్రవరి 27, నుండి మార్చి 5, వరకు నిర్వహించబడిందని,హైదరాబాద్‌లో హైడ్రా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాలకు చెందిన 37 మంది ఎన్ఎస్-ఎస్ వాలంటీర్లు పాల్గొని విపత్తుల సమయంలో చేపట్టాల్సిన చర్యలపై సమగ్ర శిక్షణ పొందారు. ఈ శిక్షణలో భాగంగా ఐఎమ్‌డీ విభాగం అధికారులు వరదలు, భారీ వర్షాలు, ఎండాకాలంలో తీవ్ర ఎండల నుండి ఎలా రక్షించుకోవాలి అనే అంశాలపై వివరించారు. అలాగే గ్యాస్ సిలిండర్ పేలుళ్లు, అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు ప్రజలను ఎలా రక్షించాలి అనే విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అదేవిధంగా ఎన్‌డీఆర్ఎఫ్‌కు చెందిన సుధీర్ ఆపద సమయాల్లో ముఖ్యంగా వరదల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రజలను ఎలా రక్షించాలి అనే అంశాలను వివరించారు. కుక్కకాటు, పాము కాటు వంటి అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన చర్యలు, ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాథమిక చికిత్స, హార్ట్ అటాక్ వచ్చినప్పుడు సీపీఆర్ ఎలా చేయాలి వంటి అంశాలను ప్రాక్టికల్‌గా విద్యార్థులకు చూపించారు. హైదరాబాద్‌లోని బతుకమ్మ కుంటలో వరదల పరిస్థితిని అనుకరించి బోట్ల సహాయంతో ప్రజలను ఎలా రక్షించాలి అనే అంశాన్ని కూడా విద్యార్థులతో ప్రత్యక్షంగా ప్రాక్టీస్ చేయించారు. ఈ ఏడు రోజుల శిక్షణలో తమ కళాశాల విద్యార్థులు డిజాస్టర్ మేనేజ్మెంట్‌కు సంబంధించిన అనేక ముఖ్యమైన అంశాలను నేర్చుకోవడం ఆనందంగా ఉందని ప్రిన్సిపల్ తెలిపారు. ఈ అవకాశాన్ని కల్పించిన మేరా యువ భారత్, సంగారెడ్డి జిల్లా యువజన అధికారి రంజిత్ రెడ్డి, ప్రోగ్రామ్ అధికారి కిరణ్ కుమార్లకు కళాశాల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డా. జగదీశ్వర్, డా. సదయ, కుమార్, డా. వల్లి సౌభాగ్యం, ఇతర అధ్యాపక బృందం, శిక్షణ పొందిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

# “ రైతు పోరుబాట”లో కాంగ్రెస్ హామీలపై విమర్శలు ఎమ్మెల్యే పాయల్ శంకర్



**అదిలాబాద్ మార్చ్ 09 (నేటి మన దేశమ్ ప్రతినిధి.** సోమవారం రోజు కచకంటి గ్రామంలో రైతు పోరు బాట కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ,కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తవుతున్నప్పటికీ రైతులకు ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు.అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, అయితే ఇప్పటివరకు 50 శాతం కూడా అమలు కాలేదని అన్నారు.అలాగే ఫసల్ బీమా పథకం అమలు కోసం బడ్జెట్‌లో రూ.3000 కోట్లు కేటాయించినప్పటికీ ఇప్పటివరకు రూ.3 కూడా విడుదల కాలేదని తెలిపారు.ఈ కారణంగా అకాల వర్షాలు,వరదల వల్ల నష్టపోయిన రైతులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు వ్యవసాయం కొనసాగించడం కూడా కష్టంగా మారిందని ఎమ్మెల్యే అన్నారు.అందువల్ల రైతులందరూ కలిసి రైతు భరోసా నిధులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని విధానసభలో నిలదీయడానికి తనకు మద్దతు ఇవ్వాలని ఎమ్మెల్యే పాయల్ శంకర్ రైతులను కోరారు.రాజకీయ పార్టీలకు అతీతంగా రైతులందరూ ఐక్యంగా నిలబడి రైతుల హక్కుల సాధన కోసం ఈ ఉద్యమానికి మద్దతు ఇవ్వాలని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో నాయకులు దయాకర్,రామదాస్,మయూర్ చంద్ర,కార్తీక్ గ్రామ సర్పంచ్ దత్తు,శ్రావణ్,స్వామి,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హెచ్.పి.వి. వ్యాక్సిన్ తప్పనిసరిగా వేయించాలి- జిల్లా కలెక్టర్ కె.హరిత



**ఆసిఫాబాద్, మార్చి 09 (నేటి మనదేశమ్):** రానున్న రోజుల్లో గర్భాశయ క్యాన్సర్ లాంటి వ్యాధుల నివారణ కోసం 9 నుండి 14 సంవత్సరాల బాలికలకు తప్పనిసరిగా హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించాలని జిల్లా కలెక్టర్ కె.హరిత అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బాలికలకు ఉచితంగా ఇవ్వడానికి నిర్ణయించుకున్న హెచ్ పి.వి వ్యాక్సిన్ ప్రారంభోత్సవ కార్యక్రమం జిల్లా ఆసుపత్రి ఆవరణలో ఆసుపత్రి సూపరిండెంట్ ప్రవీణ్ కుమార్ జిల్లా వైద్యాధికారి సీతారాం ఆధ్వర్యంలో నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వ్యాక్సిన్ పట్ల ఎటువంటి అపోహలు అవసరం లేదన్నారు. 9 నుండి 14 సంవత్సరాల బాలికలు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించుకోవాలని దీంతో గర్భాశయ క్యాన్సర్ ఇలాంటి వ్యాధులు రాకుండా ఉంటాయన్నారు. జిల్లాలోని అన్ని ఆసుపత్రులలో వ్యాక్సిన్ అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రజలు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం ఆస్పత్రి మహిళా సిబ్బంది కలెక్టర్ ను మహిళా దినోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించారు.టి.హబ్.మేనేజరు పై ఆగ్రహం జిల్లా కేంద్రంలోని టి.హబ్.మేనేజర్ విదులకు గైర్హాజరు అవుతున్నాడని ఆస్పత్రి సూపరింటెండెంట్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఆయనను విదుల నుండి సస్పెండ్ చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్డివో దత్తారావ, డిడబ్లువో భాస్కర్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలి..

**- జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**



**నిర్మల్ , మార్చి 09 (నేటి మనదేశమ్ ప్రతినిధి):** ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ఉండాలని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను వారు స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి, తక్షణమే స్పందించాలని అధికారులకు సూచించారు. మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న ప్రజావాణి దరఖాస్తులకు సంబంధించి సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. ప్రజల సమస్యలను సంబంధిత శాఖలు సమన్వయంతో పరిష్కరించేలా పనిచేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, ప్రజలు విద్య, వైద్యం, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్లు, భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తులను అదనపు కలెక్టర్లకు సమర్పించారు. ప్రజావాణి కార్యక్రమం అనంతరం అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, “ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక” కార్యక్రమాన్ని ప్రతిష్టంగా అమలుపరచాలని పేర్కొన్నారు. త్వరలోనే పదవ తరగతి పరీక్షలు ప్రారంభం అవ్వనున్నందున, మండల ప్రత్యేక అధికారులు ప్రభుత్వ విద్యా సంస్థలకు వెళ్లి, విద్యార్థులతో మాట్లాడి వారికి సూచనలు చేయాలని తెలిపారు. ఈప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వాణిలో వచ్చిన ధరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి- జిల్లా కలెక్టర్ కె. హరిత.



**ఆసిఫాబాద్, మార్చి 09 (నేటి మనదేశమ్):** : ప్రజా వాణిలో వచ్చిన ధరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ హరిత అన్నారు. సోమవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజా వాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఎం.డెవిడ్, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావుతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతు ప్రజా వాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి త్వరగ పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం అర్జిదారుల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. వాంకిడి మండలశీలోని జైత్ పూర్ గ్రామానికి చెందిన కోట సరిత తనకు దివ్యాంగ పించను మంజూరి కొరకు ధరఖాస్తు సమర్పించినారు. రెబ్బెన మండలం వశీకులం గ్రామానికి చెందిన జక్కుల శంకరమ్మ తనకు ఏదైనా ఉపాది కల్పించాలని దరఖాస్తు. ఆసిఫాబాద్ మండలం యాదులవాడ గ్రామానికి చెందిన యటకారి మల్లేష్ పత్తి పంట నష్ట పోయినందున పరిహారము ఇప్పించుట గురించి. సిర్పూర్ (టి) మండల కేంద్రానికి చెందిన మహాల్కార్ రవి తాను ప్రభుత్వ భూమిని సాగు చేస్తున్నందున లావుని పట్టా మంజూరి గురించి. పెంచికల పేట్ మండలం పోతేపల్లి గ్రామ సర్పంచ్ దుర్గం పోషన్న తమ గ్రామములో త్రాగు నీటి సమస్యను పరిష్కరించాలని దరఖాస్తు. జైనూర్ మండలం అశపల్లి గ్రామానికి చెందిన రాథోడ్ హరి తన వ్యవసాయ చేనులో గల సాగు నీటి బావి కూలిపోయినందున మరమ్మత్తు చేయడానికి నిధులు మంజూరు చేయాలని దరఖాస్తు. ఆసిఫాబాద్ మండలం గుండి గ్రామానికి చెందిన కోలే భిక్కాజి ఇతర డాటా ఎంట్రి ఆపరేటర్లు ప్రభుత్వం చేపట్టిన కుల ఘనన సర్వే వివరాలను ఆన్లైన్ చేసిన డబ్బులు చెల్లించాలని దరఖాస్తు చేసుకున్నారు. సిర్పూర్ టి మండలం జైభీం నగర్ కు చెందిన డోశీగ్రి తులసిరాం తమ తండ్రి గారి నుండి వారసత్వంగా వస్తున్న భూమిని పట్టా చేయుట గురించి దరఖాస్తు సమర్పించినారు. ఈ కార్యక్రమంలో సంబందిత శాఖల అధికారులు, అర్జిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# 5కె రన్ విజయవంతం




**కామారెడ్డి,మార్చ్ 09.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** మున్సిపల్ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రజాపాలన పట్టణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా 5కె రన్ నిర్వహించడం జరిగింది. మున్సిపల్ కార్యాలయం నుండి ఇందిరా గాంధీ స్టేడియం వరకు మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్,అడిషనల్ కలెక్టర్ మధు మోహన్ ,మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డి,మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కాసర్ల గోదావారి స్వామి,సహచర మున్సిపల్ కౌన్సిలర్ లతో కలిసి 5కె రన్ ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేపడుతున్న 99 రోజుల పట్టణ ప్రణాళిక కార్యక్రమాన్ని అందరూ సమిష్టిగా రాజకీయాలకు అతీతంగా విజయవంతం చేయాలని,పట్టణాన్ని సస్యశ్యామలం చేసే విధంగా ప్రణాళిక రూపందించుకొని కామరెడ్డి పట్టణాన్ని రాష్ట్రంలోనే అభివృద్ధిలో ముందుంచుదామని అన్నారు.అదే విధంగా ఈ 5కె రన్ లో ఉత్సాహంగా పాల్గొన్న కౌన్సిల్ మెంబర్స్ కీ,మున్సిపల్ సిబ్బందికి, పట్టణ ప్రజలకి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేసారు.అనంతరం ఇందిరా గాంధీ స్టేడియం లో అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఇటీవల జరిగిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు ప్రశంసా పత్రాలు,మెడల్స్ అందించి ప్రోత్సహించడం జరిగింది.

# మహిళా దినోత్సవం సందర్భంగా వైద్య సిబ్బందికి ఘన సత్కారం.....



**నేరెడ్ మెట్, మార్చి 09 (నేటి మనదేశమ్):** అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా వైద్య సేవల్లో అంకితభావంతో పనిచేస్తున్న మహిళా డాక్టర్లను గౌరవిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నేరెడ్ మెట్ మాతృపురి కాలనీ లో ఉన్న పట్టణ ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బందిని శాలువాలతో సత్కరించి బొకేలు అందజేశారు.శ్రీ గంగా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బిర్రు బాలమల్లయ్య, ట్రస్ట్ అడ్వైజరీ సభ్యకార్యకర్త సీర్ల అనిల్ కలిసి పట్టణ ఆరోగ్య కేంద్రం (యూపీహెచ్ సి ), ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్ సి )లో సేవలందిస్తున్న డాక్టర్లు మరియు సిబ్బందిని సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ సుష్మా, డాక్టర్ మాధవి, డాక్టర్ సృజనలకు శాలువాలు కప్పి పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా బాలమల్లయ్య మాట్లాడుతూ సమాజంలో మహిళలు ముఖ్యమైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యంగా వైద్య రంగంలో మహిళా డాక్టర్లు అంకితభావంతో పనిచేస్తూ ప్రజల ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. రోగులకు సరైన మందులు అందిస్తూ మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నందుకు వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంఅండ్ హెచ్ఓ లావణ్య రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది రాములు, సీహెచ్ఓ సంగమేష్, రాఘవ, సాయిబాబు తదితరులు పాల్గొన్నారు.

# కళాజాత ప్రదర్శనల ద్వారా ప్రజలను చైతన్య వంతులుగా చేయాలి. -జిల్లా కలెక్టర్ కె. హరిత




**ఆసిఫాబాద్, మార్చి 09 (నేటి మనదేశమ్):** : కళాజాత ప్రదర్శనల ద్వారా జిల్లాలో కుష్టు/బోద వ్యాదుల నివారణ పై ప్రజలకు చైతన్య వంతులను చేయాలని కలెక్టర్ కె. హరిత అన్నారు. సోమవారం రోజున జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళా కారులతో జిల్లాలో కుష్టు/బోద వ్యాధులపై అవగాహన కొరకు కళాజాత ప్రదర్శన రథాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కె.సీతారాం జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ అధికారి బానోత్ దత్తారావుతో కలిసి కలెక్టర్ జెండా ఊపి ప్రచార వాహనమును ప్రారంభించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతు జిల్లాలో కుష్టు బోదకాల వ్యాధులు విస్తరిస్తున్నందున నివారించడం పై తీసుకోవలసిన జాగ్రత్తలపై ప్రజలకు తెలంగాణ సంస్కృతి సారధి కళాకారులు తమ ప్రదర్శనల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి వాల్లని చైతన్య వంతులను చేయాలని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమములో కార్యక్రమ కోఅర్డినేటర్ శ్యాంలాల్, వైద్య సిబ్బంది, తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, తదితరులు పాల్గొన్నారు

# మహంకాళీ జాతర గోడ పత్రికలు ఆవిష్కరణ...



**ఆసిఫాబాద్, మార్చి 09 (నేటి మనదేశమ్):** : కొమరం భీం జిల్లా రెబ్బన మండలం ఇందిరానగర్ గ్రామంలో వెలసిన శ్రీ కనక దుర్గాదేవి స్వయంభూ శ్రీ మహంకాళీ దేవస్థానంలో ఏప్రిల్ 02, 03 వ తేదీలలో నిర్వహించే మహంకాళీ జాతర గోడ పత్రికలను ఆసిఫాబాద్ నియోజకవర్గ శాసన సభ్యురాలు కోవా లక్ష్మీ వారి నివాసంలో ఆవిష్కరించారు. సందర్భంగా ఆలయ ప్రధాన పూజారి దేవర వినోద్ జాతర ఆహ్వాన పత్రికను ఎమ్మెల్యే కోవా లక్ష్మికి అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ మున్సిపాల్ చైర్మన్ ఆకాష్, ఆలయ అధ్యక్షుడు మోడెమ్ తిరుపతి గౌడ్, ఆలయ ప్రధాన అర్చకుడు దేవార వినోద్ స్వామి, దుర్గం తిరుపతి, మిట్ట వెంకటేష్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా ఏర్పాట్లు చేయాలి

**రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**
**2027 పుష్కరాల ఏర్పాట్ల పై మంత్రి సమీక్ష**



**ధర్మపురి, మార్చి 09(నేటి మన దేశమ్ ప్రతినిధి):** :గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధికారులకు సూచించారు. 2027లో జరగనున్న గోదావరి పుష్కరాల ఏర్పాట్ల నేపథ్యంలో చేపట్టాల్సిన భూసేకరణ (ల్యాండ్ అక్విజిషన్) మరియు దేవాలయ అభివృద్ధి పనులపై రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, వయోవృద్ధుల, వికలాంగుల మరియు ట్రాన్స్ జెండర్ సాధికారత శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మరియు జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూరానున్న గోదావరి పుష్కరాలు రాష్ట్రానికి అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఆధ్యాత్మిక కార్యక్రమమని తెలిపారు. పుష్కరాలకు దేశం నలుమూలల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివస్తారని పేర్కొన్నారు. అందువల్ల భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందస్తుగా సమగ్ర ప్రణాళికతో ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. పుష్కరాలకు అవసరమైన భూముల సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేసి అభివృద్ధి పనులను త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు.జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ 2027 గోదావరి పుష్కరాల సందర్భంగా ధర్మపురి క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతోందని తెలిపారు. ఘాట్లు, రహదారులు, పార్కింగ్ స్థలాలు, తాగునీరు, పారిశుధ్యం, భద్రత వంటి మౌలిక సదుపాయాలను సమగ్రంగా అభివృద్ధి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. పుష్కరాల ఏర్పాట్లలో ఎటువంటి లోపాలు లేకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, మున్సిపల్ చైర్‌పర్సన్ నాగలక్ష్మి, దేవాలయ ఈఓ, తహసీల్దార్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

**CHANGE OF NAME**

B. RAJU (Old Name) S/o BAKKA MALLAIAH, R/o. H.No. 1-32-221, Plot No.450/A, Greenfield's colony near Kanjiguda, Alwal, Secunderabad, Hyderabad - 500015 . I changed my name as BAKKA RAJU (Aliyas) LANKA RAJU ( New Name ) .

# అమెరికాపై కనకవర్షం..

# వెనెజువెలా నుంచి రూ.923 కోట్ల విలువైన బంగారం



అమెరికాపై కనకవర్షం కురుస్తోంది. వెనెజువెలా నుంచి 100 మిలియన్ డాలర్ల (రూ.923 కోట్లు) విలువైన బంగారం యూఎస్‌కు వచ్చింది. ఈ విషయాన్ని అగ్రరాజ్య హోం మంత్రి డగ్ బర్గమ్ ధ్రువీకరించారు. "శుక్రవారం ఆ బంగారం వచ్చింది. ఇంకా ఆ దేశంలో 500 బిలియన్ డాలర్ల విలువైన బంగారం వనరులు ఉన్నాయి" అని వెల్లడించారు. వెనెజువెలా ప్రభుత్వ ఆధ్వర్యంలోని బంగారం మైనింగ్ కంపెనీ మినర్వెన్‌తో లావాదేవీలకు అనుమతిస్తూ అమెరికా ఇప్పటికే లైసెన్స్ జారీ చేసింది. ఆ సంస్థతో కలిసి తవ్వకాలు చేపట్టింది. ఇటీవల వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్స్‌తో బర్గమ్ భేటీ అయ్యారు. అలాగే అమెరికా మైనింగ్, మినరల్ కంపెనీలతోనూ చర్చలు జరిపారు. ఈ పరిణామాల తర్వాతే మంత్రి స్పందన వచ్చింది. ఖనిజ సంపన్న ప్రాంతాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి ఉన్న సంస్థలకు భద్రత కల్పిస్తామని డెల్సీ ప్రభుత్వం హామీ ఇచ్చిందని ఆయన వెల్లడించారు. ఆయా ప్రాంతాల్లో గెరిల్లా దళాలు, ఇతర వర్గాలు చురుగ్గా ఉంటాయి. ఎఇక, తాజా లైసెన్స్ కింద ఉత్తరకొరియా, రష్యా, ఇరాన్, క్యూబాకు చెందిన వ్యక్తులు, సంస్థలతో మినర్వెన్ ఒప్పందాలు చేసుకోవడంపై నిషేధం ఉంది. న

వెనెజువెలాలో సమృద్ధిగా ఉన్న కీలక ఖనిజాలపై చైనా ఆధిపత్యాన్ని ఎదుర్కొనేలా ట్రంప్ యంత్రాంగం ఈ చర్యలు తీసుకుంటోంది. డ్రగ్స్ అక్రమ రవాణా పేరు చెప్పి ఆ దేశ నాయకుడు నికొలస్ మదురోను అమెరికా బంధించి తీసుకెళ్లిన సంగతి తెలిసిందే. దీనివెనక ప్రధాన ఉద్దేశం చైనాను ఈ దేశాలకు దూరం పెట్టడమే. లాటిన్ అమెరికా దేశాల్లో డ్రాగన్ ప్రాబల్యం క్రమంగా పెరుగుతూ వస్తోంది.

అది అగ్రరాజ్యాన్ని కలవరపాటుకు గురిచేస్తోంది. దాంతో ఆయా దేశాల్లో వనరులను నియంత్రణలోకి తెచ్చుకునేందుకు తన అనుకూల ప్రభుత్వాలను ఏర్పాటు చేసుకునే పనిలో ఉంది.

# ఇరాన్ సుప్రీం లీడర్‌గా మొజ్తాబా ఖమేనీ ఎన్నిక



టెహ్రాన్: ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా దాడులు కొనసాగుతున్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా అయతుల్లా అలీ ఖమేనీ రెండో కుమారుడు మొజ్తాబా ఖమేనీ ఎన్నికైనట్లు ఇరాన్ అధికారికంగా ప్రకటించింది. 88 మందితో కూడిన అసెంబ్లీ ఆఫ్ ఎక్స్‌పర్ట్స్ బాడీ ఆయన్ను ఎన్నుకుంది. ఇరానియన్లు ఐక్యతను కాపాడుకోవాలని, మొజ్తాబా ఖమేనీకి మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చింది. నిర్ణయాత్మక ఓటు ద్వారా ఆయన ఎన్నికైనట్లు సమాచారం. ముజ్తబాకు ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్‌తో బలమైన సంబంధాలు ఉన్నాయి. ఫిబ్రవరి 28న అమెరికా-ఇజ్రాయెల్ జారిపిన దాడుల్లో అయతుల్లా అలీ ఖమేనీ మృతి చెందిన విషయం తెలిసిందే. మొజ్తాబా గాయపడినట్లు సమాచారం. ఆ దాడిలో ముజ్తాబా సైతం గాయాల పాలైనట్టు తాజాగా కథనాలు వెలువడ్డాయి. ముజ్తాబా గాయపడ్డారన్న వార్తలను ఇరాన్ వర్గాలు ఖండించాయి. ఆ రోజు ఆయన టెహ్రాన్ నగరంలోనే లేరని పేర్కొన్నాయి.

# జేడీ(యూ)లో చేరిన నితీష్ కుమారుడు నిశాంత్



పాట్నా : బీహార్ ముఖ్యమంత్రి నీతీష్ కుమార్ కుమారుడు నిశాంత్ కుమార్ నేడు అధికారికంగా జేడీ(యూ)లో చేరారు. పార్టీ ప్రధాన కార్యాలయంలో కేంద్ర మంత్రి లలన్ సింగ్, బిహార్ ఉప ముఖ్యమంత్రి విజయ్ చౌదరి, సీనియర్ నేతలు, మంత్రులు, ఎమ్మెల్యేల సమక్షంలో నిశాంత్ పార్టీలో చేరారు. తన తండ్రిలాగే నిశాంత్ కుమార్ (40) ఇంజనీరింగ్ గ్రాడ్యుయేట్ పూర్తి చేశారు. జెడి(యు) అధినేత రాజ్యసభకు వెళ్లి ముఖ్యమంత్రి పదవిని ఖాళీ చేయాలని నిర్ణయించిన నేపథ్యంలో ... నిశాంత్ కుమార్ పార్టీలోకి ప్రవేశించారు. ఆ పదవి ఇప్పుడు మిత్రపక్షమైన బిజెపికి దక్కనుంది. పార్టీలో చేరిన అనంతరం నిశాంత్ మాట్లాడుతూ ... "ప్రతి ఒక్కరికీ నేను కృతజ్ఞతలు తెలుపుతున్నాను. మీరందరూ నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకోవడానికి నేను ప్రయత్నిస్తాను. గత 20 ఏళ్లలో నా తండ్రి చేసిన సేవలకు నేను గర్విస్తున్నాను. బీహార్, మొత్తం దేశం గర్విస్తుంది. పార్టీ సభ్యుడిగా జేడీయూ బలోపేతానికి కృషి చేస్తాను. బీహార్‌లో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడమే పార్టీ లక్ష్యం. నా తండ్రి నితీష్ రాజ్యసభకు వెళ్లడం ఆయన తీసుకున్న వ్యక్తిగత నిర్ణయం.. దానిని స్వాగతిస్తున్నా " అని అన్నారు. అనంతరం సంజయ్ ఝా మాట్లాడుతూ .... నితీష్ రాజ్యసభకు వెళుతున్నప్పటికీ, బీహార్ ప్రభుత్వం 2030 వరకు ఆయన మార్గదర్శకత్వంలో పనిచేస్తూనే ఉంటుంది అని చెప్పారు. నితీష్ కుమార్ రాజీనామా తర్వాత ఏర్పడే కొత్త ప్రభుత్వంలో నిశాంత్‌ను డిప్యూటీ సిఎంగా చేయాలని "ఏకగ్రీవ" నిర్ణయం తీసుకున్నారని, నితీష్‌కు సన్నిహితుడిగా భావిస్తున్న హర్నౌత్‌కు చెందిన జెడి(యు) ఎమ్మెల్యే హరి నారాయణ్ సింగ్ పేర్కొన్నారు, ఈ వాదనను ఇతర శాసనసభ్యులు ఇప్పటివరకు ఖండించారు.

# 7 గంటలపాటు ప్రయాణించి వెనక్కి మళ్లిన ఇండిగో విమానం



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో ఉద్రిక్తతల కారణంగా ఢిల్లీ నుంచి మాంచెస్టర్ కు బయలుదేరిన ఇండిగో విమానం యూటర్న్ తీసుకుంది. ఇథియోపియా సరిహద్దులో ప్రవేశిస్తున్న సమయంలో గగనతల ఆంక్షల కారణంగా ఏడు గంటల పాటు ప్రయాణించిన విమానం వెనక్కి మళ్లాల్సి వచ్చినట్లు విమానయాన సంస్థ వెల్లడించింది. ఇండిగో తెలిపిన వివరాల మేరకు .... తమ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానం సోమవారం తెల్లవారుజామున ఢిల్లీ నుంచి మాంచెస్టర్ బయల్దేరింది. పశ్చిమాసియాలో పలు దేశాల గగనతలాలు మూసి ఉండడంతో.. మరోమార్గంలో గల్ఫ్ ఆఫ్ అడెన్, ఆఫ్రికా మీదుగా ఏడు గంటలపాటు ప్రయాణించి ఇథియోపియా సరిహద్దుకు చేరుకుంది. మరో నాలుగు గంటల్లో మాంచెస్టర్ చేరుకోవాల్సి ఉండగా, చివరి నిమిషంలో ఇథియోపియా ప్రభుత్వం గగనతల ఆంక్షలు విధించింది. దీంతో విమానం వెనక్కి మళ్లాల్సి వచ్చింది. ప్రయాణాన్ని తిరిగి ప్రారంభించే అవకాశాలపై సంబంధిత అధికారులతో చర్చలు జరుపుతున్నట్లు విమానయాన సంస్థ అధికారులు వెల్లడించారు.

# బ్రిటన్‌లో టెలిసర్జరీ క్లినికల్ సేవ ప్రారంభం



లండన్: బ్రిటన్‌లో తొలి టెలిసర్జరీ క్లినికల్ సేవ విజయవంతంగా ప్రారంభమైంది. లండన్‌లో నిపుణులైన వైద్యులు దీనిద్వారా జిబ్రాల్టర్‌లో ఉన్న రోగులకు దూర నియంత్రణ సాంకేతికతతో శస్త్రచికిత్స సేవలు అందించగలుగు తున్నారు. జిబ్రాల్టర్ హెల్త్ అథారిటీతో కలిసి లండన్లోని కింగ్స్ కాలేజ్ ఆసుపత్రి, గైస్ ఆసుపత్రిలో కన్సల్టెంట్ యూరాలజిస్టుగా ఉన్న డాక్టర్ కల్యాణ్ గుదారు నాయకత్వంలో ఈ వినూత్న కార్యక్రమాన్ని అమలుచేశారు. ఇప్పటివరకు జిబ్రాల్టర్‌లోని రోగులు కొన్ని శస్త్రచికిత్సల కోసం లండన్‌కు వెళ్లాల్సి వచ్చేది. ఇప్పుడు టెలిసర్జరీ అందుబాటులోకి రావడంతో అదేస్థాయి నాణ్యమైన సేవలు స్థానికంగానే అందుబాటులోకి వచ్చాయి. ఈ విధానంలో రెండు శస్త్రచికిత్సలు పూర్తికాగా మూడోది త్వరలో చేయనున్నారు. భౌగోళిక దూరాలను అధిగమించి నిపుణ వైద్యసేవల్ని రోగులకు చేరువ చేయడానికి ఆధునిక సాంకేతికత దోహదపడుతోందని డాక్టర్ కల్యాణ్ ఈ సందర్భంగా పేర్కొన్నారు. ప్రపంచ వైద్యరంగంలో టెలిసర్జరీ వైద్య సేవల విస్తరణకు ఇది స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

## ట్రంప్‌ను వదిలిపెట్టం !

## ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి లారిజాని

టెహ్రాన్ : సుప్రీం నేత ఆయతుల్లా అలీ ఖమేనీని హత్య చేసిన అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మూల్యం చెల్లించుకోక తప్పదని ఇరాన్ జాతీయ భద్రతా మండలి కార్యదర్శి అలీ లారిజాని హెచ్చరించారు. ఖమేనీకి అత్యంత సన్నిహితుల్లో ఒకరైన ఆయన.. తమ నాయకుడి హత్యకు ప్రతీకారం తీర్చుకుంటామంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'మేం ట్రంప్‌ను వదిలిపెట్టం. ఖమేనీ హత్యకు ఆయన తగిన మూల్యం చెల్లించుకోవాల్సిందే.

# పశ్చిమాసియా పరిణామాలు ఆందోళనకరం

## విదేశాంగ మంత్రి జయశంకర్



న్యూఢిల్లీ : పశ్చిమాసియాలో జరుగుతున్న సంఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని విదేశాంగ మంత్రి ఎస్. జయశంకర్‌లు రాజ్యసభలో పేర్కొన్నారు. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు, ప్రాంతీయ ఉద్రిక్తతలపై మాట్లాడుతూ .... సమస్యలకు చర్చలు, సంప్రదింపుల ద్వారా పరిష్కారం కనుక్కోవాలని భారత్ విశ్వసిస్తోందని చెప్పారు. ప్రధాని మోడీ ఈ పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నారని ఆయన అన్నారు. సంక్షోభం ప్రారంభమైనప్పటి నుంచి ప్రాంతంలోని పరిస్థితులను అంచనా వేస్తున్నామని, ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న దేశాల్లో చిక్కుకున్న భారతీయులను సురక్షితంగా తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నామని జయ శంకర్ అన్నారు. ఇరాన్‌లో వేలాది మంది భారతీయులు వున్నారని, కొందరు చదువు కోసం వెళ్లగా, మరికొందరు ఉద్యోగాల కోసం వెళ్లారని చెప్పారు.

దేశ ఇంధన భద్రతకు ఈ ప్రాంతం కీలకమని, ఆయిల్-గ్యాస్ సరఫరా కంపెనీలు ఉన్నాయని పేర్కొన్నారు. అత్యవ సరం కాని పర్యటనలు మానుకోవాలని భారతీయులకు మంత్రి సలహా ఇచ్చారు.

# నేపాల్‌లో ఆర్ఎస్‌పీ ప్రభంజనం

- సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం
- ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్న బాలేంద్ర!



కాఠ్‌మాండూ: హిమాలయ దేశం నేపాల్ రాజకీయ నాయకత్వంలో తరం మార్పిడి ఖాయమైంది. దశాబ్దాలుగా దేశంలో వేళ్లూను కొని ఉన్న పార్టీలను మట్టికరిపిస్తూ.. 'రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (ఆర్ఎస్‌పీ)' తాజా సార్వత్రిక ఎన్నికల్లో అఖండ విజయం సాధించింది. ఆ పార్టీకి చెందిన జెన్ జీ నేత బాలేంద్ర షా (బాలెన్) నూతన ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. నేపాల్ పార్లమెంటులో మొత్తం 275 స్థానాలు ఉన్నాయి. వాటిలో 165 సీట్లకు సభ్యులను ప్రత్యక్ష ఓటింగ్ విధానంలో ఎన్నుకుంటారు. మిగతా 110 స్థానాలను దామాషా విధానంలో భర్తీ చేస్తారు. ఈ నెల 5న సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. ప్రత్యక్ష ఓటింగ్ జరిగిన 165 స్థానాలకుగాను ఇప్పటి వరకూ 159 చోట్ల ఫలితాలు వెల్లడయ్యాయి. వీటిలో ఆర్ఎస్‌పీ 122 సీట్లు గెల్చుకుంది. 17 సీట్లతో నేపాలీ కాంగ్రెస్ రెండో స్థానంలో ఉంది. మాజీ ప్రధానమంత్రి కె.పి.శర్మ ఓలి నేతృత్వంలోని కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ నేపాల్ (యూనిఫైడ్ మార్క్సిస్ట్-లెనినిస్ట్) ఖాతాలో ఇప్పటి వరకు ఎనిమిది సీట్లే చేరాయి. మరో రెండు చోట్ల అది ఆధిక్యంలో ఉంది. నేపాల్ కమ్యూనిస్టు పార్టీ ఏడు సీట్లు దక్కించుకుంది. కాఠ్‌మాండూ లోయలోని మూడు జిల్లాల్లో మొత్తం 15 నియోజక వర్గాలను ఆర్ఎస్‌పీ క్లీన్‌స్వీప్ చేసింది. 35 ఏళ్ల బాలెన్ ప్రధాని పీఠమెక్కితే.. నేపాల్‌లో ఆ పదవిని అధిష్ఠించిన తొలి మాధేసీ నేతగా, అత్యంత పిన్న వయసు ప్రధానమంత్రిగా రికార్డు సృష్టిస్తారు. ఝాపా-5 నియోజక వర్గంలో కె.పి.శర్మ ఓలిని బాలెన్ 50 వేలకుపైగా ఓట్ల తేడాతో ఓడించిన సంగతి తెలిసిందే. ఆర్ఎస్‌పీని 2022లో రవి లమిచానె స్థాపించారు. ఈ ఎన్నికల్లో ఆయన చిత్వాన్-2 నియోజకవర్గంలో భారీ మెజార్టీతో గెలుపొందారు.


# అంతర్జాతీయ న్యాయం చచ్చుబడిపోయింది !

- ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయిల్ దాడి నేపథ్యంలో రష్యా వ్యాఖ్య
- భద్రతా మండలి పి-5 భేటీకి పిలుపు

మాస్కో / టెహ్రాన్ : ఇరాన్‌పై అమెరికా - ఇజ్రాయెల్ యుద్ధోన్మాదంతో దాడులు కొనసాగిస్తున్న నేపథ్యంలో రష్యా కీలక ప్రకటన చేసింది. అంతర్జాతీయ న్యాయం చచ్చుబడి పోయిందని తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో తాజా పరిణామాలపై చర్చించేందుకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు (పి-5) తక్షణమే భేటీ కావాలని పిలుపునిచ్చింది. ప్రపంచ భద్రత, సుస్థిరతలపై చర్చించేందుకు పి-5లోని రష్యా, చైనా, అమెరికా, ఫ్రాన్స్, బ్రిటన్ భేటీ కావాలని తమ అధ్యక్షులు పుతిన్ కోరుకుంటున్నారని రష్యా ప్రభుత్వ అధికార ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ తెలిపారు. ఆదివారం ఆయన ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ పుతిన్ ప్రతిపాదన మేరకు ఐక్యరాజ్యసమితి భద్రతా మండలిలోని ఐదు శాశ్వత సభ్య దేశాలు భేటీ కావాల్సిన అవసరం ఉందన్నారు. కోవిడ్-19 సంక్షోభ కాలానికి ముందు కూడా ఒకసారి ఇదే ప్రతిపాదనను పుతిన్ చేశారని ఆయన గుర్తు చేశారు. అంతర్జాతీయ న్యాయం అనేది దాదాపు నశించిపోయిందని, ఇలాంటప్పుడు అంతర్జాతీయ న్యాయంలోని నిబంధనలు, సూత్రాలను అనుసరించమని ఇతరులకు ఎలా చెప్పగలమో తనకు అర్థం కావడం లేదన్నారు. కనీసం అంతర్జాతీయ న్యాయం అంటే ఏమిటో నిర్వచించే పరిస్థితిలో కూడా ఇప్పుడెవరూ లేరని ఆయన తెలిపారు. వాస్తవానికి అంతర్జాతీయ న్యాయం అనేది ఇంకా మిగిలి లేదని పెస్కోవ్ పేర్కొన్నారు.

# ట్రంప్ తదితరుల హత్యకు ప్లాన్

- ఇరాన్ ప్రోద్బలంతో రంగంలోకి ఆసిఫ్ మర్చంట్
- పాకిస్థానీని దోషిగా తేల్చిన స్థానిక కోర్టు



న్యూయార్క్ : డోనాల్ట్ ట్రంప్‌ను హత్య చేసేందుకు ప్లాన్ చేసిన కేసులో పాకిస్థానీ వ్యక్తిని అమెరికా న్యాయశాఖ శుక్రవారం దోషిగా తేల్చింది. ఇరాన్ ఆదేశాల ప్రకారం అతను అమెరికా రాజకీయ వేత్తలను హత్య చేసేందుకు ప్లాన్ చేసినట్లు అమెరికా న్యాయశాఖ ఆరోపించింది. నిందిత వ్యక్తిని ఆసిఫ్ మెర్చంట్‌గా గుర్తించారు. 2020లో ఇరాన్ మిలిటరీ నేత ఖాసిమ్ సొలేమని హత్యకు ట్రంప్ ఆదేశించారు. ఈ నేపథ్యంలో ట్రంప్‌తో పాటు కొందరు అమెరికా నేతలను హత్య చేయాలని ఆసిఫ్ మెర్చంట్ ప్లాన్ చేశారు. దీని కోసం అమెరికాలో కొందర్ని రిక్రూట్ చేసేందుకు అతను ప్లాన్ చేశాడు. ఆసిఫ్ టార్గెట్‌లో ట్రంప్‌తో పాటు జో బైడెన్, నిక్కీ హేలీ కూడా ఉన్నారు. ఇరాన్ అధికారుల ఆదేశాల ప్రకారం అమెరికా నేతల హత్య కోసం ఆసిఫ్ రిక్రూట్మెంట్‌కు పాల్పడ్డాడని, దీన్ని ఉగ్రవాద చర్యగా భావిస్తున్నామని అమెరికా న్యాయశాఖ పేర్కొన్నది. న్యూయార్క్ సిటీ కోర్టు ఈ కేసుపై గత వారం వాదనలు జరుగుతున్నాయి. అయితే ఇరాన్‌లోని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్‌తో కలిసి హత్యలకు ప్లాన్ చేసినట్లు ఆసిఫ్ మర్చెంట్ అంగీకరించాడు. అయితే టెహ్రాన్‌లో ఉన్న తన ఫ్యామిలీని కాపాడుకోవాలన్న భయంతో ఆ పనిచేసినట్లు చెప్పాడు. ఇరాన్ టాప్ కమాండర్ ఖాసీం సులేమాని హత్యకు ప్రతీకారంగా.. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తో సహా ఇతర రాజకీయ నేతల హత్యకు కుట్రలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటోన్న పాకిస్థాన్ వ్యాపారి ఆసిఫ్ మర్చంట్ ను యూఎస్‌లోని బ్రూక్లిన్ న్యాయస్థానం దోషిగా తేల్చింది. ఈ మేరకు తాజాగా తీర్పు వెలువరించింది. ఇరాన్‌తో సంబంధాలున్న అతడికి ఈ కుట్ర కేసులో జీవిత ఖైదు పడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కోర్ వద్ద ఆసిఫ్ మర్చంట్ శిక్షణ పొందినట్లు రుజువైందని అమెరికా న్యాయస్థానం పేర్కొంది. ప్రముఖ రాజకీయ నాయకుల హత్య కోసం ఐఆర్‌జీసీ తనను 2024లో అమెరికాకు పంపించిందని అతడు విచారణలో అంగీకరించాడు. అయితే, తుది లక్ష్యం ఎవరనేది తనకు వెల్లడించలేదని తెలిపాడు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్, మాజీ అధ్యక్షుడు జో బైడెన్ , 2024 అధ్యక్ష రేసులో ఉన్న నిక్కీ హేలితో సహా పలువురు కీలక రాజకీయ నేతలు తమ టార్గెట్‌లో ఉన్నట్లు పేర్కొన్నాడు. అయితే, ఈ ఆరోపణలను ఇరాన్ గతంలోనే ఖండించింది. ఈ హత్య కుట్రతో తమకు సంబంధం లేదని తెలిపింది. పాకిస్థాన్‌లోని పలు బ్యాంకుల్లో కొన్నేళ్ల పాటు పని చేసిన ఆసిఫ్.. ఆ తర్వాత వస్త్ర వ్యాపారంలోకి అడుగుపెట్టాడు. అతడికి పాక్‌లో వివాహం కాగా.. ఇరాన్‌కు చెందిన మహిళనూ పెళ్లి చేసుకున్నట్లు తెలిసింది. 2024 ఏప్రిల్‌లో అమెరికాకు వచ్చిన ఆసిఫ్.. కిరాయి హంతకుల ఏర్పాటు కోసం ఓ వ్యక్తితో తన ప్రణాళిక గురించి చర్చించాడు. అయితే, ఆ వ్యక్తి అండర్‌కవర్‌లో ఉన్న అధికారిగా సమాచారం. అధ్యక్ష ఎన్నికల సమయంలో పెన్సిల్వేనియాలో ట్రంప్‌పై హత్యాయత్నం జరిగిన సంగతి తెలిసిందే. దీనికి ఒకరోజు ముందు అండర్ కవర్ అధికారి సమాచారం మేరకు.. ఆసిఫ్‌ను పోలీసులు అరెస్టు చేశారు. పాక్‌కు పారిపోయేందుకు విమానం ఎక్కడానికి సిద్ధమవుతుండగా అతడిని పట్టుకున్నారు.

## ఇరాన్ ఆర్థిక మూలాలపై యుద్ధోన్మాద పడగ

టెహ్రాన్ : అమెరికా, ఇజ్రాయిల్ యుద్ధోన్మాద దాడులు తొమ్మిదో రోజు అయిన ఆదివారం కూడా కొనసాగాయి. ఇరాన్‌కు ఆర్థిక మూలాలను దెబ్బతీసే వ్యూహంతో తొలిసారి చమురు నిల్వల గోదాములను, సరఫరా కేంద్రాలను లక్ష్యంగా చేసుకొని అమెరికా, ఇజ్రాయిల్ సంయుక్త దాడులు చేపట్టాయి. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లోనూ, పొరుగునున్న అల్‌బోర్జ్ ప్రావిన్సులోని చమురు నిల్వ గోదాములు, సరఫరా కంపెనీల క్షేత్రాలను ధ్వంసం చేశాయి. ఈ దాడులతో అక్కడ భయానక పరిస్థితులు నెలకొన్నాయి. ఆకాశాన్నింటేలా మంటలు ఎగిసిపడ్డాయి.

## పల్లెప్రకృతి వనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల తీరును పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి,మార్చ్ 08.(నేటి మనదేశమ్ ప్రతినిధి)** బిక్నూర్ మండలం, అంతంపల్లి గ్రామం ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సోమవారం బిక్నూర్ మండలం అంతంపల్లి గ్రామంలో నిర్వహిస్తున్న పల్లె ప్రకృతి వనాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనుల కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ పరిశీలించారు. ఈ సందర్భంగా పల్లె ప్రకృతి వనంలో నాటిన మొక్కల పెరుగుదల, నిర్వహణ పనులను ఆయన సమీక్షించారు. పల్లె ప్రకృతి వనాల్లో నాటిన మొక్కలు బాగా పెరిగేలా ప్రతిరోజూ నీరు పోయడం,పిచ్చి మొక్కలను తొలగించడం, చుట్టూ శుభ్రత పాటించడం, క్రమం తప్పకుండా నిర్వహణ (మెయింటెనెన్స్) పనులు చేయడం ఎంతో ముఖ్యమని కలెక్టర్ తెలిపారు. మొక్కల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుని అవి చెట్లుగా ఎదిగే వరకు నిరంతరంగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. గ్రామ ప్రజలు, ప్రజాప్రతినిధులు ఈ కార్యక్రమంలో భాగస్వాములై మొక్కలను కాపాడాలని ఆయన కోరారు. అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని కలెక్టర్ ఆరా తీశారు. పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, ఇళ్ల నిర్మాణం వేగంగా పూర్తి చేయాలని సూచించారు. అర్హులైన లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణం సమయానికి పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని, గృహప్రవేశాలకు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి ఓ శ్రీనివాస్,వార్డు మెంబర్లు, సర్పంచ్, ఉప సర్పంచ్ , స్థానిక అధికారులు, గ్రామ ప్రజలు , ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చెత్తను చెత్తకుండీలోనే వేయండి, పార్కు అందాన్ని పెంచండి



**సిద్దిపేట మార్చ్ 09 నేటి మనదేశమ్ ప్రతినిధి :** ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యచరణ ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట పట్టణంలోని పార్కులు,పట్టణ ప్రకృతి వనాలలో పారిశుద్ధ్య పనులను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా మైత్రివనం పార్కులో కమిషనర్ అశ్రిత్ కుమార్ చీపురు పట్టి అందులోని ఎండుటాకులను కుప్పగా ఊడ్చి, పార్క్ లో అక్కడక్కడ పెరిగిన పిచ్చి గడ్డి, చీదు తొలగింప చేయడం జరిగింది. అనంతరం మైత్రివనం పట్టణ ప్రకృతి వనంలో సైతం ఎండిపోయిన పిచ్చి మొక్కలు, పిచ్చి గడ్డి తొలగింప చేయడం జరిగింది. కుప్పగా ఊడ్చినటువంటి ఎండుటాకులు సేంద్రియ ఎరువు తయారీ కేంద్రాలకు తరలించాలని సిబ్బందిని ఆదేశించారు. పార్కులు, బహిరంగ ప్రదేశాలను శుభ్రంగా ఉంచడం ద్వారా పర్యావరణాన్ని కాపాడవచ్చు మరియు వ్యాధులను నివారించవచ్చన్నారు. పారిశుద్ధ్య కార్మికులు రోజూ చెత్తను తొలగించడం, ఆకులు ఊడ్చడం, చెత్త డబ్బాలను ఖాళీ చేయడం, పొదలను కత్తిరించడం వంటి పనులు చేస్తున్నారని,ఈ పనుల వల్ల పార్కులు నివాసయోగ్యంగా, సురక్షితంగా మరియు ఆహ్లాదకరంగా ఉంటున్నాయన్నారు. ఆహ్లాదం కొరకు పార్కులోకి వచ్చినవారు ఏవైనా తినుబండారాలు, ఇతర పానీయాలు సేకరించినట్లయితే అతి ప్లాస్టిక్ బాటల్, గ్లాసులను మున్సిపల్ ఏర్పాటుచేసిన చెత్త డబ్బులో మాత్రమే వేయాలని ఎక్కడపడితే అక్కడ వేయకూడదని సూచించారు.

## హాస్టల్ విద్యార్థులకు అస్వస్థత

- కలుషిత ఆహారం తిన్న విద్యార్థులు.
- ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యం.
- హాస్టల్ నిర్వాహకులపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.





**మణుగూరు మార్చి 09 (నేటి మన దేశమ్):–** మణుగూరు మహాత్మ జ్యోతి పూలే గురుకుల బాలికల హాస్టల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థినీలకు అస్తవస్థకు గురైన సంఘటన సోమవారం నాడు చోటుచేసుకుంది. ఈ ఘటనకు సంబంధించిన బాలికలు తెలిపిన వివరాల ప్రకారం మణుగూరు అంబేద్కర్ సెంటర్లో నిర్వహిస్తున్న మహాత్మ జ్యోతి పూలే బాలికల గురుకుల హాస్టల్ కి సంబంధించిన విద్యార్థులు నిన్న ఆదివారం రోజున హాస్టల్ విద్యార్థుల తల్లిదండ్రులు చూడడానికి వచ్చిన సందర్భంలో బయట నుంచి తెచ్చిన బిర్యాని ఏడుగురు విద్యార్థినిలు పంచుకొని తినగా వారికి ఆదివారం రాత్రి అస్వస్థకు గురికాగా హాస్టల్ సిబ్బంది వారిని పరిశీలించి మాత్రలు అందించగా వారిలో ముగ్గురు విద్యార్థులు మాత్రం అస్వస్థత తీవ్రతగా వాంతులు అవడంతో సోమవారం నాడు స్థానిక ప్రభుత్వ వంద పడకల ఆసుపత్రికి తీసుకువెళ్లి వైద్యం అందించారు.

**హాస్టల్ నిర్వాహకులపై మండిపడ్డ మాజీ ఎమ్మెల్యే రేగా కాంతారావు.** మణుగూరు స్థానిక మహాత్మ జ్యోతి పూలే బాలికల గురుకుల హాస్టల్లో కలుషిత ఆహారం తిని విద్యార్థులకు అస్వస్థత కావడంతో స్థానిక వంద పడకల ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్న విద్యార్థులను సందర్శించిన ఆయన ఫోన్లో హాస్టల్ నిర్వాహకులను ఆరా తీయగా బయటి ఆహార పదార్థాలు హాస్టల్ లోనికి అనుమతి ఇవ్వడంపై ఆయన మండిపడ్డారు. ఈ ఘటనపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అయినా అధికారులను డిమాండ్ చేశారు.

## "రైల్వే గేట్ ఫ్రీ మల్కాజ్‌గిరి లక్ష్యం"

- రైల్వే జీఎంను కలిసిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



**మల్కాజిగిరి, మార్చి 09 (నేటి మనదేశమ్):** మల్కాజ్‌గిరి నియోజకవర్గాన్ని రైల్వే గేట్ల సమస్యల నుంచి పూర్తిగా విముక్తి చేసి "రైల్వే గేట్ ఫ్రీ మల్కాజ్‌గిరి"గా అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్న మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి సోమవారం సికింద్రాబాద్‌లోని సౌత్ సెంట్రల్ రైల్వే ప్రధాన కార్యాలయంలో జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు రైల్వే లెవెల్ క్రాసింగ్‌ల వద్ద ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించి, సమస్యల శాశ్వత పరిష్కారానికి పలు వినతిపత్రాలు సమర్పించారు. మల్కాజ్‌గిరి పరిధిలోని రైల్వే గేట్ల వద్ద ట్రాఫిక్ సమస్యలు తీవ్రంగా ఉన్నాయని పేర్కొన్న ఎమ్మెల్యే, ముఖ్యంగా రోడ్ అండర్ బ్రిడ్జ్‌లు (ఆర్ యూ బి ) నిర్మాణం చేపట్టాలని కోరారు. మచ్చబొల్లారం డివిజన్‌లోని రైల్వే బజార్ స్టేషన్ సమీపంలో రైల్వే టన్నెల్ నిర్మాణం చేయాలని, బొల్లారం రైల్వే స్టేషన్ వద్ద ఉన్న ఎల్‌సీ--250 వద్ద ప్రతిపాదించిన రోడ్ ఓవర్ బ్రిడ్జ్ (ఆర్ ఓ బి ) స్థానంలో రోడ్ అండర్ బ్రిడ్జ్ నిర్మించాలని సూచించారు. అలాగే మల్కాజ్‌గిరి రైల్వే స్టేషన్ పరిసరాల్లో వర్షపు నీరు, డ్రైనేజీ నీరు రోడ్లపైకి చేరి ప్రయాణికులకు ఇబ్బందులు కలిగిస్తున్న సమస్యను పరిష్కరించాలని కోరారు. ఆర్‌కే పురం రైల్వే స్టేషన్ సమీపంలోని రైల్వే గేట్ వద్ద పాదాచారులు సురక్షితంగా వెళ్లేందుకు ప్రత్యేక మార్గం ఏర్పాటు చేయాలని కూడా అభ్యర్థించారు. తుర్కపల్లి, జనప్రియ మచ్చబొల్లారం, వాజ్‌పేయి నగర్, సఫిల్‌గూడా ప్రాంతాల్లో ఇప్పటికే శంకుస్థాపన చేసిన ఆర్ యూ బి పనులను వేగవంతం చేయాలని కోరారు. ఈ అంశాలపై స్పందించిన సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాత్సవ సమస్యలను సానుకూలంగా పరిగణనలోకి తీసుకుని, త్వరలో సంబంధిత శాఖలతో సంయుక్త పరిశీలన నిర్వహించి తగిన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో రైల్వే అధికారులు కిరణ్, శ్రీనివాస్, మాజీ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, నేమురి శ్రీధర్ గౌడ్, అమీనుద్దీన్, చిన్న యాదవ్, హేమంత్ పటేల్, బైరు అనిల్, వెంకటేష్, నర్సింగ్ రావు, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి కార్పొరేషన్ కు వెంటనే నిధులు కేటాయించాలి

ఏప్రిల్ లో కరీంనగర్ రెడ్డి బహిరంగ సభ

రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతిరెడ్డి



**కరీంనగర్, మార్చి 09 : నేటి మన దేశ మ్ ప్రతినిధి** పేద రెడ్డి యువత కు ఉపాధి అవకాశాలు కల్పించాలని రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసి నిధులు కేటాయించకుండా, పాలకవర్గాన్ని ఏర్పాటు చేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వెంటనే రెడ్డి కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలని రెడ్డి ఐక్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధి తిరుపతి రెడ్డి డిమాండ్ చేశారు . ఈ మేరకు తిరుపతి రెడ్డి మీడియాకు పత్రిక ప్రకటన విడుదల చేశారు. నెల రోజులలో కార్పొరేషన్ ఏర్పాటు చేయక పోతే ఎప్రిల్ నెల చివరి వారంలో కరీంనగర్ లో రెడ్డి ఐక్య వేదిక ఆధ్వర్యంలో అన్ని రెడ్డి సంఘాలను కలుపుకొని రెడ్ల రణ భేరి పేర బహిరంగ సభ నిర్వహిస్తామని, ప్రభుత్వానికి తమ శక్తి చాటి చెప్తామన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో అధికారం లోకి వచ్చిన వెంటనే రెడ్డి కార్పొరేషన్ రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించడం జరిగింది. కానీ రెండు సంవత్సరాలు గడుస్తున్నా ఇప్పటివరకు నిధులు కేటాయించకుండా, పాలకవర్గాన్ని ఏర్పాటు చేయలేదని, వెంటనే పాలకవర్గాన్ని ఏర్పాటు చేసి రూ.2000 కోట్లతో ప్రత్యేక నిధిని కేటాయించాలని ఆయన కోరారు. కార్పొరేషన్ పై ప్రభుత్వం స్పందించకపోతే కార్పొరేషన్ నిధుల సాధన లక్ష్యంగా ఏప్రిల్ మాసంలో భారీ బహిరంగ సభకు సన్నద్ధం మవుతున్నట్లు తెలిపారు .

## అభివృద్ధి పనులను కొనసాగిస్తూ పెండింగ్ ఫైళ్లను పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల, మార్చి 9, నేటి మనదేశమ్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా అభివృద్ధి పనులను కొనసాగిస్తూ కార్యాలయాలలో పెండింగ్ ఫైళ్లను త్వరగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో చేపట్టిన ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 12వ తేదీ వరకు కార్యచరణ రూపొందించడం జరిగిందని, క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని తెలిపారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిలలో 99 రోజుల పాటు కార్యచరణ అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని, ప్రభుత్వ కార్యాలయాలలో పెండింగ్ లో ఉన్న ఫైళ్లను పూర్తిగా పరిష్కరించాలని తెలిపారు. ప్రభుత్వ శాఖల అధికారులు వారి పరిధిలోని అంశాలపై ప్రణాళికలు సిద్ధం చేసి దశల వారీగా పూర్తి చేయాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలలో, కళాశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. వేసవి దృష్ట్యా త్రాగునీటికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని తెలిపారు. అనంతరం క్యాతనపల్లి మున్సిపల్ పరిధిలో అమృత్ పథకంలో భాగంగా చేపట్టిన నీటి ట్యాంకు, ఇతర నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## వ్యాపార సంఘం అధ్యక్షులు వడ్లకొండ కనకయ్య గౌడ్ రోడ్లపై ఉన్న దుమ్ము ని. సీడ్ బ్రేకులు వెయ్యాలని నేషనల్ హైవే పిడి కి వినతి పత్రం



**మందమర్రి మార్చి 09 (నేటి మనదేశమ్):** మన వ్యాపారస్థుల ముఖ్య సమస్యలో భాగంగా మేము నేషనల్ హై వే" ప్రాజెక్ట్ డైరెక్టర్ అజయ్ మణి. కలవడం జరిగింది. నిత్యం మన షాపుల ముందు ఉన్న రోడ్లపై ఉన్న దుమ్ము తో వ్యాపారాస్తులు చాలా ఇబ్బంది పడుతున్న విషయం తెలిసిందే. ఈ విషయం. పి. డి. దృష్టికీ తీసుకెళ్లడం జరిగింది.... దుమ్ము మరియు స్పీడ్ బ్రేకర్స్ విషయం లో వారికి మన వ్యాపార సంఘం తరుపున ప్రాజెక్ట్ డైరెక్టర్. రేపర్సెంటేషన్ ఇవ్వడం జరిగింది. వారు ఈ విషయంలో స్పందించి తగు చర్యలు చెపడతాము అని హామీ ఇవ్వడం జరిగింది.

## తోటి డ్రైవర్ అండ్ ఓనర్ కూతురుకు పెళ్లి కానుకగా 2016 రూపాయలు ఆటో యూనియన్ అధ్యక్షులు మొయ్య రాంబాబు ఇవ్వడం జరిగింది



**మందమర్రి మార్చి 09 (నేటి మనదేశమ్):** 08/03/2026రోజున మందమర్రి మార్కెట్ కు చెందిన పొన్నంశంకర్ గౌడ్ అనే ఆటో డ్రైవర్ అండ్ ఓనర్ కూతురు మానస పెండ్లికి ఆటో యూనియన్ అధ్యక్షులు మొయ్య రాంబాబు మేనిఫెస్టో పెట్టిన విధంగా ఆడపిల్ల పెళ్లి కానుకగా 2016 రూపాయలు ఇవ్వడం జరిగినది అంతేకాకుండా మొయ్య లావణ్య ట్రస్ట్ ద్వారా పేదవారు ఎవరు చనిపోయిన కానీ 25 కిలోల బియ్యం ఇవ్వడం జరుగుతుంది త్వరలో ఫ్రీజర్ బాక్స్ కూడా తెప్పియడం జరుగుతుంది. ఆటో యూనియన్ కమిటీ మెంబర్లు పాల్గొనడం జరిగింది అధ్యక్షులు: మొయ్య రాంబాబు, ఉపాధ్యక్షులు: బత్తిని రాజేష్ యాదవ్,రమేష్. శంకర్. దుర్గం శీను. తదితరులు పాల్గొన్నారు

## ప్రతి కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలి

ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలి - కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల, మార్చి : 09 నేటి మన దేశమ్ ప్రతినిధి** ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక పకడ్బందీగా అమలు చేయాలని, ప్రతి ప్రభుత్వ కార్యాలయం పరిశుభ్రంగా ఉండాలని కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. ప్రజాపాలన –ప్రగతి ప్రణాళిక లో 99 రోజుల కార్యక్రమాల అమలుపై జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో ఆయా శాఖల అధికారులతో సోమవారం కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడారు. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని ప్రతి జిల్లా కార్యాలయం, సిరిసిల్ల, వేములవాడ, ఆయా ప్రాంతాల్లోని జిల్లా కార్యాలయాలు, మున్సిపల్, తహసీల్, ఎంపీడీఓ కార్యాలయాల్లో స్వచ్చత.. పరిశుభ్రత పనులు పక్కాగా చేయాలని, ఆయా శాఖల అధికారులు, మండల అధికారులు పెండింగ్ ఫైళ్లు పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతి కార్యాలయంలో నిరుపయోగ వస్తువులు, చెత్తాచెదారం ఉండకూడదని స్పష్టం చేశారు. సమావేశంలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయి తదితరులు పాల్గొన్నారు.

## ముదిగొండలో ప్రత్యేక వైద్య శిబిరం - 265 మందికి చికిత్స



**మధిర ప్రతినిధి/ ముదిగొండ, మార్చి 9, నేటి మన దేశమ్.** ముదిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం "ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక" కార్యక్రమంలో భాగంగా ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో ప్రసూతి, గైనకాలజీ, పిల్లల వైద్యం, నేత్ర వైద్యం, ఆర్థోపెడిక్, జనరల్ మెడిసిన్ మరియు దంత వైద్య విభాగాలకు చెందిన ఆరుగురు నిపుణులైన వైద్యులు పాల్గొని ప్రజలకు వైద్య సేవలు అందించారు. వివిధ ఆరోగ్య సమస్యలతో వచ్చిన మొత్తం 265 మంది రోగులకు వైద్యులు పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కట్టకూరి ఉపేందర్, ఉప సర్పంచ్ చెరుకూరి పార్వతి మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. ఈ విషయాన్ని సీనియర్ వైద్యాధికారి జాలాది నాగేంద్ర ప్రసాద్ తెలిపారు.

